# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 08-04-2024 | సంపుటి: 17 | సంచిక: 29 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


### విజయానికి అడుగు దూరం

**అప్పటి వరకు కాల్పుల విరమణ లేదు ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ**



గతేడాది అక్టోబర్ 7న హమాస్ ఇజ్రాయిల్‌పై దాడి చేసి 1200 మంది చంపేసింది. మరో 240 మందిని కిడ్నాప్ చేసి గాజా స్ట్రిప్ ప్రాంతంలోకి తీసుకెళ్లింది. అప్పటి నుంచి ఇజ్రాయిల్ మిగతా 2లో..

### బీజేపీ అభ్యర్థి మాధవీలతపై పీఎం మోడీ ప్రశంసల జల్లు



హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలతపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసల జల్లు కురిపించారు. 'ఆప్ కీ అదాలత్' కార్యక్రమంలో ఆమె లేవనెత్తిన అంశాలు ప్రధాని మోదీని ఆకట్టుకున్నాయి. 'మాధవీ లతా గారూ, మీ 'ఆప్ కీ అదాలత్' ఎపిసోడ్ అద్భుతంగా ఉంది. మీరు చాలా సాలిడ్ పాయింట్స్ మిగతా 2లో..



# క్యాడర్‌లో జోష్..

## కిక్కిరిసిపోయిన తుక్కుగూడ బహిరంగ సభ

## చేవెళ్ల ప్రజలకు చేయూతనిచ్చిన జనజాతర

**చేవెళ్ల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జనజాతర చేయూతనిచ్చినట్టు కనిపిస్తోంది. శనివారం రాష్ట్ర కాంగ్రెస్ నిర్వహించిన తుక్కుగూడ బహిరంగ సభ కిక్కిరిసిపోయింది. కాంగ్రెస్ శ్రేణులంతా కదం తొక్కారు. పార్టీ కార్యకర్తలు లక్షలాదిగా తరలిరాగా%ా% చేవెళ్ల ఎంపీ డాక్టర్ జి. రంజిత్ రెడ్డి కార్యక్రమ నిర్వహణలో అంతా తానై వ్యవహరించారు. న్యాయ పత్రం పేరిట జాతీయ స్థాయి మ్యానిఫెస్టో విడుదల చేయడంలో క్యాడర్‌లో మంచి జోష్ వచ్చిందని పొలిటికల్ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో చేవెళ్ల సీటు గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు హస్తం పార్టీ అగ్రనేతలు. అసెంబ్లీ ఎన్నికలకు అచ్చొచ్చిన తుక్కుగూడ నుంచే హస్తం పార్టీ లోక్‌సభ ఎన్నికలకు జంగ్ సైరన్ మోగించింది.**

కొద్ది నెలల క్రితం గెలిచి తీరతాం.. అధికారంలోకి వస్తామంటూ ఆ సభ సాక్షిగా ప్రతినబూనిన ఆ పార్టీ అగ్రనేతలు, మరోసారి అదే రకంగా ఇండియా కూటమి అధికారంలోకి రావటం ఖాయమంటూ నొక్కి చెప్పారు. ప్రధాని మోడీ, ఆయన పార్టీ బీజేపీ వద్ద సీబీఐ, ఈడీలాంటి సంస్థలుంటే, తమ వద్ద ప్రజల పట్ల ప్రేమ, స్వచ్ఛత ఉన్నాయనీ, అవే తమకూ తమ పార్టీకి కొండంత అండంటూ వారు కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపారు. సమభావన, సమన్యాయమే తమ అసలు సిసలు సిద్ధాంతాలనీ, ఆ విజయ రహస్యాల ఆధారంగానే ఈసారి ఢిల్లీ పీఠంపై కాంగ్రెస్ జెండాను ఎగరేయబోతున్నామని వారు జోస్యం చెప్పారు. లోక్‌సభ ఎన్నికలకు సమరశంఖం పూరిస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) నేతృత్వంలో శనివారం రంగారెడ్డి జిల్లా మిగతా 2లో..

## మహిళల వ్యక్తిగత విషయాలతో

# బ్లాక్‌మెయిల్

### ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి కీలక విషయాలు

ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో రోజుకో కొత్త విషయం బయటకొస్తోంది. తవ్వేకొద్దీ బయటకు వస్తూనే ఉన్నాయి. ఫోన్ ట్యాపింగ్ పేరుతో చేసిన దందాలు వెలుగుచూస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధం ఉన్న ఇద్దరు కానిస్టేబుళ్లను పోలీసులు విచారణ చేస్తున్నారు. తాజాగా పోలీసులు మరోక కానిస్టేబుల్‌ను అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. కానిస్టేబుల్ విచారణలో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. ఫోన్ ట్యాపింగ్‌లో మహిళల వ్యక్తిగత విషయాలతో బ్లాక్‌మెయిల్ చేసి బాగా వెనకేసుకున్నట్లు తెలుస్తోంది. పోలీస్ బాస్ సాన్నిహిత్యంతో పలు దందాల్లో జోక్యం చేసుకుని కోట్ల రూపాయలు వసూలు చేశారు. పోలీస్ బాస్ బినామీల పేరిట 9 ఎకరాల తోట కూడా సంపాదించారు. నార్కట్ పల్లి వద్ద గంజాయి కేసులో.. నిందితుల వ్యక్తిగత జీవితాలకు సంబంధించిన ఫోన్ కాల్స్ కానిస్టేబుల్ రికార్డు చేశాడు. వందల మందికి పేకాట దందాల్లోనూ నెలకు మామూళ్లు



సంబంధించిన ఫోన్ కాల్స్ రికార్డ్స్ సేకరించాడు. 40 మంది మహిళలపై కానిస్టేబుల్ లైంగిక వేధింపులకి పాల్పడ్డాడు. వసూలు చేశారు. దీంతో ఈ కేసులో ఇంకేం వెలుగులోకి వస్తాయి.. ఇంకేం సంచలనాలు నమోదవుతాయనేది ఆసక్తికరంగా మారింది.

### కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా

# నివేదిత

### రెండు మూడు రోజుల్లో అధికారికంగా ప్రకటన

సార్వత్రిక ఎన్నికల వేడిలోనే కంటోన్మెంట్ అసెంబ్లీ సమరం కూడా ఆసక్తిని రేపుతోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా పనిచేసిన లాస్య నందిత మృతితో.. కంటోన్మెంట్ స్థానంలో ఎన్నికలు జరుగుతున్నాయి. పార్లమెంటు ఎన్నికలతో పాటు మిగతా 2లో..



### జూన్ 4 తర్వాత ప్రధాని మోడీకి

# లాంగ్ లీవ్..

### కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ తీవ్ర విమర్శలు



కాంగ్రెస్ మేనిఫెస్టోలో "ముస్లిం లీగ్" భావజాలం ఉందని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించిన తరుణంలో ఆయన వ్యాఖ్యల్ని కాంగ్రెస్ తిప్పికొట్టింది. తన కుర్చీని కాపాడుకోవడానికి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మాట్లాడుతూ.. ప్రధాని అబద్ధాలతో ఇప్పుడు దేశ ప్రజలు విసిగిపోయారని, జూన్ 4 తర్వాత ఆయన లాంగ్ లీవ్‌కి వెళ్లాల్సి వస్తుందని, ఇది భారత ప్రజల హామీ అని అన్నారు. 10 ఏళ్ల అన్యాయం తర్వాత మిగతా 2లో..



## దేశ వ్యతిరేక శక్తులకు అడ్డాగా

# ఇండియా కూటమి

### సనాతన ధర్మాన్ని అంతం చేయడమే వారి లక్ష్యం

### బిహార్ ప్రచారంలో ప్రధాని మోదీ

### అవినీతి అధికారులను శిక్షించకుండా కాపాడుతున్న టీఎంసీ

### దీదీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు

ఇండియా కూటమి అవినీతి, దేశ వ్యతిరేక శక్తులకు అడ్డాగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీహార్‌లోని నవాడాలో పర్యటించారు ప్రధాని మోదీ. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మోదీ ఇండియా కూటమి, కాంగ్రెస్, ఆర్జేడీలను టార్గెట్ చేశారు. ఖర్గే జమ్మూ కాశ్మీర్‌ను భారతదేశంలో భాగంగా పరిగణించలేదా? అని ప్రశ్నించారు. జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, ఖర్గే ప్రసంగం దేశ వ్యతిరేకుల ప్రసంగంలా ఉందన్నారు మోదీ. ఇండియా కూటమి విద్వేషాలు, దేశ వ్యతిరేక శక్తులకు నిలయమని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమిలోని మిగతా 2లో..

### కాంగ్రెస్ కండువా కప్పుకున్న

# తెల్లం వెంకటరావు

### ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసింది. బిఆర్ఎస్ ఏకైక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గత ఎన్నికల్లో 10 కి కాంగ్రెస్ 8, సీపీఐ 1, బి ఆర్ ఎస్ 1 గెలుచుకున్నాయి. గత కొద్దిరోజులుగా కాంగ్రెస్ కి దగ్గరగా ఉంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం కాంగ్రెస్ గూటికి చేయడంతో ఖమ్మం జిల్లాలో ఆ పార్టీ కి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ఎన్నికల ముందు ఒక్క బిఆర్ఎస్ లీడర్ ను అసెంబ్లీ గేట్ తాకనీయనని మంత్రి పొంగులేటి చేసిన శపథం నేర వేరింది. ఓటమి తర్వాత ముఖ్య నేతలు బయటకు రావడం లేదు. జిల్లాలో అసలు బిఆర్ఎస్ పరిస్థితి ఏంటనే చర్చ నడుస్తోంది. భద్రాచలంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా తెల్లం వెంకటరావు విజయం సాధించారు. జిల్లాలో బిఆర్ఎస్ గెలిచిన ఏకైక స్థానం ఇదే. వాస్తవానికి తెల్లం వెంకటరావు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అనుచరుడు. పొంగులేటితో పాటే బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరారు. ఆ తర్వాత భద్రాచలం టికెట్ విషయంలో సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకి ఇవ్వడంతో బిఆర్ఎస్‌లో చేరి టికెట్ తెచ్చుకున్నారు. స్వల్ప మెజారిటీతో అనూహ్యంగా విజయం సాధించారు తెల్లం వెంకటరావు. ఫలితాలు తర్వాత కాంగ్రెస్ లో మిగతా 2లో..



## 'బీజేపీలో చేరండి లేదా చర్యలకు రెడీ అవ్వండి'..

### కేంద్ర దర్యాప్తు సంస్థలు బెదిరిస్తున్నాయ్

### ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు



పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆదివారం నాడు కేంద్ర దర్యాప్తు సంస్థలు టీఎంసీ నేతలను బీజేపీలో చేరాలని లేదా చర్యలు తీసుకుంటామని బెదిరిస్తున్నాయని ఆరోపించారు. పురూలియా జిల్లాలో ఎన్నికల ర్యాలీని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, ఈడీ, సీబీఐ, ఎన్ఐఏ, ఐటీ శాఖ వంటి సంస్థలు బీజేపీకి ఆయుధాలుగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. నేతలను వేధించేందుకు ఎన్ఐఏ, ఈడీ, సీబీఐ వంటి ఏజెన్సీలను ఉపయోగించుకుంటున్నారు. ముందస్తు సమాచారం మిగతా 2లో..



## ఇచ్చిన ప్రతీ మాట నిలబెట్టుకుంటాం..

**అభ్యర్థులను చూసి ఓటు వేయాలి**

**బీఆర్ఎస్ పెద్దలు రైతులను లూటీ చేసారు**

**లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీధర్ బాబు**

మంచిర్యాల జిల్లాలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అభ్యర్థులను చూసి ఓటు వేయండని.. పెద్దపల్లిలో యువకుడి వంశీని ముందుంచామన్నారు. ఈ సందర్భంగా.. నేతకాని సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. తాము ఇచ్చిన ప్రతీ మాట నిలబెట్టుకుంటామని మంత్రి పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పనులకు కోడ్ వల్ల ఆటంకం కలిగింది.. మిగతా 2లో..

# సంపాదకీయం

## చెరువును పూడికతీసి పునరుద్ధరించాలి

పార్లమెంటు ఎన్నికల ప్రచారం ఇప్పుడు కరువు, రైతుల చుట్టూ తిరుగుతుంది.తెలంగాణలోని పలు జిల్లాల్లో కరువు కోరలు చాస్తోంది. చాలా ప్రాంతాల్లో రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు అడుగంటుతుండటంతో పంటలపై ప్రభావం పడుతోంది. కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ..విపక్ష బిఆర్ఎస్ ప్రచారం మొదలు పెట్టింది. ఓ వైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సీరియస్‌గా దర్యాప్తు సాగుతోంది. అందులో కెసిఆర్, కెటిఆర్‌ల పేర్లు ఉన్నాయంటూ లీకులు వస్తున్నాయి. ఈ క్రమంలో తమ పాపాలను పక్కన పెట్టి ప్రజల దృష్టి మళ్లించడానికి, ఎన్నికల్లో లబ్ది పొందడానికి బిఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. తెలంగ్గాణలోనే కాదు..దేశం యావత్తూ కరువుతో అల్లాడుతోంది. కర్నాటకలో మంచినీటికి అల్లాడుతున్నారు. మేడిగడ్డ కుంగిపోవడంతో అందులో నీళ్లు నింపడానికి లేకుండా పోయింది. ఈ క్రమంలో కాలేశ్వరం అవినీతిపైనా, మేడిగడ్డ కుంగుబాటుపైనా విచారణ సాగుతోంది. దీనినుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కరువు కలిసి వచ్చిందన్న సంతోషంలో బిఆర్ఎస్ ఉంది. దీనికితోడు పార్టీలో ఉన్న నేతలు జంప్ అవుతున్నారు. టిక్కెట్ ఇచ్చినా మాకొద్దీ టిక్కెట్ అంటూ జారుకుంటున్నారు. ఈ స్థితిలో బిఆర్ఎస్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యింది. అందుకే పార్టీ మారిన వారిని చిల్లరగాళ్లు అంటూ విమర్శలు అందుకుంది. కరువు వస్తే నీళ్లు ఇవ్వడం లేదని, విద్యుత్ రావడం లేదనే పసలేని వాదనతో ప్రజల ముందుకు కెసిఆర్ ఆయన పరివారం బయలుదేరింది. ఇప్పుడు పంట చేతికి రావడంతో పాటు కొన్ని ప్రాంతాలలో పంటలు ఎండి పోయాయి. ఈఅంశాన్ని తెరపైకి తీసుకు వచ్చి కాంగ్రెస్‌కు అంటగట్టాలని బిఆర్ఎస్ నానా తంటాలు పడుతోంది. ఇప్పటికే ముఖ్యనేతలు ఎండిన పంటపొలాలను పరిశీలించారు. మాజీ సియం కెసిఆర్ మొన్నటికి మొన్న ఎండిన పంటపోలాలను పరిశీలించారు. అయితే నానా పాపాలు చేసిన బిఆర్ఎస్ తీరుపై అధికార పార్టీ ఆగ్రహం వ్యక్తం చేస్తుంది.ఎందుకంటే ఇప్పటికే లోకసభ ఎన్నికల వేడి మొదలైంది.. నామినేషన్లకు గడువు రాకున్నా నేతలు తమ ప్రచార అస్త్రాలన్నీ బయటికి తీస్తున్నారు. ఇప్పుడు పలు ప్రాంతాలలో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. మరో పదిహేను రోజులలో పంటలు చేతికి రానున్నాయి. అయితే కండ్ల ముందే ఈ సమస్య ఉండడంతో దీనిపైనే బిఆర్ఎస్ నేతలు దృష్టి పెట్టాయి. దీనిని ఓ సమస్యగా చేస్తే రాజకీయ లబ్ది పొందవచ్చన్న దురాలోచనలో ఆ పార్టీ ఉంది. బిజెపి ,బిఅర్ఎస్ పార్టీల నేతలు ఎండిన పంటపోలాలని పరిశీలించారు. ఈ రెండు పార్టీలు కూడా సాగునీటి సమస్యపై అందోళనలు నిర్వహించాయి. ఇప్పుడు రైతు సమస్యలపై మరింత ఫోకస్ పెట్టారు బిఅర్ఎస్ అధినేత, మాజీ సియం కెసిఅర్ ఎన్నికల వేళ క్షేత్రస్థాయిలో పరిశీలనకి వెళ్తున్నారు. తొలివిడత జనగామ, సూర్యాపేట పర్యటనలు ముగియడంతో.. ఈనెల 5న కరీంనగర్ లోక్‌సభ పరిధిలో వేములవాడ, సిరిసిల్ల, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎండిపోయిన పంటపోలాలను పరిశీలించ నున్నారు. ఈ రెండు పార్టీలు రైతుల సమస్యల అధారంగానే ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. 10 రోజులలో వరి ధాన్యం ఐకెపి సెంటర్లకి రావడం, అమ్మడం లాంటి కార్యక్రమాలు కొనసాగుతాయి. అయితే అదనంగా క్వింటాల్‌కి రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరెండు పార్టీలు గళం విప్పుతున్నాయి. ప్రతిపక్ష పార్టీలకి ధీటుగానే అధికార పార్టీ సమాధానం చెబుతుంది. గత సంవత్సరం సరియైన వర్షాలు లేకపోవడం, వేగంగా ప్రాజెక్టుల్లో నీటి మట్టం తగ్గిపోవడం కారణంగా కరువు ఏర్పడిందని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. ఎన్నికల వేళా ప్రతిపక్ష పార్టీలు రైతు సమస్యలపైనా మాట్లాడుతున్నాయని చెబుతున్నారు. గత ప్రభుత్వం కారణంగానే రైతు సమస్యలు మరింత పెరిగాయని కాంగ్రెస్ నేతలు తిప్పికొట్టే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తానికి లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఈ మూడు పార్టీలు రైతుల వైపే చూస్తున్నారు. అయితే రాష్ట్రంలో కరువు పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఇటీవలే విమర్శించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పొలంబాట కార్యక్రమంలో పాల్గొన్న కేసీఆర్.. ఇది వచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువని మండిపడ్డారు. రాష్ట్రంలో పంటలు ఎండిపోవడానికి, కరెంటు లో వోల్టేజ్ సరఫరాకు కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేసీఆర్ విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కంటే ముందు ఎనిమిదేండ్లు తాము ఇవ్వగలిగినప్పుడు కరెంటు ఇప్పుడెట్ల మాయమైందని కేసీఆర్ ప్రశ్నించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు మిషన్ భగీరథతో నీళ్లు అందించామని.. ఇప్పుడు మళ్లీ ఖాళీ బిందెలు కనిపిస్తున్నాయని కేసీఆర్ ఆరోపించారు. ట్యాంకర్లు రావాల్సిన దుస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. కరెంట్ వస్తూ పోతోంది కాబట్టే మోటార్లు కాలిపోతున్నాయన్నాయంటూ పేర్కొన్నారు. అసమర్థ కాంగ్రెస్ తెచ్చిన కరువంటూ కేసీఆర్ చేస్తున్న వ్యాఖ్యలకు కౌంటరిచ్చారు తెలంగాణ మంత్రులు. కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాట అబద్ధమే అని.. ఆయన డిప్రెషన్, ఫ్రస్టేషన్‌లో ఉన్నారని ఎద్దేవా చేశారు. పదేండ్లుగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యమే ప్రస్తుత పరిస్థితులకు కారణమన్నారు. అధికార, విపక్ష నేతల విమర్శలెలా ఉన్నా ప్రస్తుతం తెలంగాణలో భూగర్భజల మట్టం రోజురోజుకీ దిగజారుతూ గతేడాది కంటే మరింత కనిష్ఠ స్థాయికి పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. దీనికి విరుగుడు కనిపెట్టాలి. వాననీటిని ఒడిసి పట్టే చర్యలకు పూనుకోవాలి. చెరువును పూడికతీసి పునరుద్ధరించాలి. మిషన్ భగీరథ పేరుతో చెరువుల పూడికతీత పనులు ఉత్తిదే అని తేలింది. అది విచారించి దానిని తిరిగి చేపట్టాలి. శ్రీరాంసాగర్‌లో నీటిమట్టం పూర్తిగా తగ్గినందున పూడికత ఎత్తే పనిచేయాలి. దీనివల్ల వచ్చే వర్షాకాలంలో నీటి నిల్వలు పెంచుకునే అవకాశం ఉంటుంది. ఈ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎండాకాలం పనులకు పూనుకోవాలి.

## జూన్ 4 తర్వాత ప్రధాని మోడీకి లాంగ్ లీవ్..

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ 5 న్యాయ గ్యారెంటీలు భారత ప్రజల్లో కొత్త ఆశల్ని రేకెత్తిస్తున్నాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ హామీలు ప్రస్తుతం చాలా అవసరమని, ఇది దేశంలోని కష్టాల్లో ఉన్న ప్రజల గొంతుకగా అభివర్ణిస్తూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. శుక్రవారం కాంగ్రెస్ విడుదల చేసిన మేనిఫెస్టోలో 25 హామీలను ప్రకటించింది. రైతులకు మద్దతు ధర, కుల గణన, యువతకు ఉద్యోగాలు, నారీ న్యాయ్ పేరుతో ప్రతీ మహిళ ఖాతాలోకి రూ. 1 లక్ష జమ చేస్తామని, రైతుల రుణాలు మాఫీ చేస్తామని, కార్మికులకు కనీస వేతనాల వంటి హామీలను ఇచ్చింది. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు భారతదేశ వ్యాప్తంగా 7 విడతల్లో సార్వత్రిక ఎన్నికలు జరగబోతున్నాయి. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఇప్పటికే బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి, కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ప్రచారంలో దూసుకుపోతున్నాయి. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. మొత్తం 543 ఎంపీ స్థానాల్లో ఈ సారి బీజేపీకి సొంతగా 370 స్థానాలతో పాటు ఎన్డీయే కూటమికి 400కి పైగా సీట్లు వస్తాయని కమలం నేతలు చెబుతున్నారు. మరోవైపు ఈసారి బీజేపీని గద్దె దించుతామని కాంగ్రెస్ చెబుతోంది.



# క్యాడర్‌లో జోష్..

మొదటిపేజీ తరువాయి..

తుక్కుగూడలో ఆ పార్టీ నిర్వహించిన జన జాతర బహిరంగ సభకు జనం లక్షలాదిగా తరలొచ్చారు. ఆదిలాబాద్ నుంచి ఆలంపూర్ వరకూ, భద్రాచలం నుంచి సంగారెడ్డి వరకూ హస్తం పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున వాహనాల్లో జన జాతరకు తరలారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ, ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి తదితరులు ఈ సభలో పాల్గొని ప్రసంగించారు.జన జాతరలో ముఖ్య వక్తగా ప్రసంగించిన రాహుల్ గాంధీ%ఔా% తుక్కుగూడ నుంచే న్యాయపత్రం పేరిట కాంగ్రెస్ జాతీయ స్థాయి మేనిఫెస్టోను విడుదల చేయటం ద్వారా యావత్ దేశం దృష్టిని ఆకర్షించారు. యువ న్యాయం, భాగస్వామ్య న్యాయం, మహిళా న్యాయం, రైతు న్యాయం, కార్మిక న్యాయం%ఔా% అనే ఐదు అంశాలను ఇందులో ప్రస్తావించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చినట్టుగానే జాతీయ స్థాయిలోనూ ప్రకటించిన వాగ్దానాలను కచ్చితంగా అమలు చేసి తీరతామంటూ ఆయన భరోసానిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపైనా, ప్రధాని మోడీపైనా ఈ సందర్భంగా ఆయన వ్యంగ్యాస్త్రాలను సంధించారు. బీజేపీని ఆయన ఒక వాషింగ్ మిషన్ గా అభివర్ణిస్తూ ఆయన ఎద్దేవా చేశారు. దేశంలోని ప్రతిపక్ష నేతలు, విపక్ష పార్టీలకు చెందిన ముఖ్యమంత్రులందర్నీ కాషాయ పార్టీ అవినీతి పరులంటూ ముద్ర వేస్తోందీ, కానీ వారిలో ఎవరైనా ఆ పార్టీలో చేరితే మాత్రం మరకలన్నీ పోయి పవిత్రులవుతున్నారంటూ సెటైర్లు విసిరారు. సీఎం రేవంత్ సైతం%ఔా% బీజేపీపై విరుచుకుపడ్డారు. నమో అంటే నమ్మించి మోసం చేయటమేనని ఘాటుగా విమర్శించారు. పదేండ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న ఆపార్టీ, తెలంగాణకు ఒరగబెట్టింది గుండు సున్నా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విజభన చట్టంలోని హామీలేమయ్యాయంటూ ఆయన ప్రశ్నించారు. తెలంగాణకు చెందిన ఏడు మండలాలను ఏపీలో కలిపి అన్యాయం చేశారంటూ వాపోయారు. ఇప్పుడు జాతీయ స్థాయిలో ఆ పార్టీకి మరింత బలాన్ని ఇచ్చింది. ఇప్పటికే తెలంగాణలో అధికారం చేపట్టి, మాంచి ఊపులో ఉన్న ఆ పార్టీ, ఇప్పుడు ఈ సభ ద్వారా అత్యధిక లోక్‌సభ సీట్లను గెలుచుకోగలననే



విశ్వాసాన్ని నింపుకుంది. ఎన్నికల షెడ్యూల్, విపరీతమైన బిజీ వల్ల ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేత ప్రియాంకా గాంధీ సభకు గైర్హాజరైనా ఆ లోటును భర్తీ చేస్తూ రాహుల్, రేవంత్ ప్రసంగాలు కొనసాగాయి. ఏ రకంగా చూసినా ఈ సభ రాష్ట్ర కాంగ్రెస్‌కు మరింత బూస్టును ఇచ్చిందని చెప్పక తప్పదు.

అందువల్ల ఎంపీ ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకుని బీజేపీ వాళ్లు ఓట్లడుగుతారంటూ సీఎం నిలదీశారు. జూన్ నాలుగున హస్తినలో ఇండియా కూటమే అధికారంలోకి రాబోతోందని ఆయన జోస్యం చెప్పి, కాంగ్రెస్ శ్రేణులను ఉత్సాహ పరిచారు. వారిలో జోష్ నింపారు. మొత్తం మీద అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్ర కాంగ్రెస్‌కు జవసత్వాలిచ్చిన తుక్కుగూడ%ఔా%

# దేశ వ్యతిరేక శక్తులకు అడ్డాగా ఇండియా కూటమి



మొదటిపేజీ తరువాయి..

కీలక నేతల్లో ఒకరు తమను ప్రధాని అభ్యర్థిగా ప్రకటించేంత వరకు ఎన్నికల ప్రచారానికి వెళ్లబోమని తేల్చి చెప్పారన్నారు. సనాతన ధర్మాన్ని అంతం చేయడం గురించి ఇండియా కూటమిలో ఉన్నవారు మాట్లాడుతున్నారని ఆరోపించారు. భారతదేశం మరొక విభజకు గురి అయ్యేలా వీరి చర్యలు ఉన్నాయని మండిపడ్డారు. ఒక్కటిగా ఉన్న దేశాన్ని దక్షిణ భారతదేశంగా విడదీయడంపై కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రామమందిరాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందన్నారు. మీలాగే తాను పేదరికం నుంచి ఈ స్థాయికి వచ్చానని గుర్తు చేశారు. పేదల కొడుకు, పేదల సేవకుడైన మోదీ.. దేశంలోని ప్రతి అన్నదమ్ముల పేదరికాన్ని పారద్రోలే వరకు శ్రమిస్తూనే ఉంటానని హామీ ఇచ్చారు. మోడీ హామీలు ఇండియా కూటమికి మింగుడు పడటం లేదని, మోడీ హామీలను కాంగ్రెస్ నేత వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. కానీ మోదీ హామీ ఇస్తే దానిని నెరవేర్చే దిశగా ఎప్పుడూ పనిచేస్తారని ప్రజలకు తెలిపారు. దీనిపై ఇండియా కూటమిలోని నేతలకు విశ్వసం లేదన్నారు. అందుకే ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని తెలిపారు. జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులపై మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ దాడి చేయడాన్ని ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ అన్ని రాష్ట్రాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. రోజుకో రాష్ట్రాన్ని ఎంపిక చేసుకుని లోక్ సభ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా ఏప్రిల్ 7న ఆదివారం పశ్చిమ బెంగాల్ తూర్పు మిడ్నాపూర్ జిల్లాలో పర్యటించారు. జల్‌పైగురిలో భారీ ర్యాలీ అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. ఆ సభపై నుంచి దీదీ పాలనపై ధ్వజమెత్తారు ప్రధాని మోదీ. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులపై మమతా బెనర్జీ తృణమూల్ కాంగ్రెస్ నేతలతో దాడి చేయించడంపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు.టీఎంసీ తన అవినీతి అధికారులను శిక్షించకుండా కాపాడుతున్నారని ఆరోపించారు. ఇది కేంద్ర దర్యాప్తు సంస్థల పట్ల వారికి ఉన్న ధోరణి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఈ రకమైన ప్రవర్తన శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తుందని మోదీ తెలిపారు. టీఎంసీ నేతలు రాజ్యాంగంపై ఉన్న గౌరవాన్ని విస్మయిస్తున్నారని విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌లోని పుర్బా మేదినీపూర్ జిల్లాలో 2022లో జరిగిన బాంబు పేలుళ్ళ ఘటనను గుర్తు చేశారు. ఈ కేసులో ఇద్దరు కీలక నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నించిన ఎన్ఐఏ బృందంపై దాడి జరిగినట్లు తెలిపారు. ఈ దాడిలో ఒక అధికారికి స్వల్ప గాయాలు అయినట్లు, ఎన్ఐఏ వాహనాన్ని ధ్వంసం చేసినట్లు వివరించారు. అయితే ఈ ఆరోపణలను టీఎంసీ తోసిపుచ్చిందని.. ఈస్ట్ మిడ్నాపూర్‌లోని భూపతినగర్‌లో %చీఖా% అధికారులు గ్రామస్తులపై దాడి చేశారని సీఎం బెనర్జీ ఆరోపిస్తున్నారన్నారు ప్రధాని మోదీ. దక్షిణ దినాజ్‌పూర్ జిల్లా బాలూర్‌ఘాట్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో టీఎంసీ అధినేత్రిపై దాడి చేసింది భూపతినగర్‌లోని మహిళలు కాదు, ఎన్ఐఏ బృందం అని ఆమె ఆరోపిస్తున్నట్లు ప్రజలకు గుర్తు చేశారు. టీఎంసీ పార్టీ నాయకులపైనే లైంగిక వేధింపులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని.. దీనిపై సమగ్ర దర్యాప్తు జరుగుతుందని తెలిపారు. నేరస్థులు ఎంతటివారైనా జీవితకాల జైలు శిక్ష పడుతుందని ప్రధాని మోదీ ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే సందేశ్‌ఖాలీలో జరిగిన సంఘటనలను యావత్ దేశం చూసిందని ప్రజలే సరైన తీర్పు ఇస్తారని అని మోదీ వ్యాఖ్యానించారు. అణగారిన వర్గాల కోసం కేంద్రం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల అమలుకు మమతా బెనర్జీ ఆటంకం కలిగిస్తున్నారి ఆరోపించారు మోదీ. ఎన్నికల్లో మీరే ఇలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పశ్చిమ బెంగాల్‌లోని 42 స్థానాల్లో ఏప్రిల్ 19 నుండి జూన్ 1 వరకు ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఫలితాలు వెల్లడికానున్నాయి.



## 'బీజేపీలో చేరండి లేదా చర్యలకు రెడీ అవ్వండి'..

మొదటిపేజీ తరువాయి..

లేకుండా దాడులు చేసి ఇళ్లలోకి దూసుకెళ్తున్నారు.. అందరూ నిద్రలో ఉన్న సమయంలో ఎవరైనా తమ ఇంట్లోకి ప్రవేశిస్తే మహిళలు ఏం చేస్తారు? రాత్రి?" అని దీదీ ప్రశ్నించింది.భూపతినగర్‌లో శనివారం జరిగిన ఎన్ఐఏ బృందంపై దాడి చేసిన ఘటనను బెనర్జీ ప్రస్తావించారు. "బీజేపీలో చేరాలని, లేదంటే చర్యలు తీసుకోవాలని మా నేతలు, కార్యకర్తలను ఏజెన్సీలు కోరుతున్నాయి" అని దీదీ ఆరోపించారు. ఎలాంటి రెచ్చగొట్టే చర్యలకు లోనుకావద్దని ప్రజలను కోరిన బెనర్జీ, రామనవమి సందర్భంగా బీజేపీ మతపరమైన అంశాలను రెచ్చగొడుతుందని ఆరోపించారు.కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం పశ్చిమ బెంగాల్‌కు , పీఎం-ఆవాస్ పథకాలకు నిధులను అందకుండా చేసిందని ముఖ్యమంత్రి దీదీ ఆరోపించారు. పేదలకు ఇళ్లు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1.2 లక్షలు మంజూరు చేస్తుందని ఆమె తెలిపారు.

ఇప్పుడు డబ్బులు ఇచ్చేందుకు ఈసీ అనుమతి ఇవ్వదని, ఎన్నికల తర్వాత పేదలకు ఇళ్లు కట్టిస్తామని ఆమె చెప్పారు.

## ఘోర ప్రమాదం.. ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడి ఒకరు మృతి, పలు వాహనాలు దగ్ధం

హిమాచల్ ప్రదేశ్ లో ఘోర ప్రమాదం జరిగింది. ఉనాలో ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడడంతో ఒకరు మృతి చెందారు. మరో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడిన తర్వాత.. ఆయిల్ కిందకు కారి మంటలు వ్యాపించాయి. దీంతో పలు వాహనాలు, దుకాణాలు కూడా దగ్ధమయ్యాయి. స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ ప్రకారం.. హరోలి ప్రాంతంలోని తహ్లివాలా కస్బా గ్రామంలో ఈ సంఘటన జరిగింది. కాగా.. మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది శ్రమించి అదుపులోకి తీసుకొచ్చారు. కాగా.. ఈ ప్రమాదానికి గల కారణం ట్యాంకర్ బ్రేక్ ఫెయిల్ కావడమేనని అధికారులు చెబుతున్నారు. డీజిల్‌తో కూడిన ట్యాంకర్ బ్రేకులు ఫెయిల్ కావడంతో మార్కెట్‌లో బోల్తా పడి మంటలు చెలరేగి స్కూటర్‌తో సహా పలు వాహనాలు దగ్ధమై ఓ వ్యక్తి మృతి చెందాడు. మృతి చెందిన స్కూటర్ రైడర్‌ను పంజాబ్‌కు చెందిన సుభాష్ చందర్‌గా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. గాయపడిన ఎనిమిది మందిలో, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. అతన్ని మెరుగైన చికిత్స కోసం ప్రాంతీయ ఆసుపత్రి ఉనాకు రిఫర్ చేశారు.

ఈ ఘటనపై ఉప ముఖ్యమంత్రి ముఖేష్ అగ్నిహోత్రి, స్థానిక ఎమ్మెల్యే సంతాపం వ్యక్తం చేశారు. సహాయక చర్యలు చేపట్టేందుకు అడ్మినిస్ట్రేషన్ అధికారులు ఘటనాస్థలికి చేరుకున్నారని తెలిపారు. మరోవైపు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ కూడా ఆ ప్రాంతాన్ని సందర్శించి ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబ సభ్యులను, క్షతగాత్రులను ఆయన ఓదార్చారు.




## బీజేపీ అభ్యర్థి మాధవీలతపై పీఎం మోడీ ప్రశంసల జల్లు

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చారు. మీకు నా శుభాకాంక్షలు' అని ప్రధాని మోదీ ఆదివారం ట్విట్టర్ లో ఓ పోస్ట్ ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమం రిపీట్ టెలికాస్ట్ ను అందరూ చూడాలని కోరుతున్నాను. మీ




అందరికీ ఇది చాలా ఇన్ఫర్మేటివ్ గా ఉంటుంది' అని కూడా మోడీ పేర్కొన్నారు. ప్రధాని మోడీ ప్రశంసలపై మాధవీలత హర్షం వ్యక్తం చేశారు. నిజాన్ని నిర్భయంగా చెప్పే ధైర్యాన్ని ఇచ్చింది మీరేనని, తమ పార్టీ ఆదర్శం సబ్ కా సాత్ సబ్ కా వికాస్ తనకు స్ఫూర్తి అని ఆమె కృతజ్ఞతను వ్యక్తం చేశారు. మా చివరి శ్వాస వరకు మీ బాటలోనే నడుస్తామని, ఈసారి హైదరాబాద్ లో బీజేపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వ్యాపారవేత్త, దాత మాధవి లతను బీజేపీ గత నెలలో హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించింది.వృత్తిరీత్యా భరతనాట్య కళాకారిణి అయిన మాధవీలత ఏనాడూ క్రియాశీలక రాజకీయ నాయకురాలు కాదు. అయితే మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీని ఎదుర్కొనేందుకు పార్టీ ఆమెను అభ్యర్థిగా ఎంపిక చేసిన తర్వాతే బీజేపీలో చేరారని తెలిపారు. హిందుత్వ ప్రసంగాలకు పేరుగాంచిన మాధవీలత ట్రిపుల్ తలాక్ కు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. లతమ్మ ఫౌండేషన్, చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీగా నిరుపేద ముస్లిం మహిళల కోసం పాటు పడుతున్నారు.

## విజయానికి అడుగు దూరం

మొదటిపేజీ తరువాయి..

పాలస్తీనా భూభాగాలైన గాజా, వెస్ట్ బ్యాంక్‌పై యుద్ధం చేస్తూనే ఉంది. ఈ రోజుతో ఈ యుద్ధం ప్రారంభమై 7 నెలలు కావస్తోంది. ఇప్పటికే వందలాది మంది బందీలు హమాస్ చెరలోనే ఉండగా.. అమాయకమైన పాలస్తీనా ప్రజలు 33,000 మంది మరణించారు. ఇదిలా ఉంటే సంధి కోసం పలు దేశాలు ప్రయత్నిస్తున్నా కూడా కాల్పుల విరమణ కుదరడం లేదు.



తాజాగా ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ మాట్లాడుతూ.. విజయానికి అడుగుదూరంలోనే ఉన్నామని, అప్పటి వరకు కాల్పుల విరమణ ఉండదని స్పష్టం చేశారు. హమాస్ బందీలందరిని విడిచిపెట్టే వరకు సంధి ఉండదని చెప్పారు. ఈ దాడిలో మేము చాలా మూల్యాన్ని చెల్లించామని ఆయన అన్నారు. బందీలు తిరిగి రాకుండా కాల్పుల విరమణ ఉండదని చెప్పారు.ఇజ్రాయిల్ ఒప్పందానికి సిద్ధంగా ఉంది, కానీ లొంగిపోవడానికి కాదని నెతన్యాహూ అన్నారు. ఇజ్రాయిల్‌పై అంతర్జాతీయ ఒత్తిడి హమాస్ తన స్థావరాలను బలోపేతం చేసుకోవడానికి మాత్రమే కారణమవుతుందని, అంతర్జాతీయ సమాజం ఒత్తిడి హమాస్‌కి వ్యతిరేకంగా ఉండాలని, ఇది బందీల విడుదల ప్రక్రియను ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. ఏప్రిల్ 1న గాజాలో వైమానిక దాడిలో యూఎస్ ఫుడ్ ఛారిటీ వరల్డ్ కిచెన్‌కి చెందిన ఏడుగురు సభ్యులు మరణించారు. దీంతో అమెరికాతో పాటు వెస్ట్రన్ దేశాలు ఇజ్రాయిల్‌పై ఆగ్రహంతో ఉన్నాయి. యూఎస్ అధ్యక్షుడు జో బైడెన్ గురువారం నెతన్యాహూకి ఫోన్ చేసి తక్షణం కాల్పుల విరమణకు డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్‌కి వ్యతిరేకంగా అనేక దాడుల వెనక ఇరాన్ తన ప్రాక్సీలను ఉంచుతోందని నెతన్యాహూ ఆరోపించారు.

## ప్రధాని మోడీ రోడ్ షోలో ప్రమాదం

: ప్రధాని నరేంద్రమోడీ మధ్యప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. జబల్‌పూర్‌లో భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ రోజు జరిగిన రోడ్ షోకు భారీ సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు హాజరయ్యారు. ఇదిలా ఉంటే, రోడ్ షోలో స్వల్ప ప్రమాదం జరిగింది. వేదిక కూలిపోవడంతో పలువురు గాయపడ్డారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. అంతకుముందు ప్రధాని మోడీని చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు వీధుల్లోకి వచ్చారు. రోడ్ షోలో ప్రధాని మోదీతో పాటు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, జబల్‌పూర్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి ఆశిష్ దూబే, రాష్ట్ర కేబినెట్ మంత్రి రాకేష్ సింగ్ కూడా ఉన్నారు.

# దేశవ్యాప్తంగా బిజెపి 400లకు పైగా
# సీట్లు గెలవడం ఖాయం

**ఆ నాలుగు వందలలో అదిలాబాద్ నియోజకవర్గం అంచనాలకు మించి గెలవడం ఖాయం**

**మండల కార్యవర్గ సమావేశంలో అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**

**తెలంగాణలో రానున్న రోజులు జెపి పార్టీ వే**

**8 నుండి 80 కి చేరుకుంటామని కార్యకర్తలకు భరోసా**

నేరడిగొండ ఏప్రిల్ 7( ప్రజాజ్యోతి ):



మండల కేంద్రంలో జరిగిన బీజేపీ పార్టీ మండల స్థాయి కార్యవర్గ సమావేశానికి అదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ హాజరయ్యారని బిజెపి ప్రధాన కార్యదర్శి సబ్లె సంతోష్ సింగ్ పేర్కొన్నారు..ఈ సందర్భంగా కార్యకర్తలకు ఎన్నికల విషయమై దిశానిర్దేశం చేశారు..ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమపథకాలు కేంద్ర ప్రభుత్వ నిధులతో ముడిపడి ఉన్నవేనని ఈ విషయం గురించి ప్రతి ఒక్కరు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.. సంస్కృతి కి, సాంప్రదాయాలకు నిలయమైన దేశం భారతదేశమని అలాంటి సంస్కృతి సాంప్రదాయాలకు బీజేపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు.. రాముడి అక్షింతలతో మనందరి జీవితాలు సార్థకత అయినవని,రాముడి గుడి కట్టి అందరికి అక్షింతలు పంపిన నరేంద్రమోది గారికి ఓటు వేసి కృతజ్ఞత తెలపాలని పిలుపునిచ్చారు..అందరు కలిసికట్టుగా పని చేసి దేశవ్యాప్తంగా గెలవబోతున్న 400పైగా సీట్లలో అదిలాబాద్ లోక్ సభ నియోజకవర్గాన్ని భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు....

**నగేష్ కు ఉన్నటువంటి రాజకీయ స్వచ్ఛత...**

గేడెం నగేష్ గతంలో అనేక పార్టీలలో పనిచేసిన అనుభవాల దృష్ట్యా పార్లమెంట్ నియోజకవర్గంలోని ఉన్నటువంటి సమస్యలపై చిత్తశుద్ధి, నెరవేర్చిన టువంటి హామీలను ప్రజాస్వామ్యంలో ఉన్నటువంటి విలువలకు నిలువుటద్దంగా, గతంలో ఎన్టీఆర్ వద్ద, చంద్రబాబు వద్ద, కెసిఆర్ వద్ద అందరు తెలిసిన వ్యక్తులే నాయకులే, కానీ అందరిలా కాకుండా కొన్ని రోజులే, కొందరిలా జీవించాలని,తన కంటూ ప్రత్యేకతను నిరూపించుకొని రాజకీయాలలో అందరికీ ఆదర్శవంతమైన రాజకీయాలు కొనసాగించడం, ప్రతి నియోజకవర్గానికి ఉన్నటువంటి సమస్యలను కులం కుశంగా తెలిసి ఉండడం, మనకు మంచి తరుణం ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క కార్యకర్త తను గెలుస్తున్నట్టుగా భావించి ప్రతి ఒక్క బూతులో 60 శాతానికి మించి పోలింగ్ జరిగేటట్టు చూడాలని మోడీ చరిష్మా ప్రతి ఒక్క కార్యకర్త ఉపయోగిం చుకోవాలని పిలుపునిచ్చారు.

**మహిళా జాగో దేశ్ కు బదావో...**

కేంద్ర ప్రభుత్వ మహిళల కోసం ప్రవేశపెట్టిన పథకాలను తెలియ జేసేందుకు బీజేపీ మహిళా మోర్చా మహిళలకు ప్రచారం చేయాలని,కేంద్ర ప్రభుత్వ మహిళల కోసం ప్రవేశపెట్టిన పథకాలను తెలియజేసేందుకు మహిళా మోర్చా కృషి చేస్తుందని మహిళా మోర్చా పార్టీ ఆదేశాల ప్రకారాము, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మహిళల సంక్షే మం కోసం ఉజ్వల గ్యాస్, మరుగుదొడ్ల నిర్మాణం, సుకన్య సమృద్ధి యోజన పథకం, బేటి బచావో బేటి పడావో, గర్భిణులకు ప్రసవ సమయంలో రూ. 6000 నగదును మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిన ట్లు తెలిపారు, దేశంలో ముస్లిం మైనార్టీ మహిళలు అనేక సందర్భాలుగా ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి త్రిపుల్ తలాక్ చట్టాన్ని నిషేధించడంతో, వారికి విముక్తి కలిగిందన్నారు,దీంతో వారి గౌరవం ఇంకా పెరిగిందని తెలిపారు,ముస్లిం, హిందు, క్రిస్టియన్ వేరు కాదని, దేశంలోని మహిళలు అంతా ఒకటేనని, అందరికీ సమా న న్యాయం జరగాలని ప్రధాని పని చేస్తున్నారని కొని యాడారు, ఈ పథకాలను తెలంగాణలోను బీజేపీ ప్రభు త్వం వస్తే ఇక్కడున్న మహిళలకు ఆర్థికంగా, రాజకీ యంగా, సామాజికంగా న్యాయం జరుగుతుందన్నారు.

**బూత్ స్థాయిలో కష్టపడితే అధికారం మనదే...**

ప్రతీ కార్యకర్త బూత్ స్థాయిలో కష్టపడితే అధికారం మనదేనని బీజేపీ సీనియర్ నాయకులు మస్తపురే అశోక్ అన్నారు, ఆదివారం నేరడిగొండలో నిర్వహించిన పార్టీ బూత్ స్థాయి కమిటీ సమావేశంలో ఆయన పా ల్గొని మాట్లాడారు, అందరూ కష్టపడి పని చేస్తే వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.



**కాంగ్రెస్, బిఆర్ఎస్, లకు కాలం చెల్లినట్టే....**

భారాస మునిగిపోయే నావ అని, కాంగ్రెస్ ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి గద్దె ఎక్కి ఒక్క హామీ కూడ నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. మరోసారి కేంద్రంలో బీజేపి ప్రభుత్వమే ఏర్పడుతుందని ప్రధాని నరేంద్ర మోడీ గారే అవ్వబోతున్నారని, బీజేపి అధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వం ఈసారి 400 సీట్లు గెలవబోతుందని జోస్యం చెప్పారు, ఈ 400 సీట్లలో అదిలాబాద్ పార్లమెంట్ కూడా ఉండబోతుందని, 3 లక్షల మెజారిటీతో గొడం నగేష్ గారు గెలవబోతున్నరని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యకర్తలు తామే అభ్యర్థులుగా ముమ్మరంగా ప్రచారం చేయాలని, ప్రజలు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని మనం నరేంద్ర మోడీ గారి ఫోటో పట్టుకొని వెళ్తే మనకు ఊహించని రీతిలో ప్రజల స్పందన ఉండబోతుందని ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు,ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ప్రధాన కార్యదర్శులు సాబ్లే సంతోష్ సింగ్, సోలంకి ప్రశాంత్, బంటు ప్రవీణ్, నాయకులు రాములు, నారాయణ, నవీన్, పరుశురాం, భీంరావ్, కమల్ సింగ్, కేవల్ సింగ్, రవి, నవీన్,జమీర్, అశోక్, రంజిత్, గంగాధర్, శ్రీను, భుమేష్,శంకర్, సాయి,సురేశ్, గణేష్, లక్ష్మణ్,రాజశేఖర్, జగదీష్, రమేష్, ప్రకాష్, పృథ్వీరాజ్, భోజన్న, వినోద్, విజయ్, రాజేశ్వర్, లింగంపల్లి సురేష్, రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత కొరకు పోలీస్ కవాతు: మక్తల్ ఎస్సై 2 ఆచారి



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి) :

పార్లమెంట్ ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతపై, భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని ఎస్సై2 ఆచారి తెలిపారు. ఆదివారం నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని సమస్యత్మక గ్రామాలైన జక్లేర్,గుడిగండ్ల గ్రామాలలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు సాయంత్రం కేంద్ర సాయుధ పోలీస్ బలగాలతో (ఐటీబీపి) ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా ఎస్సై2 ఆచారి మాట్లాడుతూ



పార్లమెంటు లోక్ సభ ఎన్నికలలో సమస్యాత్మక గ్రామాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి కేంద్ర బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని, ఎన్నికల సమయంలో లోకల్ పోలీసులతోపాటు కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు విధులు నిర్వర్తిస్తారని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ సి బలరాం, కేంద్ర సాయుధ బలగాలు,నర్వ పోలీసులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి సింగరేణి ఉద్యోగి మృతి



మందమర్రి , ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి) :

మందమర్రి రైల్వే ఫై ఓవర్ బ్రిడ్జ్ రామన్ కాలనీ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తా పడిన ప్రమాదంలో సింగరేణి ఉద్యోగి మృతి చెందాడు. మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మందమర్రి పట్టణం 1వ జోన్ కు చెందిన పాయం వెంకటేశ్వర్లు(53) ఆర్కేపి ఓసి లో ఫిట్టర్ గా పని చేస్తున్నాడు. శనివారం నాడు తన విధులు ముగించుకొని పని నిమిత్తం మందమర్రి పాత బస్ స్టాండ్ సిగ్నల్ పాయింట్ దగ్గరికి వెళ్లి తిరిగి తన ఇంటికి వస్తూ రామన్ కాలనీ సమీపంలో వాహనం అదుపు తప్పి కింద పడిపోగా తలకు గాయమైంది. వెంటనే అతడిని అంబులెన్స్ ద్వారా సింగరేణి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి 10 గం.లకు మృతి చెందాడు. మృతుని భార్య పాయం చంద్రకళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రేవంత్ కు చిత్తశుద్ధి ఉంటే ఆర్‌డీఆర్ గ్రామాలకు నష్టపరిహారం చెల్లించాలి

- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

-భారతదేశ కీర్తిని ప్రపంచ దేశాలకు చాటిన ఘనుడు నరేంద్ర మోడీ

-కాంగ్రెస్,టీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే మోరీలో వేసినట్టే

-17 సీట్లు గెలిచేది లేదు,రాహల్ ప్రధాని అయ్యేది లేదు..అరు గ్యారంటీలు అమలు చేసేది లేదు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అమలు కానీ ఉచిత హామీలు ప్రకటించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుపరచడంలో విఫలమైందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేదాకా కాంగ్రెస్ ను వెంటాడుతూనే ఉంటామని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని వట్టం రవి కన్వెన్షన్ హాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య అధ్యక్షతన జరిగిన మక్తల్ పట్టణ, మక్తల్ మండల బూత్ స్థాయి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు ఎంపీ అభ్యర్థి డీకే అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆమె మాట్లాడుతూ మోడీ ప్రధాని పదవి చేపట్టి నుండి నేటి వరకు ఒక్కో రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్న ఘనత మోడీకి తగ్గిందన్నారు. దేశానికి మోడీ ప్రధానిగా ఉన్నంతకాలం భద్రతకు కొదవ లేదన్నారు. బూతు స్థాయిలో ప్రతి కార్యకర్త ప్రతి ఓటర్ ను కలిసి నరేంద్ర మోడీ యొక్క సంక్షేమ పథకాలు వివరించాలని మహబూబ్ నగర్ పార్లమెంటు పరిధిలో మూడు లక్షల మంది కేంద్రం నుంచి లబ్ది పొందారని వివరించారు. కేంద్రంలో మూడవసారి మోడి ప్రధాని కావడం తథ్యమని ఆయనకు ఎదురు ఎవరూ లేరని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ లను నెరవేర్చలేదని కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే మురికి మోరిలో వేసినట్లే అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ లో ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీని ప్రకటించింది ఎవరు అసలు రాహుల్ గాంధీ ప్రధాని కావడం కలగానే మిగులుతుందని ఎద్దేవ చేశారు. నిన్న జరిగిన తుక్కుగూడ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 17 సీట్లు గెలుస్తే ,రాహుల్ ప్రధాని అయితేనే అరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. కానీ 17 సీట్లు గెలిచేది లేదు, రాహల్ ప్రధాని అయ్యేది లేదు..ఈ అరు గ్యారంటీలు అమలు చేసేది లేదు అంతా ప్రజలను మభ్య పెట్టేందుకు ఉత్తి మాటలు చెప్తున్నారన్నారు. మాట్లాడితే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు గురించి మాట్లాడే ముందు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు డీకే అరుణ హాయంలోని ప్రాజెక్టు పనులకు సర్వే అనుమతులు చేయించడం జరిగిందన్న విషయాన్ని తెలుసుకోవాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలకే దిక్కు లేదు కానీ మేనిఫెస్టో పేరుతో మోసపూరిత మరో ఐదు గ్యారంటీలతో మళ్లీ ప్రజల వద్దకు వచ్చేందుకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. అసలు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ కు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. రేవంత్ కు చిత్తశుద్ధి ఉంటే మక్తల్ పరిధిలోని ఆర్%డ%ఆర్ గ్రామాల ప్రజలకు నష్టపరిహారం చెల్లించి మాట్లాడాలన్నారు. మహిళలకు నెలకు 2500 ఇస్తామని చెప్పారు ఇచ్చారా అని ఆమె ప్రశ్నించారు.రూ 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పారు? నెలకు పెన్షన్ రూ.4000 ఇస్తామన్నారు ఇచ్చారా ?ఇంటికి 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా ఇస్తామన్నారు ఇచ్చారని ఆమె ప్రభుత్వం పై ప్రశ్నల వర్షం కురిపించారు.రైతు బరోస అమలు కాలేదు రూ.2 లక్షల రుణమాఫీ ఏమైందని ఆమె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని మహిళలు ఉచిత బస్సు ప్రయాణంలో బస్సులు లేక కొట్టుకునే పరిస్థితిలు ఏర్పరిచారని ఆమె అన్నారు. అందుకే దేశం,కోసం దేశ భవిష్యత్ కోసం వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు వెళ్తున్న మోదీని మనమంతా ఆశీర్వదించాలన్నారు. పాలమూరు గడ్డపై కాషాయం జండా ఎగరవేయాలంటే మోదీ ప్రధానమంత్రి చేసేందుకు పార్టీ కార్యకర్తలంతా కలిసి కట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థిగా తన గెలుపులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయిలో కార్యకర్తలు చేపట్టాల్సిన ప్రచార వ్యూహాలపై డీకే అరుణ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నాగరావునామాజీ, కొండయ్య,జిల్లా అధ్యక్షులు పడకుల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పావని మల్లికార్జున్, వైస్ చైర్మన్ అఖిల రాజశేఖర్ రెడ్డి,జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు దేవరింటి నరసింహారెడ్డి,జిల్లా నాయకులు కర్ని స్వామి,భాస్కర్, బలరాం రెడ్డి, కల్లూరి నాగప్ప, కనకరాజు, సుకన్య శేఖర్, భూత్పూర్ సర్పంచ్ హనుమంతు, కావాలి వెంకటేష్, ప్రతాప్ రెడ్డి, పీకే నరసింహ, శ్రీకాంత్, భరత్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన భూత్పూర్ మాజీ సర్పంచ్

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి):



మక్తల్ మండలం భూత్పూ ర్ గ్రామ తాజా మాజీ సర్పం చ్ కురువ హన్మంతు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తన అనుచరులతో కలసి బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య ఆధ్వర్యం లో మహ బూబ్ నగర్ పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ సమక్షంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది. ఆదివారం మక్తల్ మండల కేంద్రంలోని స్థానిక వట్టం రవి కన్వెన్షన్ హాల్లో బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య అధ్యక్షతన నిర్వహించిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో భూత్పూ ర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కురువ హన్మంతు ఆయన తోపాటు ఆ గ్రామ ఉపసర్పంచ్ లక్ష్మారెడ్డి సహా దాదాపు 30 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరు ణ కమలం కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపిలో చేరిన మాజీ సర్పంచ్ కురువ హన్మంతు మాట్లాడుతూ బీమా ప్రాజెక్టులో అంతర్భా గంగా నిర్మించిన భూత్పూర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వల్ల గ్రామం ముంపు గ్రామంగా గుర్తించబడిందన్నారు. పునరావాస కేంద్రం ఇతర సమస్యల పరిష్కారం కోసమే తాము బిఆర్ఎస్ లో చేరడం జరిగిందన్నారు. పార్టీలో చేరినప్పటికీ మాజీ ఎమ్మెల్యే పునరావాస సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన ధ్వజమెత్తారు. బిజెపి నాయకత్వం లోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న నమ్మకంతో డీకే అరుణమ్మకు మద్దతుగా పార్లమెంటు ఎన్నికల్లో పనిచేసేందుకు బిజెపిలో చేరడం జరిగింది అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అరుణమ్మ గెలుపు మీ అందరి గెలుపుగా భావించి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని ఈ సందర్భంగా డీకే అరుణ సూచించారు. ఈ కార్యక్ర మంలో బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య,నాగరావు నామాజీ, నాయకులు పగుడాకుల శ్రీనివా సులు, చిట్యాల లక్ష్మణ్, బి .రాజశే ఖర్ రెడ్డి, జి. బలరాంరెడ్డి,ఎం. భాస్కర్, బాల్చేడ్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలకు ప్రశ్నించే నైతిక హక్కు లేదు

దాదాపు పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి యొక్క హామీని పూర్తిగా అమలు పరచలేదు

ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తాం

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి) :





దాదాపు పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ఎన్నో హామీలను ఇచ్చి పదేళ్ల లోపు అమలు చేయలేక పోయారని, బీఆర్ఎస్ నేతలకు హామీలపై ప్రశ్నించే నైతిక హక్కు లేదని మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు విమర్శించారు. నిరుద్యోగ భృతి,డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు,దళితులకు మూడెకరాలు, రైతు రుణమాఫీ లాంటి ఎన్నో హామీలు బీఆర్ ఎస్ అమలు చేయలేదని అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి రైతులపై, పంటలపై అవగాహన లేదని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్ రెడ్డి వ్యాఖ్యానించడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని అన్నారు. గత 18ఏళ్లుగా మక్తల్ నియోజక వర్గంలో అధికారం అనుభవించిన మాజీ ఎమ్మెల్యే ప్రస్తుతం మక్తల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబడి ఉండటానికి కారణం మీరు కాదా అని ప్రశ్నించారు. సాగు నీటి ప్రాజెక్టులు,విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ ఇతర అన్ని రంగాల్లో సమస్యలు మాజీ ఎమ్మెల్యే పనితీరుకు నిదర్శనమని అన్నారు. 18 సంవత్సరాలుగా పెం డింగ్ లో ఉన్న సంగంబండ గ్రామస్తుల కూలీ డబ్బులను కేవ లం 18 రోజుల్లోనే డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్ లను కలిసి రైతుల అకౌంట్లలో వేయించిన ఘనత ప్రస్తుత ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిదేనని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కేవలం జీవోలకే పరిమితం అయ్యారని, మీరు అధికారంలో ఉన్న కాల ంలో ఎందుకు కూలీ డబ్బులను అకౌంట్లలో జమ చేయలేదని, మీ చేతగానితనమే నిదర్శనమని అన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఎమ్మెల్యే కావడాన్ని సహించలేక పోతున్నారని, 18 ఏళ్లు అభివృద్ధి చేయలేదు కాబట్టే మిమ్మల్ని ఓడించి వాకిటి శ్రీహరికి ప్రజలు పట్టం కట్టారని అన్నారు. 2014లో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచి, పార్టీకి మోసం చేసి బీఆర్ఎస్ లో చేరారని విమర్శించారు. కేవలం 100 రోజుల్లోనే 12 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేయించిన ఘనత వాకిటి శ్రీహరిదేనని అన్నారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించి, అట్టడుగు స్థాయి నుంచి వచ్చి ఎమ్మెల్యే గా గెలిచారని గుర్తు చేశారు. అభివృద్ధి కోసం మాజీ ఎమ్మెల్యే సలహాలు ఇస్తే మంచిదని, అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహించరని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు రాజప్ప గౌడ, బి.గణేశ్ కుమార్, ఆనంద్ గౌడ్, చెన్నయ్య సాగర్, నేతలు కట్టా సురేశ్ గుప్తా, జిల్లా సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ బోయ రవి కుమార్, యూత్ కాంగ్రెస్ నేతలు కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, నేతలు అబ్దుల్ రెహమాన్ , రామకృష్ణ, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత



మానవపాడు,(ప్రజాజ్యోతి) ఏప్రిల్ 07.

జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రంలోని తుంగ భద్ర నది నుంచి అనుమతులు లేకుండా ఇసుక ను అక్రమంగా వేసు కుని తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ నుఎస్సై చంద్రకాంత్ ఆధ్వర్యంలో దాడు లు నిర్వహించి పట్టుకున్నాము అని తెలిపారు.తుంగభద్రా నది నుంచి అక్రమంగా ఇసుక ట్రాక్టర్ తరలిస్తుండగా ఆదివారం ఉదయం 5 గంట లకు కొర్విపాడు శివారు ప్రాంతంలో పట్టుకున్నామని ఆదివారం ఎస్సై తెలిపారు. ఇసుక ట్రాక్టర్ కర్నూలు జిల్లా ఎదురూరు గ్రామానికి చెందిన ఓనర్, డ్రైవర్ తెలుగు హరిబాబు హరిబాబుపై కేసు నమోదు చేశాము ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసే చర్యలు తిస్కున్నమని తెలిపారు.

# లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన ఆర్ ఎస్ఐ బాలేశ్వర్ ఆత్మహత్య

అచ్చంపేట ఏప్రిల్ 7( ప్రజాజ్యోతి)



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన బాలేశ్వర్ (48) సంవత్సరాలు కలిగి ఉన్న ఆర్ఎస్ఐ ఆదివారం ఉదయం తన వెపన్ తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు విశ్వా సనీయ వర్గాల ద్వారా గ్రామస్తుల ద్వారా తెలిసింది అయితే హైదరాబాద్ పాతబస్తీ కబుతా రు కానలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ఆత్మహత్యకు పాల్పడడానికి గల కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉన్నది విధుల్లో భాగం గా శనివారం పదవ, బెటాలియన్ కు వెళ్లి తిరిగి మళ్లీ పాతబస్తీ పోలీస్ స్టేషన్కు చేరుకున్నట్లు తెలిపారు .ఈ క్రమంలో ఇన్స్పెక్టర్ బాలే రాజు ఆదివారం ఉదయం తన గన్ తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు విశ్వాస నీయ వర్గాల ద్వారా తెలిసింది ఈ సంఘటనతో అచ్చంపేట మం డలం లక్ష్మాపూర్ గ్రామంలో తన కుటుంబంలో విషాద ఛాయలు అలుము కున్నాయి దీంతోపాటు గ్రా మంలో కూడా తీవ్ర దుక్క సాగరంలో మునిగిపోయారు పోలీస్ శాఖ డిపార్ట్మెంట్లో ఒక సబ్ ఇన్స్పె క్టర్ స్థాయిలో ఉండి తన వెపన్ తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడడం చాలా విచారకరం ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# కైలాసం గుట్ట గుండంలో శ్రమదానం



కల్వకుర్తి రూరల్ ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి)

కల్వకుర్తి పట్టణంలోని కైలాసం గుట్ట గుండంలో పేరుకుపోయిన చెత్త చేదారని ఆదివారం శాలివాహన కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శాలివాహన కుమ్మరి సం ఘం డివిజన్ అధ్యక్షులు దేమర్ల జగదీష్ కల్వకుర్తి సంఘం అధ్యక్షులు నర సింహ ప్రధాన కార్యదర్శి రాజు కోశాధికారి రాజశేఖర్ అసోసియేషన్ అధ్య క్షులు లక్ష్మయ్య భీమయ్య శేఖర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదాలకు చెక్ పెట్టేలా భారీకేడ్లు ఏర్పాటు



కల్వకుర్తి రూరల్ ఏప్రిల్ 7 ( ప్రజాజ్యోతి)

జాతీయ రహదారులపై సరియైన సూచిక బోర్డులు లేకపోవడం వేగా నియంత్రణకు చర్యలు తీసుకోకపోవడంతో నిత్యం ఏదో ఒక ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ప్రమాదాల నివారణకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి సూచన మేరకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. దీంట్లో భాగంగా ఆదివారం తాండ్ర గేట్ సమీపంలో శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై డి.ఎస్.పి వెంకటేశ్వర్లు సిఐ నాగార్జున ఎస్సై మాధవరెడ్డి ఆధ్వ ర్యంలో బారికేడ్లను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. వేగాన్ని తగ్గించే చర్యలను ప్రారంభించడం ద్వారా చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేం దర్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా గోల్డెన్ స్టార్ క్లబ్ ప్రమాణ స్వీకారం


కల్వకుర్తి ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి)



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా చేపడుతున్న సామాజిక సేవా కార్యక్ర మాలు సమాజంలోని అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్నాయని వాసవి క్లబ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు అన్నారు శనివారం రాత్రి హైదరాబాద్లోని ఎన్ విలేజ్ హెూటల్లో వాసవి క్లబ్ గోల్డెన్ స్టార్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా నిర్వహించారు.క్లబ్ గవర్నర్ సూరిశెట్టి నరసింహ నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయిం చారు.అధ్యక్షునిగా వీరభద్రరావు కార్యదర్శిగా రవీందర్ కోశాధికారిగా ఆనంద కుమారులు ప్రమాణ స్వీకరణ చేశారు ఈ కార్యక్ర మంలో జూలూరు రమేష్ బాబు మాట్లాడారు గోల్డెన్ స్టార్ క్లబ్ ద్వారా2017 నుండి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో నిర్వహించడం అభినందనీయం అన్నారు రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జూలూరు రఘు తో కల్మిచెర్ల రమేష్, బెజుగం రమేష్, వడకట్టు విజయ్ కుమార్ తదతరులు పాల్గొన్నారు.

# డీకె అరుణ గెలుపుకు కృషి చేయాలి

మహబూబ్ నగర్ ఏప్రిల్ 7 ( ప్రజాజ్యోతి బ్యూరో )



ఎంపిగా బరిలో ఉన్న బిజెపి పార్టీ అభ్యర్థి డికె అరుణను గెలిపించేందుకు కృషి చేయాలని గద్వా ల్ జిల్లా జనరల్ సెక్రెటరీ స్నిగ్ధరెడ్డి పిలుపు నిచ్చా రు. జిల్లా కేంద్రంలోని కాళికాంబ ఫంక్షన్ హా ల్లో మహబూబ్ నగర్ పార్లమెంటు కన్వీనర్ పతంగే విశాల్ అధ్యక్షతన జరిగిన పార్లమెంట్ బిజెపి సోషల్ మీడియా సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ సుమీరన్ కొమ్మరాజు, గద్వాల జిల్లా జనరల్ సెక్రెటరీ డీకే స్నిగ్ధ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమీరన్ సోషల్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ పాలమూరు పార్లమెంటు బిజెపి అభ్యర్థి అరుణమ్మ గెలుపుకు సోషల్ మీడియా మధ్యమాల్లో విరివిరిగా ప్రచారం చేసి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ సంద ర్భంగా సోషల్ మీడియా వారియర్స్ కు దిశా నిర్దేశం చేశారు.డీకే స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి డీకే అరుణ గెలుపులో సోషల్ మీడియా కీలక పాత్ర వహించాలని ప్రతి ఒక్కరికి సమాచారం సోషల్ మీడియా ద్వారా అందేలా కృషి చేయాలని కోరా రు. మోడీ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని అందరి దృష్టికి తీసుకె ళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహ బూబ్ నగర్ జిల్లా కన్వీనర్ రాజగోపాల్ రెడ్డి, స్టేట్ డేటా సెల్ జెయింట్ కన్వీనర్ బుట్ట అశ్విన్ జాండ్ర, స్టేట్ బీజేవైఎం రాష్ట్ర కోఆర్డినేటర్ క్రాం తి, పాలమూరు అసెంబ్లీ కన్వీనర్ కిరణ్ కుమార్, మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్లు, కోకన్వీనర్లు, మండల కన్వీ నర్లు,సోషల్ మీడియా వాలంటీర్లు హాజరయ్యారు

# కొనసాగుతున్న పోలింగ్ సిబ్బంది మొదటి శిక్షణ

- ముగిసిన పీఓ/ఏపీఓ ల శిక్షణ
- గైర్హాజరైన వారికి సోమవారం చివరి ఛాన్స్

మహబూబ్ నగర్ ఏప్రిల్ 7

( ప్రజాజ్యోతి బ్యూరో )



జిల్లాలోని మూడు నియోజక వర్గాల పోలింగ్ సిబ్బందికి శిక్శణ కొనసాగుతోంది. శని, ఆది వారాల్లో ప్రిసైడింగ్ అధికారులు, సహాయక ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ పూర్తయ్యిందని జిల్లా పోలింగ్ శిక్షణా నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ తెలిపారు. మహబూబ్ నగర్ నియోజక వర్గం వారికి ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో, జడ్చర్ల నియోజక వర్గం వారికి బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో, దేవరకద్ర నియోజక వర్గం వారికి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో రోజుకు రెండు బ్యాచుల చొప్పున మొత్తం నాలుగు బ్యాచులుగా శిక్షణ పూర్తయ్యిందని తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ శిక్షణా తరగతులను సంబంధిత సహాయక రిటర్నింగ్ అధికారులు పర్యవే క్షించారు. సిబ్బంది పోలింగ్ విధుల్లో జాగ్రత్తగా అన్ని విషయాల పట్ల అవగాహన పెంచు కోవాలని, ఎటువంటి నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వకుండా, విధులు నిర్వహించాలని సూచిం చారు. గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని తప్పులు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 6 వ తేదీ నుండి మొదటి శిక్షణా కార్యక్రమం ప్రారంభమైందని, ఆయా పోలింగ్ సిబ్బందికి నిర్ధారిత తేదీల్లో రోజుకు రెండు విడతలుగా శిక్షణ ఇచ్చారని, జిల్లా వ్యాప్తంగా ఈ శిక్షణా కార్యక్రమంలో 1233 పీఓలు, 1219 ఏపీఓలు శిక్షణ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. సోమవారం నాడు 2355 మంది ఓపీఓ లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. గత రెండు రోజులుగా గైర్హాజరైన వారు సోమవారం నాడు హాజరు కావచ్చని, ఎటువంటి సమాచారం లేకుండా గైర్హాజరైన వారిపై కఠిన చర్యలుంటా యని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రవీందర్, సహాయక రిటర్నింగ్ అధికారులు నవీన్, ముకుంద రెడ్డి రెవెన్యూ సిబ్బంది. 6గురు జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు, 26 మంది మాస్టర్ ట్రైనర్లు, 26 మంది సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు..

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం

**నన్ను గెలిపించే బాధ్యత మీదే.....**

**ఆదరించండి అభివృద్ధి చేస్తా...**

**మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి**

దేవరకద్ర, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి)



కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని, నన్ను గెలి పించే బాధ్యత మీదేనని, ఆదరించండి అభివృద్ధి చేస్తానని మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. ఆదివారం అడ్డాకుల మండల కేంద్రం లోని మాతృ శ్రీ పాఠశాల ఆవరణలో అడ్డాకుల, మూ సాపేట మండలాల కార్యకర్తల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరంతా కలిసి ఓటు వేస్తేనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వచ్చిందని, రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మీరంతా ఓటు వేస్తేనే నేను ఎంపీగా గెలుస్తానని కార్యకర్తలకు సూచించారు. కేంద్రం లోని భారతీ య జనతా పార్టీ రామ మందిరాన్ని అడ్డుపెట్టుకుని హిందూ ముస్లింల మధ్య గొడవ లు సృష్టించే విధంగా ప్రయత్నిస్తుందని విమర్శిం చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చినప్ప టినుండి ఎన్నికల మేనిఫెస్టోలో వివరి ంచిన విధంగా ఆరు హామీలలో ఐదు హామీలు అమలు చేసిందని గుర్తు చేశారు. రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నన్ను గెలిపిం చా లని కోరారు. ఈ కార్యక్రమంలో దేవర కద్ర ఎమ్మెల్యే మధుసూ దన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ జగదీశ్వర్, డిసిసి కార్యదర్శులు లక్ష్మీనారా యణ, విజయ మోహన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మూసాపేట, అడ్డాకుల మండల అధ్యక్షులు శెట్టి శేఖర్, తోట శ్రీహరి, దేవరకద్ర నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, మాజీ జెడ్పి టిసిలు బాల నరసింహులు, రామన్ గౌడ్, నాయ కులు రాములు, బాలయ్య, గోవుల బాల రాజు, ఖాజా మైనొద్దిన్, శరత్ కుమార్ రెడ్డి, కుమ్మరి రాములు,హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# కందూరు జాతరకు పోతిత్తిన భక్తులు

దేవరకద్ర, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి)

దక్షిణ కాశీగా పేరుగాంచిన అడ్డాకుల మండలంలోని కందూరు రామలింగేశ్వర స్వామి జాతరకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో చిన్నారులతో తల్లిదండ్రులు రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని కల్ప వృక్షాలకు ముడుపులు కట్టి మొక్కులు తీర్చుకు న్నారు. రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. చిన్నపిల్లలు, యువకులు, మహిళలు, వృద్ధులతో జాతర ప్రాంగణం కిటకిట లాడింది. స్వీటు దుఖానాలతో పాటు చిన్నపిల్లలు కొనుగోలు చేసే బొమ్మల దుకాణాలు, ముఖ్యంగా అందరూ గ్రామీణులు ఇష్టపడే మటన్ సీకీల దుకా ణాలు సందడిగా మారాయి. గత వారం రోజుల నుండి జాతర మామూ లుగా కొనసాగిన ఆదివారం మాత్రం భక్తులతో దేవాలయ ప్రాం గణంతో పాటు జాతరలో వెలిసిన దుకా ణాలు సందడిగా మారాయి. భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలను సమకూర్చినట్లు ఆలయ ఈ.వో రాజేశ్వర్ శర్మ తెలిపారు.



# ధర్మాన్ని ముందు తరాలకు అందిస్తున్న బ్రహ్మనులందరూ ధన్యులు



మహబూబ్ నగర్ ఏప్రిల్ 7 ( ప్రజాజ్యోతి బ్యూరో )

ధర్మాన్ని ముందు తరాలకు అందిస్తున్న మీరందరూ ధన్యులు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శ్రీ వైష్ణవ వైఖానస బ్రహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో పాలమూరు జిల్లా కేంద్రంలోని, తెలంగాణ చౌరస్తా వద్ద గల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగ ణంలో తెలుగు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసి ఆయన మాట్లాడుతూ, సమాజ శ్రేయస్సు కొరకు మీరు చేస్తున్న యాగాలు, యజ్ఞాలు, సత్కార్యాలు లోకకళ్యాణం కోసమేనని, సమాజ హితం కోరి చేసే ఎలాంటి పుణ్య కార్యమైనా మనకు, సమాజానికి మేలు చేస్తాయ న్నారు. ఈ సందర్భంగా వేద పాఠశాల ఏర్పాటు కు సహకరిస్తానని, స్థలం కూడా ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తు లో ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందించేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించి, వేద పండితుల చేత వేద ఆశీర్వాదము అందించారు . ఈ కార్యక్రమంలో భాగ్య నగర అర్చక సంఘం అధ్యక్షులు శ్రీనివాసాచా ర్యు లు, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్ ఆచార్య, రమణ మూర్తి, మణి ఆనంద్ కుమార్, ముఖ్య సలహాదారులు నర్సింహా చార్యు లు, అర్చక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**రెండు గంటల పాటు అన్ని వార్డుల పరిశీలన**

**రక్త పరీక్షలకు బయట ల్యాబ్ కు పంపడంపై ఆగ్రహం**

**రోగులతో దురుసుగా వ్యవహరించవద్దని ఆదేశం**

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఎప్రిల్07 :



నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. దాదాపు రెండు గంటల పాటు కలె క్టర్ ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలియ తిరిగి పరిశీలించారు. ముం దుగా ఆస్పత్రిపై అంతస్తు భవనంలో కొత్తగా ఏర్పాటు చేసిన వార్డును పరిశీలించి వర్షం వస్తే వార్డు లోపలికి వర్షపు నీరు వస్తుందా ? లేదా అని సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మెటర్నటీ వార్డు, ఆపరేషన్ థియేటర్, సీ సెక్షన్ వార్డు, ఆర్థోపెడిక్, సర్జికల్ వార్డు, జీ వార్డు, జనరల్ వార్డును పరిశీలిం చారు. ఆర్థోపెడిక్ వార్డులో ఉన్న ఐదు మంది పేషెంట్లలో ముగ్గురు పే షంట్ల రక్త పరీక్షలను ప్రైవేట్ ల్యాబ్ కు పంపించి చేయించినట్లు ఆ పేషం ట్ల కే - సీట్లను చూసి గుర్తించిన కలెక్టర్ ఆసుపత్రిలో రక్త పరీక్షలు



చేయించకుండా ప్రైవేట్ ల్యాబ్ కు ఎందుకు పంపించారని అక్కడ ఉన్న నర్సులను ప్రశ్నించారు. ప్రైవేట్ ల్యాబ్ లో రక్త పరీక్షలకు ఎంత మేర ఖర్చు అయ్యాయని పేషంట్లను అడిగి తెలుసుకున్నారు.ఆర్థోపెడిక్ విభాగాన్ని ఎవరు పర్యవేక్షిస్తున్నారని? ప్రైవేట్ ల్యాబ్ కు రక్త పరీక్షల కోసం ఎందు కు రెఫర్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇది పునరా వృతం కారాదని అక్కడి నర్సులను హెచ్చరించారు. ఇక సర్జికల్ వార్డులో నర్వ కు చెందిన ఓ తల్లి తన కొడుకును అపరేషన్ కోసం తీసుకురా వడంపై కలెక్టర్ ఆరా తీశారు. వనపర్తి ఆసుపత్రి దగ్గరగానే ఉన్నా ఇక్కడికి ఎలా వచ్చారని అడిగి తెలుసుకున్నారు. ప్రతీ వార్డులో చికిత్స పొందుతున్న రోగుల కే - షీట్లను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. రోగుల వద్ద దురుసుగా మాట్లాడవద్దని నర్సులకు సూచించారు. ఆయా వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులకు అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి



భోజనం పంపిణీ చేస్తున్నారా ? లేదా అని నేరుగా వార్డులలో చిక్సిత పొందుతున్న రోగులనే అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి డైట్ రూం కి వెళ్లి అక్కడున్న మెనూ ను పరిశీలించి మెనూ ప్రకారం అరటిపండు ఎందుకు ఇవ్వలేదని నిర్వాహకులను ప్రశ్నించారు. మెనూ ప్రకారం ఇవ్వకపోతే నిర్వాహకులకు ఇచ్చే అమౌంట్ లో కట్ చేయా లని కలెక్టర్ ఆదేశించారు.ఆ తర్వాత ఆసుపత్రి అవరణలో మరుగుదొడ్లు, స్నానపు గదులు వినియోగంలో ఉన్నాయా లేదా అని అడిగి తెలుసు కున్నారు. విశ్రాంతి భవనంలో రోగుల బ%శీ%దువులకు నీటి వసతి,అ దనంగా ఫ్యాన్లను అమర్చాలని సూపర్డెంట్ కు చెప్పారు. చివరగా ఆసు పత్రి అవరణలో ఉన్న తాగునీటి ట్యాంకును పరిశీలించారు.నీటి సరఫరా సరిగ్గా లేకపోవడం, ఆసుపత్రిలో పవర్ బోరు ద్వారా ఉప్పు నీరు వస్తుం దని తెలుసుకున్న కలెక్టర్ ఆస్పత్రి ఆవరణలో ఆర్ఓబి ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు చేయాలని సూపర్డెంట్ రంజిత్ కుమార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ పావని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆస్తి గొడవల వివాదమే హత్యకు దారి తీసింది



**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 7,** మండలంలోని జడల్ పేట గ్రామం చెందిన కామణి విజయలక్ష్మి హత్యకు ఒడిగట్టిన వారిని ఆదివారం అరెస్టు చేసినట్లు సీఐ మల్లేష్ యాదవ్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆస్తి గొడవలతో హత్యకు గురైన విజయలక్ష్మి హత్య కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మృదురాలు కామని విజయలక్ష్మి చిరంజీవిలకు 30 ఏళ్ల వివాహ జీవితంలో చిరంజీవి తాగుడుకు బానిసై తమకున్న రెండెకురాల వ్యవసాయ భూమి తన పేరు మీదికి కావాలంటూ భర్త చిరంజీవి కుమారుడు గణేష్ లు పలుమార్లు గొడవలకు పాల్పడగా తను అంగీకరించలేదని తెలిపారు భార్యపై కక్షపెంచుకున్న భర్త చిరంజీవి కుమారుడు గణేష్ ను కలిసి పథకం ప్రకారం శనివారం మధ్యాహ్న సమయంలో విజయలక్ష్మిపై దాడికి పాల్పడి గొంతు నిలిమి హత్య చేశారని ముతురాలి సోదరి అనిత ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేసినట్లు తెలిపారు గతంలో కూడా విజయలక్ష్మి పై హత్యాయత్నానికి ఒడిగట్టి నిందితులిద్దరూ పరారీలో ఉండగా చిట్యాల లో పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ మల్లేష్ యాదవ్ తెలిపారు ఈ సమావేశంలో ఏఎస్ఐ మధుసూదన్, హెడ్ కానిస్టేబుల్ గౌస్, కానిస్టేబుల్ బాలకృష్ణ, లాల్ సింగ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రోఫీని ఇనాగరేషన్ చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**చిట్యాల, ( ప్రజా జ్యోతి )ఏప్రిల్ 07 :** చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ (సీసీపీఎల్) నిర్వహణ అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మైదానంలో నిర్వహిస్తున్న జయశంకర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా హాజరై ట్రోఫీ ఇనాగరేషన్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఈనెల 12 నుంచి ప్రారంభమయ్యే క్రికెట్ టోర్నమెంటును క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గెలుపు ఓటములు సహజమని క్రీడలతోపాటు తల్లిదండ్రుల ఆశయ మేరకు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. నేటితరం విద్యార్థులు, యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న ఈ తరుణంలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందడంతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతాయన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారినపడే అవకాశం ఉంటుందన్నారు ఈ బృహత్తర క్రీడా టోర్నీని నిర్వహిస్తున్న సిసిపిఎల్ యాజమాన్యాన్ని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీపీఎల్ ప్రెసిడెంట్ చింతల మహేందర్, కార్యదర్శి పిట్టల అనిల్, వెల్పుల రాజకుమార్, గడ్డం సాయి నీతిన్, చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపెల్లి రామ చందర్, నాయకులు దొడ్డికిష్టయ్య, గడ్డం కొమురయ్య, డబ్బెట రమేష్ సాంబశివుడు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడికి నివాళులు అర్పించిన గ్రామస్తులు

**దేవరుప్పుల ఏప్రిల్ 7, (ప్రజాజ్యోతి):** మండలం కడవెండి గ్రామానికి చెందిన ఏరువ మోహన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా ఆదివారం వారి దశదిన కర్మ జరగగా గ్రామస్తులు వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి సతీమణి వసంత స్వరూప, వారి కుమారులు డింపు, తేజ్, తల్లి మౌనికమ్మ లను పరామర్శించారు. కార్యక్రమంలో రాణి రఫెల్ రెడ్డి, శోభారాణి బాల శౌరెడ్డి, తుమ్మ ప్రతాప్ రెడ్డి, పోతిరెడ్డి అంజిరెడ్డి, మెట్టు శౌరెడ్డి, దుగ్గింపుడి కిరణ్ కుమార్ రెడ్డి, సుడిగెల హనుమంతు, దుబ్బాక రత్నాకర్ రెడ్డి, పడమటింటి కొమురయ్య, జరుపుల బాలు నాయక్, బానోతు రాజన్న, మూఢ శంకర్, తాటిపెల్లి మహేష్, కాశ పోయిన నగేష్, గూడ శ్రీకాంత్ రెడ్డి, చెన్నూరి రాంబాబు, కాశబోయిన మల్లేష్, దొంటిక మహేష్, సులుగూరి మహేష్, శీల తిరుమలేష్, కొండయ్య తదితరులున్నారు.

# ఇఫ్తార్ విందులో మంత్రి




**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి) :** మహాదేవపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదివారం రోజున ముస్లిం మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది. మైనార్టీ సోదరులు రంజాన్ మాసంలో ఎంతో నిష్టతో ఉపవాస ప్రార్థనలు చేస్తున్న క్రమంలో వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ముస్లింలు పవిత్రమైన రంజాన్ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ రంజాన్ పండుగను శాంతి యుత వాతావరణంలో జరుపుకోవాలని అల్లా యొక్క ఆశీస్సులు మనందరికీ ప్రసాదించాలని ఈ ప్రభుత్వం మైనార్టీల పక్షాన నిలబడుతుందని ముస్లిం సోదరులకు మా ప్రభుత్వం ఎల్లవేళలా మా అండదండలు ఉంటాయని పేర్కొన్నారు. అదేవిధంగా ఇఫ్తార్ విందు కొచ్చిన ముస్లింలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ అల్లా యొక్క ఆశీస్సులు మనందరిపై ఉండాలని ఆ అల్లాను ప్రార్థిస్తున్నానని శ్రీధర్ బాబు అన్నారు. తదనంతరం మండ లంలో మంత్రి పలువురిని పరామర్శించి ఓదార్పును ఇచ్చారు.

# ప్రధానమంత్రికి దేశ వ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమ కార్యక్రమం



* ప్రతి రైలులో ఐదు సాధారణ బోగీలు ఉండాలని డిమాండ్
* సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్

**గార్ల,ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి)** వ్యక్తిగత అవసరాలు మరియు ఉద్యోగ బాధ్యతల నిర్వహణ నిమిత్తం ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశం వెళ్ళే వారు నిత్యం రైలు ప్రయాణం చేసే వారు ఒకటి లేదా రెండు జనరల్ బోగీలో ప్రయాణం చేయడం ఎంతో ఇబ్బందితో కూడుకొన్నదని రైలులో అయిదు సాధారణ బోగీల సాధన సమితి జాతీయ అధ్యక్షుడు, సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు,ఆదివారం రోజున గార్ల లో అయిదు సాధారణ బోగీల సాధన సమితి ఆధ్వర్యంలో ప్రధానమంత్రికి దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమ కార్యక్రమం తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు జంపాల విశ్వ అధ్యక్షతన చేపట్టినారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ప్రయాణికుల భద్రత మరియు సుఖమయ ప్రయాణం కోసం ప్రతి రైలుకు అయిదు సాధారణ భోగీల ఏర్పాటు చేయుటకు సంబంధిత రైల్వే శాఖ చర్యలు తీసుకోవాలని కోరినారు. ప్రతి రైలులో అయిదు జనరల్ భోగీలు ఉండాలని కోరుతూ ప్రధానమంత్రికి దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమంలో భాగంగా గార్ల లో నిర్వహించిన కార్యక్రమానికి వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు వ్యాపారవేత్తలు వాకర్సు ఉద్యమానికి మద్దతు తెలిపి ఉత్తరాలు వ్రాశారు, ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ గార్ల వ్యవస్థాపకులు గార్ల మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ బాపనపల్లి సుందర్, విశ్రాంత ఉపాధ్యాయులు బేతి వెంకటేశ్వర్లు, గార్ల డిష్ కనెక్షన్లు అధినేత వినోద్ కుమార్ జైన్, సీనియర్ అడ్వకేట్ యాదగిరి, హ్యూమన్ రైట్స్ ఫోరం జిల్లా కార్యదర్శి ఏసుమల్ల రాజశేఖర్, షేక్ రజాలిమియా, భూక్యా పాల్ కుమార్, గౌడ సంఘం నాయకులు చెలమల నారాయణ, అశోక్, రమేష్, గ్రహమల్లారెడ్డి, ఈశ్వర్ ప్రసాద్, గంగాధర చంద్రయ్య ,కొమ్ము నరేష్, బెడద నారాయణ, కొమ్మ అశోక్, కిషన్ నాయక్, శ్రీనివాసు, వేణు, రామయ్య తదితరులు పాల్గొనగా సుమారు 200 మంది ఉత్తరాలు రాసి పోస్ట్ ఆఫీస్ డబ్బాలో వేశారు.

# ఎంపీ ఎన్నికలలో బిజెపికి డబల్ డిజిట్ ఖాయం



*మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న
డోర్నకల్ అసెంబ్లీ కన్వీనర్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి 07(ప్రజాజ్యోతి ):** డోర్నకల్ అసెంబ్లీ కన్వీనర్ బలుగురి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మరిపెడ కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సమావేశం డోర్నకల్ నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిటం జరిగింది మండల అధ్యక్షులు ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బూత్ కమిటీలు పటిష్టత , లాభార్ది సంపర్క్ అభియాన్ కార్యక్రమం గురుంచి వివరించి, భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్ని భారీ మెజర్టితో గెలిపించడం కోసం బూత్ స్థాయిలో పటిష్టంగా కమిటీలు ఏర్పరచి, ఇంటి ఇంటికి వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి దేశంలో 400 సీట్లను సాధించి, కొత్త చరిత్రను సృష్టిస్తుంది అన్నారు బిజెపి గెలుపు బూత్ స్థాయి కార్యకర్తలతోనే సాధ్యం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ కృష్ణ,సీనియర్ నాయకులు కాంతమ్మ, జనార్ధన్, మండల అధ్యక్షులు లింగం నాయక్, జోగి దిలీప్, గుండాగాని భరత్ గౌడ్,గంగాధర్ మండల ప్రధాన కార్యదర్శులు కొమ్ము శోభన్, వీరన్న, హుస్సేన్ నాయక్, ఆఫీస్ ఇంచార్జ్ జగన్, రూరల్ మండల గిరిజన మోర్చా అధ్యక్షులు సుధాకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కష్టజీవుల హక్కుల కోసం పోరాడాలి



-సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య

**మరిపెడ,ఏప్రిల్07 (ప్రజా జ్యోతి):** ఎర్రజెండా ఆధ్వర్యంలో కష్టజీవుల హక్కుల కోసం కడవరకు పోరాడిన వ్యక్తి తూము మల్లయ్యఅని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్యఅన్నారు. మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలో తూము మల్లయ్య సంస్మరణ సభ ఆదివారం జరిగింది. ఈ సభకు మండల కార్యదర్శి దుండి వీరన్న అధ్యక్షత వహించాగా అలవాల వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూము మల్లయ్య కార్మికుల హక్కుల సాధనకు పోరాడారని పేర్కొన్నారు. అంగన్వాడి, ఆశ, కార్మిక, కర్షక, ఉద్యోగ ,ఉపాధి కూలీల హక్కుల కోసం ఎర్రజెండా ఆధ్వర్యంలో జరిగే పోరాటంలో ముందుగా నడిచారన్నారు. తన ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోయినా హాస్పిటల్లో ఉండి కూడా ఎర్రజెండా పోరాటాలు నిర్వహణ పై ఆరా తీసే వారని తెలిపారు. దోపిడీ లేని సమాజం రావాలని నిరంతరం కోరుకునే వారిని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) జిల్లా నాయకుడు గునిగంటి మోహన్, బొల్లం అశోక్, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడు అవుల మల్లయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య,సిపిఎం మరిపెడ మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న, నందిపాటి వెంకన్న, కందాల రమేష్, నాయకులు కొయ్యడ రామయ్య, అల్లి శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, షరీఫ్, నందిపాటి స్టాలిన్, చిన్ననాటి స్నేహితులు మేకల కృష్ణయ్య, చెన్నబోయిన వెంకన్న, షరీఫ్, మల్లన్న భార్య తూము మీనమ్మ, కుమారులు విజయ్, పృథ్వీరాజ్, బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



**కేసముద్రం ,ఏప్రిల్ 07( ప్రజా జ్యోతి ):** మండలంలోని క్యాంపు తండా గ్రామపంచాయతీ పరిధి వనాల కుంట తండాకు చెందిన ఎంపిటిసి దారావత్ రవి నాయక్ తమ్ముడు రమేష్ - శ్రీ భవ్య (స్వరూప)ల వివాహ రిసెప్షన్ వేడుకకు మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్ , తెల్ల శ్రీనివాస్ ,బాలు, రామచంద్రు, రాజేష్, అన్నారపు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో లేగ దూడ మృతి



**కొత్తగూడ:-** ఏప్రిల్ 7ప్రజాజ్యోతి విద్యుత్ షాక్ తగిలి లేగ దూడ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ముస్మి గ్రామానికి చెందిన కూస సూరయ్యకూ గల లేగ దూడ దగ్గరలో గల పంట పొలాల కీ వెళ్లే దారిలో కిందపడి ఉన్న కరెంటు వైర్ తగిలి మృతి చెందడం జరిగింది. మృతి చెందిన లేక దూడ విలువ సుమారు 25వేల వరకు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.

## సీతారామ్ నాయక్‌ని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి ):** డోర్నకల్ అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల కార్యాలయం మరిపెడ కేంద్రంలో నిర్వహించినటువంటి మండల అధ్యక్షులు మరియు ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బూత్ కమిటీలు పటిష్టత , లాభార్ది సంపర్క్ అభియాన్ కార్యక్రమం గురుంచి వివరించారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్. సీతారాంనాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించడం కోసం బూత్ స్థాయిలో పటిష్టంగా కమిటీలు ఏర్పరచి ఇంటి ఇంటికి వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి దేశంలో 400 సీట్లను సాధించి చరిత్రను సృష్టించనుంది ఈ గెలుపు బూత్ స్థాయి కార్యకర్తల బలంతోనే సాధ్యం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న నియోజకవర్గం కన్వీనర్ వెంకట్ రెడ్డి సీనియర్ నాయకులు కాంతమ్మ జనార్ధన్ మండల అధ్యక్షులు లింగం జోగి దిలీప్ గుండాగాని భరత్ గౌడ్ గంగాధర్ మండల ప్రధాన కార్యదర్శులు కొమ్ము శోభన్ వీరన్న హుస్సేన్ జగన్ సుధాకర్ పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీతను సన్మానించిన పీఆర్టీయు సభ్యులు



**దేవరుప్పుల ఏప్రిల్ 7, (ప్రజాజ్యోతి):** మండలం అప్పిరెడ్డి గ్రమనికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యను PRTU దేవరుప్పుల మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా PRTU రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ.. బలహీన పడుతున్న సాంప్రదాయ కలలను గుర్తించి అవార్డ్ ఇవ్వడం గర్వకారణమని, మనమంతా కలలను గౌరవిస్తూ.. కళాకారులని గౌరవించి రాబోయె తరాలకు కలలను అందించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కమలకర్ రావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహిపాల్ రెడ్డి, ఎల్లారెడ్డి మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు అంబటి అంజయ్య, భీకోజి, కిరణ్ కుమార్, భీమా, బాలనర్సయ్య మెతుకు రాజు, గోపికిషన్, మల్లేశం, పవన్, శ్రీపాల్ రెడ్డీ, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి నరసింహా స్వామిని దర్శించుకున్న టిపిసిసి సభ్యుడు

**దేవరుప్పుల ఏప్రిల్ 7, (ప్రజాజ్యోతి):** మండలంలోని కడవెండి గ్రామం పొట్టిగుట్ట తండా శివారులో ఉన్న శ్రీ వాన కొండయ్య లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని టిపిసిసి సభ్యుడు డాక్టర్ లకావత్ లక్ష్మి నారాయణ నాయక్, మాజీ జెడ్పి చైర్పర్సన్ లకావత్ ధన్వంతి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్ రైతు దీక్షలు



అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు గుణపాఠం చెప్పిన సిగ్గులేదు
బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ, ఏ ఎం సి మాజీ చైర్మెన్ రాఘవరావు

**పాలకుర్తి, ఏప్రిల్ 07 ( ప్రజా జ్యోతి )** రాజకీయ లబ్ధి కోసమే బి ఆర్ ఎస్ రైతు దీక్షలు చేస్తుందని,2023 అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు గుణపాఠం చెప్పిన సిగ్గులేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవ రావు అన్నారు. నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసరం మండల కేంద్రం లోని కాంగ్రెస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్ రైతు దీక్షలు చేస్తున్నారని, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రైతులు, ప్రజలు గుణపాఠం చెప్పిన సిగ్గు రాలే దని కళ్ళు లేని కబోదుల్లా బి ఆర్ ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తవ్విన కాలువలను మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే మరమ్మతులు చేసి చెట్లను తొలగిస్తున్నామని, దేవాదుల వరద కాలువ ద్వారా సాగునీరు ను అందిస్తునమని గ్రామాలలో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు రాజకీయ డ్రామా కోసమేబి ఆర్ ఎస్ నాయకులు పంటలు ఎండిపోయాయని ప్రచారం చేస్తున్నారన్నారు. పదేళ్లుగా పట్టని రైతులు ఇప్పుడు గుర్తుకు వచ్చారని,రైతులను మోసం చేసేందుకే రైతు దీక్షలు భూగర్భ జలాలు అడుగంటితే కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేయడం మాజీ మంత్రి ఎర్రబెల్లికి తగదుని, గత నీ ప్రభుత్వ హయాంలో పంటలు ఎండిపోయిన,ఈదురు గాలులు వడగళ్లతో రైతులకు అపార నష్టం జరిగిన, పట్టించుకున్నారని, రైతు దీక్షకు రైతులు రాకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం. నియోజకవర్గం లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని,ప్రజలను మోసం చేయడం మాజీమంత్రి ఎర్రబెల్లికే తెలుసని, ఫోన్ ట్యాపింగ్ తో పాటు శ్రీనిధి అక్రమాలపై మాజీ మంత్రి జైలుకు వెళ్లక తప్పదని,రిజర్వాయర్లలో సాగునీరు లేకుండా ఇష్టం వచ్చినట్టు విడుదల చేసి రైతుల పంటలు ఎండిపోవడానికి కారణం బిఆర్ఎస్ నాయకులేని అన్నారు. సాగునిరు పంటల పేరుతొ బి ఆర్ ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లావుడియా భాస్కర్ మాజీ ఎంపీపీ గడ్డం యాకసోమయ్య రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి గుగ్గిళ్ల ఆదినారాయణ,మాజీ సర్పంచ్ కమ్మగాని ఆంజనేయులు, మోహన్ రెడ్డీ, పెనుగొండ రమేష్, మొలుగురి యాకయ్య, చిలువేరి సంపత్, భూక్యా శ్రీను ఇంతలా మధు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# పగుళ్లు వచ్చిన సిసి రోడ్డు

**పోసిన 8వ రోజే పగుళ్లు**

**నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్**

**పర్యవేక్షణ మరచిన అధికారులు**

**కాంట్రాక్టర్ పై మండిపడుతున్న గ్రామ ప్రజలు**

నాగారం ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి.
నాగారం మండలంలోని పనిగిరి గ్రామంలో గత నెలలో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశారు సిసి రోడ్ పోసిన ఎనిమిదవ రోజే పగుళ్లు



వచ్చాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిసి రోడ్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కంకర సిమెంట్ తక్కువ వాడుతూ పౌడర్ ఎక్కువ వాడడం వాటర్ క్యూరింగ్ చేయలేకపోవడం వల్ల పగుళ్లు వచ్చాయని ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి నాణ్యతలేని రోడ్డు పోసిన కాంట్రాక్టర్ పై పర్యవేక్షణ చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సీపీఐ మండల పార్టీ కార్యవర్గ సమావేశం

నాంపల్లి,ఏప్రిల్,08(ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు కార్యాలయంలో ఆదివారం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ పార్టీ నాంపల్లి మండల కార్యదర్శి సూదనబోయిన రమేష్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కొరకు పని చేయాల్సిన కార్యకర్తలు,




ప్రలోభాలకు లోబడి సొంత అవసరాల కోసం పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని హెచ్చరించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ తన సొంత అవసరాలకు పార్టీ పేరును ఉపయోగిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని మండల శాఖకు తెలియజేయడంతో భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో నాంపల్లి సిపిఐ మండల పార్టీ కార్యవర్గ సభ్యులతో చర్చించి ఏకగ్రీవ తీర్మానం చేశారు. చిట్టెంపహాడ్ గ్రామానికి చెందిన గిరి స్వామిని సీపీఐ పార్టీ కార్యవర్గ బాధ్యతల నుండి తొలగించడం జరిగిందని సిపిఐ నాంపల్లి మండల పార్టీ కార్యదర్శి సుధనబోయిన రమేష్ మీడియా ముఖంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ పేద ప్రజల కొరకు రైతుల కొరకు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు కృషి చేస్తుందని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. అంజచారి, సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, సహాయ కార్యదర్శులు ఉరుపాక వెంకటయ్య, నేతాల రాజు, కార్యవర్గ సభ్యులు జనం పాట జగన్, కోరే సత్తయ్య, దండిగా వెంకటయ్య, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## లారీ డీ కొట్టడంతో వ్యక్తి మృతి

చిలుకూరు : ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి)



అతివేగంగా వచ్చి టాటా ఏసీ ను లారీ ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చిలుకూరు గ్రామ పరిధిలోని కవిత జూనియర్ కళాశాల వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కోదాడ నుండి హుజుర్ నగర్ వైపు వస్తున్న టాటా ఏసీను ఎదురుగా వస్తున్న లారీ అతివేగంగా వచ్చి ఢీ కొట్టడంతో టాటా ఏసీ డ్రైవర్ ఆదినారాయణ అద్దాల్లో నుండి రోడ్డు మీద పడి అక్కడికక్కడే మృతి చెందినాడు. మృతుడిది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పిడుగురాళ్ల దగ్గర జాన్ హహాడ్ గ్రామం. ఈ విషయంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై రాంబాబు తెలిపారు. మృతదేహం శవపరీక్ష నిమిత్తం కోదాడ వైద్యశాలకు తరలించినట్లుగా తెలిపారు.

## సాగర్ నీటితో చెరువులు కుంటలు నింపాలి

**సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ**

నడిగూడెం, ఏప్రిల్7 , ప్రజా జ్యోతి:
సాగర్ నీటిని ఎడమ కాలువ ద్వారా నిర్బంధంగా పాలేరు రిజర్వాయర్ కు నీటి ని తరలించడం సరి అయింది కాదు నీటి పంపిణీలో సమన్యాయం



పాటించి ప్రజల దాహార్తిని తీర్చండి అని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని నిర్బంధంగా పోలీసులను రెవెన్యూ యంత్రాంగాన్ని ఉపయోగించి నిర్బంధంగా ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్కు నీరు తరలించడం సరి అయినది కాదు అని సత్యనారాయణ అన్నారు యుద్ధ ప్రాతిపదికన పాలేరు తో పాటు జిల్లాలోని అన్ని మేజర్ల ద్వారా చెరువులు కుంటలు నింపి ప్రజలకు తాగునీరమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నడూ లేని విధంగా సాగరాయకట్టు నా నాయకట్టు గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటి తాగునీటికి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని బోరు మోటర్లు నడవని పరిస్థితి ఏర్పడిందని లిఫ్టుల ద్వారా మేజర్ల ద్వారా చెరువులను వెంటనే నింపాలని ఆయన అన్నారు..

# ప్రచారంలో కొత్త పుంతలు!!!

- కీలకంగా మారిన సోషల్ మీడియా
- పార్టీలకు అస్త్రంగా సామాజిక మాధ్యమాలు
- అన్ని పార్టీలకూ ఐటీ విభాగాలు
- పెరిగిన ఆరోపణలు, ప్రత్యారోపణ పోస్టింగులు...

నిడమానూరు,ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):
ఎన్నికల ప్రచారం కొత్తపుంతలు తొక్కుతోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీ విస్తరించడంతో ఎన్నికల్లో ప్రచార తీరు కూడా మారుతోంది. ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తమ కార్యాచరణ ప్రణాళికలు, చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియాను వినియోగిస్తున్నాయి. రాష్ట్రంలో మొన్నటి వరకు అసెంబ్లీ ఎన్నికల హోరు కొనసాగగా.. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల వేడి ప్రారంభమైంది. అయితే రాష్ట్రంలో సోషల్ మీడియా వినియోగం విపరీతంగా పెరిగింది. స్మార్ట్ ఫోన్ల రాకతో సామాజిక పరిస్థితులను ఒక్కసారిగా మార్చేసింది. సమాచార మార్పిడిలో సామాజిక మాధ్యమాల పాత్రను మరోవిప్లవంగా చెప్పవచ్చు. నేటి కాలంలో రాజకీయ స్థితిగతులను సైతం ప్రభా వితం చేయగల స్థాయికి సోషల్ మీడియా చేరింది. ఎన్నికల సమయం లో వాటి పాత్ర గురించి ప్రత్యే కంగా చెప్పనక్కర్లేదు. అన్ని పార్టీలు ఇందుకోసం ప్రత్యేకంగా ఐటీ విభాగాలను ఏర్పాటు చేసుకున్నా యి. దొరికిన అవకాశాన్ని వదలకుండా వాట్సప్, ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్ స్టాగ్రామ్ తదితర మాధ్యమాల్లో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల ముంగిట తమకు అనుకూలంగా, ప్రత్యర్థులకు నష్టం కలిగించేలా పోస్టులతో ఆయా రాజకీయ పార్టీల మధ్య సోషల్ వార్ ఇప్పటికే మొదలైంది. రాష్ట్రంలో బీఆర్ఎస్ , బీజేపీ పార్టీలు సోషల్ మీడియాను వినియోగించుకోవడంలో ముందు వరుసలో ఉన్నాయి. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున గడప గడపకు ప్రచారాన్ని తగ్గించి సోషల్ మీడియా ద్వారానే ప్రచారం చేయాలని ఎంపీ అభ్యర్థులు ప్రణాళికలు చేశారు. సోషల్ మీడియా ప్రధాన అస్త్రంగా గతంలో ఎన్నికలు వచ్చాయంటే గోడల పై రాతలు, మైకుల హోరు కనిపించేది. కానీ ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల్లో




ఇతర ప్రచార పద్ధతుల కంటే సోషల్ మీడియానే ప్రధాన వేదికగా చేసుకుని ప్రచారం కొనసాగించడానికి పార్టీలు రంగంలోకి దిగుతున్నాయి. ఐటీ విభాగాలను నడిపించేందుకు ఈ మధ్య ఏజెన్సీలు సైతం పుట్టుకొస్తున్నాయి. ప్రముఖంగా ఉన్న ఏజెన్సీలకు లక్షల్లో చెల్లింపులు ప్రత్యేక ప్యాకేజీలను పార్టీలు ప్రకటిస్తూ ఒప్పందాలు చేసుకుంటున్నాయి. ఏ పార్టీకి గెలుపు అవకా శాలున్నాయి. ఏ నాయకుడిని ఎందుకు ఎన్నుకోవాలో వివరిస్తూ ప్రచార చేసే పనిలో ఉన్నారు. సోషల్ మీడియా ప్రభావం కొన్ని సందర్భాల్లో ప్రజలు ఎవర్ని ఎన్నుకోవాలో నిర్ణయించే స్థాయికి చేరుకుంటుంది. అందుకే రాజకీయ పార్టీలు ఈ సరికొత్త వేదికను ప్రధాన ఎన్నికల అస్త్రంగా అంది పుచ్చుకున్నాయి.

**–సోషల్ మీడియా దుర్వినియోగం**

ఎన్నికల ప్రచారంలో సామాజిక మాధ్యమాల్లో వచ్చే వార్తలు, పోస్టింగుల విషయంలో అప్రమత్తత ముఖ్యం. ఆసత్య ప్రచారాలు, తప్పుదోవ పట్టించే పోస్టింగ్లు, వివాదాస్పద ఘటనలు ఎదురైయ్యే అవకాశాలున్నాయి. వీటిలో కొందరు ఫొటోలు, వీడియోలను మార్ఫింగ్ చేసి ఓటర్లను పక్క దారి పట్టించే ప్రయత్నాలు చేస్తుంటారు. నకిలీ సమాచార వ్యాప్తితో ఎదుటి పార్టీలను, నాయకులను ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నాలు జరిగే అవకాశం కూడా ఉంది. గతంలో ఇలాంటి అనేక కేసులు వెలుగు చూశాయి. పార్టీల నాయకులు, కార్యకర్తల మధ్య కొట్లాటలు, కేసులు ఎన్నో జరిగాయి. నకిలీ సమాచార వ్యాప్తి కారణంగా ప్రతి ఎన్నికల్లోనూ చాలా చోట్ల గొడవలు జరుగుతున్నాయి. అందుకే ఏది పడితే అది నమ్మకుండా సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రతి పోస్టును క్షుణ్ణంగా పరిశీలించాలని నిపుణులు సూచిస్తున్నారు.

**–సర్వం.. ఐటీ మయం**

గతంలో ఓ రాజకీయ పార్టీ తమ నిర్ణయాలు, హామీలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలంటే న్యూస్ పేపర్లుల, టీవీలద్వారా ప్రకటనలు ఇచ్చేవారు. ఆపై వాల్ పోస్టర్లు, కరపత్రాలు తయారు చేసుకుని, క్షేత్రస్థాయిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లకు వివరించాల్సి వచ్చేది. స్మార్ట్ ఫోన్లు, సోషల్ మీడియా రాకతో పార్టీల పని చాలా సులభంగా మారింది. అందుకే ఎన్నికల ప్రచారంలో సామాజిక మాధ్యమాల పాత్రను అన్ని ప్రధాన పార్టీలు ఇదివరకే గుర్తించాయి. 2014 సాధారణ ఎన్నికల సమయం నుంచే బీజేపీ, కాంగ్రెస్ లు సోషల్ మీడియా విభాగాలను ఏర్పాటు చేసుకుని తమ పార్టీల ప్రచార కార్యక్రమాలు, పార్టీ నిర్ణయాలు, హామీలను ప్రజల్లోకి తీసుకెళున్నాయి. సోషల్ మీడియా వాడకంలో బీజేపీ కాస్త ముందంజలో ఉంటుందని విశ్లేషకులు చెబుతుంటారు. ప్రాంతీయ పార్టీలు సైతం సోషల్ మీడియా విభాగాలను ఏర్పాటు చేసుకుని ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నాయి. ఇందుకోసం అన్ని పార్టీలకు ఐటీ విభాగాలున్నాయి. ఈ విభాగాలకు రూ లక్షలు చెల్లించి ఐటీ నిపుణులను సైతం ఏర్పాటు చేసుకుంటున్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో ప్రత్యేకంగా గ్రూప్లను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఓటర్లను ప్రభావితం చేసేలా తమ పార్టీకి అనుకూల మైన వీడియోలు పోస్టింగ్లు లఘు చిత్రాలను తయారు చేసుకుంటున్నారు.

**–పార్టీల్లో సోషల్ మీడియా కమిటీలు**

ప్రధాన రాజకీయ పార్టీలు ప్రత్యేకంగా గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో సోషల్ మీడియా కమిటీ లను ఏర్పాటు చేసుకున్నాయి. ఇందులోని సభ్యులు కేవలం వాట్సాప్, ఫేస్ బుక్లలో ఆయా పార్టీల గురించి ప్రచారం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కొందరికి నెల నెలా జీతాలు ఇస్తున్నారు. మొత్తానికి రానున్న ఎన్నికల్లో సోషల్ మీడియా కేంద్రంగా జరు గుతున్న ప్రచారంలో గెలుపు ఎవరిదో వేచి చూడాల్సిందే.

## బిజెపిని ఓడించాలి సిపిఎం ను గెలిపించాలి

ఆలేరు, ఏప్రిల్ 7, (ప్రజాజ్యోతి):
దేశ సమైక్యతను, సమగ్రతను దెబ్బతీస్తున్న బిజెపి పార్టీని ఓడించాలని, ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్న సిపిఎం పార్టీని గెలిపించాలని భువనగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఆలేరు పట్టణంలో ఆర్యవైశ్య భవనంలో విలేకరులతో మాట్లాడుతూ రెండుసార్లు కేంద్రంలో



అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ ప్రజలపై భారాలను మోపుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, భారత రాజ్యాంగానికి తూట్లు పడుతున్న బిజెపి పార్టీ హయాంలో మనువాద సిద్ధాంతాన్ని అమలు చేస్తూ దేశ ప్రజల మధ్య మతం పేరుతో చిచ్చు పెడుతున్నారని అన్నారు. ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలను కాపాడాలంటే దేశంలో బిజెపి పార్టీని ఓడించాలని అన్నారు. బిజెపి 10 సంవత్సరాల కాలంలో దళితులు, గిరిజనులు, మహిళలు అనేక దాడులకు గురవుతున్నారని, వారిపై హత్యలు, అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాల ఫలితంగా దేశంలో ధరలు పెరిగే నిత్యవసర ధరలు సామాన్యులు కొనలేని పరిస్థితిలో ఉన్నారని, ఆర్థిక మాంద్యంతో ప్రజలలో కొనుగోలు శక్తి తగ్గిందని అన్నారు. గ్రామాలలో రైతులు, వ్యవసాయ కూలీల ఆత్మహత్యలు పెరిగాయి అని, దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అవినీతిని చట్టబద్ధత చేసిందని అన్నారు. అవినీతి చేసిన వారు బిజెపిలో చేరితే నీతిమంతులు అవుతున్నారని, ప్రశ్నించే వారిని, ఎదిరించే వారిని, హక్కుల కోసం పోరాటాలు చేసేవారిని నిర్బంధిస్తూ వారిపై తప్పుడు కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ జైలులో పెడుతున్నారని అన్నారు. కేంద్రంలో బిజెపిని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఒక్కటై ఓడించాలని, ప్రజల సమస్యల కోసం పోరాటాలు చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థిగా తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. భువనగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న బిజెపి, కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీ హక్కు లేదని ఈనాడు ప్రజల పక్షాన పోరాటాలు చేయలేని అభ్యర్థులు గెలిచిన అనంతరం ఆస్తులు పెంచుకోవడానికి, ఆస్తులను రక్షించుకోవడానికి పోటీ చేస్తున్నారని అన్నారు. సిపిఎం పార్టీ అనేక ఉద్యమాలు చేసిందని యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధితోపాటు నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేశామని అన్నారు. సాగు, తాగునీరు, విద్య, వైద్య, ఉపాధి, మూసి జల కాలుష్యం కొరకు పాదయాత్రలు, ధర్నాలు, కటింగ్ వంటి ఉద్యమాలు కొనసాగించే ప్రజల పక్షాన నిలబడి నీటికి ఉద్యమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ము అభివృద్ధిపై సమగ్ర అవగాహనతో ఉన్నామని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే పార్లమెంటులో ప్రశ్నించాలని ప్రజల పక్షాన నిలబడాలి అనే ఉద్దేశంతో తాను భువనగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాలకు చెందిన ప్రజలు సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్ బాబు, రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింలు, ఆలేరు పట్టణ కార్యదర్శి ఎం ఏ ఇక్బాల్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెన్నా రాజేష్ తదితరులు ఉన్నారు.

## స.హ. చట్టం రాజ్యాంగం సామాన్యుడికి అందించిన ఆయుధం - వర్రె వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ, ఏప్రిల్ 07, ( ప్రజా జ్యోతి ):
సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతికి రాజ్యాంగం




అందించిన ఆయుధమని, ఆది వజ్రాయుధం కన్న పవర్ ఫుల్ అని తెలుగు రాష్ట్రల మాజీ సమాచార హక్కు చట్టం కమిషన్ ముఖ్య సలహాదారులు వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ లోని అర్య సమాజ్ మందిర్ లో సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు నిర్వహించారు ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారీతనం కోసం ఆర్టీఐ ఎంతో దోహదపడుతోందని అన్నారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలు అవగాహనలు సమాచార హక్కును విలువైన పౌర హక్కుగా గుర్తించిన నేపథ్యంలో పార్లమెంట్ సమాచార హక్కు చట్టాన్ని 2005 నుంచి అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ చట్టంలో పేర్కొనబడిన ప్రతి విషయం తెలుసు కునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక పౌర సమాచార అధికారి ఈ చట్టం పేర్కొన్న విధులను నిర్వహిస్తూ ఉంటారన్నారు. ఈ చట్టంలో పేర్కొనబడిన ప్రకారం రికార్డులు,దస్తావేజులు మెమోలు, ఈ-మెయిల్, అభిప్రాయాలు, సలహాలు, పత్రికా ప్రకటనలు, సర్కులర్లు, ఉత్తర్వులు, రిజిస్టర్లు, కాంట్రాక్టులు, నివేదిక నమూనాలు, క్రోడీకరించబడిన సమాచార గ్రంథం లిఖితపూర్వకంగా లేదా ఎలక్ట్రానిక్ పద్ధతిలో నిక్షిప్తం చేయబడి ప్రతి అంశం సమాచార అధికారి సెక్షన్- 8 లో ఇచ్చిన నిబంధనలకు లోబడి సమాచారం కాపీలను అర్జీదారునికి అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజల కొరకు ఏర్పాటు చేయబడిన వ్యవస్థను జవాబు దారితనంతో అవినీతి రహితంగా పని చేయాలంటే ప్రజలు తమ బాధ్యతను సక్రమంగా పోషించాలని కోరారు. నిర్ధరిత రుసుము చెల్లించి ప్రభుత్వ శాఖలకు సంబందించిన సమాచారం పొందాలని కోరారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు యారమాద కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షురాలు హేమలత, బైరు సైదులు, మిర్యాలగూడ అధ్యక్షులు ఎండీ ఖలీమ్, రాం చంద్రారెడ్డి, ప్రకాష్ శేఖర్ రెడ్డి, బాల క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండరామ స్వామి దేవాలయానికి రూ. లక్షల విరాళం



నడిగూడెం, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి:
నడిగూడెం లోని శ్రీ కోదండరామస్వామి దేవాలయ నిర్వహణకు బాలాజీ నగర్ కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కీసర రామమూర్తి విజయలక్ష్మి దంపతులు ఆదివారం ఒక లక్ష వెయ్యి నూట పదహారు లు మీరు ఎలాగైనా చేశారు వీరి తండ్రి గారు కీసర బుచ్చయ్య తిరుపతమ్మల జ్ఞాపకార్థం ప్రతి ఏడాది దేవాలయంలో నిర్వహించే శ్రీరామనవమి వేడుకలకు విరాళాన్ని ఉపయోగించాలని కోరారు ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షుడు బి. వెంకటరత్నం, చెన్నూరి బాబు కొండా వెంకన్న , జి.అప్పారావు, వి దయాకర్ , బి.మహేష్ లు దాతలను అభినందించారు.

## విద్యార్థులు చదువులోనే కాదు అన్ని రంగాలలో రాణించాలి...

**కరస్పాండెంట్ జయ వేణుగోపాల్**

కోదాడ టౌన్ ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి)
విద్యార్థులు చదువులోనే కాదు అన్ని రంగాలలో రాణించాలి అని జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ అన్నారు. ఆదివారం పట్టణంలోని జయ పాఠశాల లో ఏర్పాటుచేసిన కాన్వకేషన్ వేడుకలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని



వాటిని సాధించేలా కష్టపడి చదవాలని అన్నారు. జయ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తున్నారని కొనియాడారు. విద్యార్థుల వేషధారణల తో వేసిన సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ అరించాయి. దయ పాఠశాలలో కాన్వకేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జెల్ల పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు జయ వేణుగోపాల్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకరించడం అభినందనీయం

తుర్కపల్లి మండలం, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)
ఆలయ అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో గల సూరమాంబ సమేత శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి దేవాలయంలో గల వరండాలో గ్రిల్స్ ఏర్పాటుకు దత్తాయిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బైరు వెంకటేష్ గౌడ్, చైతన్య దంపతులు 50వేల రూపాయల విలువ చేసే గ్రిల్స్ ను గౌడ కులస్తుల సమక్షంలో గుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంఠమహేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణంలో భాగంగా దేవాలయం చుట్టూ 50వేల రూపాయల విలువ చేసే గ్రిల్స్ గుడికి అందజేయడం గొప్ప విషయమని గోడ కులస్తులతో కలిసి అభినందించారు .ఈ కార్యక్రమంలో దత్తాయపల్లి గౌడ సంఘం అధ్యక్షులు కొండం నాగరాజుగౌడ్, ఉపాధ్యక్షుడు పాల జమ్మయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎరుకల స్వామి గౌడ్, గౌడ సంఘం సభ్యులు బాల్ శెట్టి గౌడ్, కొండం వెంకటేష్ గౌడ్, పాల నరసింహులు గౌడ్, పాల చంద్రయ్య గౌడ్, కొండం బాలయ్య గౌడ్, పాల సత్తయ్య గౌడ్, పాల రమేష్ గౌడ్, పాల హరీష్ గౌడు, తదితరులు పాల్గొన్నారు



# అంగన్వాడీ ఎంప్లాయిలకు ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలి




బిచ్కుంద ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి) అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ పైన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్ ను తక్షణమే ఉపసంహరించుకోవాలని సి ఐ టి యు జిల్లా కమిటి సభ్యులు సురేష్ గొండ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం టీచర్లకు 2 లక్షలు, హెల్పర్లకు 1లక్ష. 60 సంవత్సరాలు దాటిన వారికి వి అర్ ఏస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో ఉత్తర్వులు జారీ చేయాలని సురేష్ గొండ విజ్ఞప్తి చేశారు. మొన్న జరిగిన అసెంబ్లి ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్వాడీ టీచర్లు, హెల్పార్లకు ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించి కనీస వేతనం 26వెలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వంత భావనలు లేని అంగన్వాడీ కేంద్రాలకు నిధులు మంజూరు చేసి స్వంత భావనలు నిర్మించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో త్రాగునీటి సౌకర్యం, మరుగు దొడ్ల సౌకర్యం, విద్యుత్తు సౌకర్యాలతోపాటు చిన్నారులకు ఆటవస్తువులు ఏర్పాటు చెయ్యాలని, అంగన్ వాడి టీచర్లకు సరపార చేసిన కొన్ని ఫోన్ పనిచెయ్యడం లేదని ఏ టీచర్ల వద్ద పని చెయ్యని సెల్ ఫోన్లు తీసుకొని కొత్త ఫోన్లు ఇవ్వాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన
# బీఆర్ఎస్ మండల, జిల్లా నాయకులు



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి (బివిపేట్) ఏప్రిల్ 7. కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల బిఆర్ఎస్ జిల్లా ప్రజా ప్రతినిధులు ఆదివారం ఎస్సి, ఎస్టి, బి సి, మైనారిటీ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు ప్రభుత్వ సలహదారుకు పుష్ప గుచ్ఛం అందించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, వెంకట్ గౌడ్, వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి, మట్ట శ్రీనివాస్, వడ్డే సాయి, యాడారం మాజీ సర్పంచ్ వెంకటి, పిడుగు వెంకట్రావు, నర్సింగరావు, కిషన్ రావు, గమరపు లింగం, వెంకట్ గౌడ్, స్వామి, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుతారి రమేష్, భూమా గౌడ్, అరుణ్, మహేష్, రవి, మ్యాదరి సత్తయ్య, మల్కాపూర్ సర్పంచ్ సలీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్



కామారెడ్డి జిల్లా దోమకొండ ప్రజాజ్యోతి ఏప్రిల్ 7. దోమకొండ మండల్ బిఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచులు ఎంపిటిసిలు వార్డ్ మెంబర్ ఉపసర్పంచ్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరిక హైదరాబాద్ గాంధీభవన్ లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఏఐసీసీ నేషనల్ సెక్రటరీ రోహిత్ చౌదరి జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కర్ ఆధ్వర్యంలో లింగుపల్లి సర్పంచ్ సాయిలు గొట్టిముకుల్ల సర్పంచ్ సంజీవ రెడ్డి, అంచనూర్ స్వామి గౌడ్ చింతామనపల్లి నర్సింల అంబర్పేట్ జనార్ధన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ మైసయ్య మాజీ గ్రామ అధ్యక్షులు సత్తా గౌడ్ వీరితో పాటు బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులువీరి అనుచరులు 50 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా షబ్బీర్ గారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుంది రాబోయే రోజుల్లో పార్లమెంటు స్థానం జహీరాబాద్ కైవసం చేసుకోవడం కోసం అందరూ ఒక్కతాటిపై ఉండి కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమం లో ఇంద్రకరణ్ రెడ్డి జడ్పిటిసి తిరుమల గౌడ్ ,రామస్వామి గౌడ్. అబ్బరపోయిన స్వామి. ఫిరంగిరాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బంపర్ మెజారిటీతో గెలిపిస్తాం

- ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నావు బీబీ పాటిల్
- నువ్వు బీ బీ పాటిల్ వు కాదు బై బై పాటిల్ వూ
- కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి



కామారెడ్డి జిల్లా తాడ్వాయి ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):- జహీరాబాద్ నియోజకవర్గంలో ఏ ముఖం పెట్టుకొని మళ్ళీ ఇప్పుడు ఓట్లు అడుగుతున్నావి తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి ప్రశ్నించాడు.ఆయన ఆదివారం తాడ్వాయి మండల కేంద్రంలో కమిటీతో కలిసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. గత 10 సంవత్సరాలుగా జహీరాబాద్ కు ఎంపీగా ఉండి ఏం అభివృద్ధి చేశావో చెప్పాలని, ఎన్ని రోడ్లు మంజూరుచేసావో చెప్పాలని డిమాండ్ చేశారు. కనీసం ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎన్నిసార్లు ఎన్ని గ్రామాలలో పర్యటించవో చెప్పాలని డిమాండ్ చేసారు. ఎన్నిసార్లు సభల్లో సమావేశాలు మాట్లాడావని కనీసం నియోజకవర్గం ప్రజల అవసరలు తీర్చావా అని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి సురేష్ శెట్కార్ ని భారీ మెజారిటీతో గెలుపుంచు కొంటామని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు. జక్కుల రాజిరెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలలో నీకు ఏ ఒక్క కార్యకర్త అయినా తెలుసా, ఏ ఒక్క సందర్భంలోనైనా మా నియోజకవర్గానికి వచ్చిన దాఖలు ఉన్నాయా అని ప్రశ్నించాడు. పది సంవత్సరాలు బిఆర్ఎస్ లో ఉండి ఏ అభివృధి పనులు చేయకుండా, నీ బిజినెస్ కోసం మళ్ళీ ఇప్పుడు బిజెపి కండువా కప్పుకొని ఏలా ఓట్లు అడుగుతావని ప్రశ్నించాడు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ గెలిచి మూడు నెలలు అయినా ప్రతి గ్రామం తిరుగుతూ అభివృద్ధి పనులు చేశాడని తెలిపారు. మదన్మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బంపర్ మెజారిటీతో ఎంపీ అభ్యర్థి అయిన సురేష్ షెట్కర్ ను గెలిపించి తీరుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వెంకటరెడ్డి , యూత్ అధ్యక్షులు అఖిల్ రావు, జంగం రాజు, మద్ది మహేందర్ రెడ్డి, జక్కుల రాజిరెడ్డి,బండారి సంజీవులు,మెట్టు రామచందర్ ,నారాయణరెడ్డి, చాకలి శ్రీకాంత్ ,రాఘవేందర్ గౌడ్, దశరథ్ ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు



నాగిరెడ్డిపేట ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి) పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయ మతసామరస్యానికి ప్రతీక అని సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జామ మసీద్ లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లు నర్సింహా రెడ్డి, విఠల్ రెడ్డి, రామచంద్రారెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులతో ఉపవాస దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర మాసమైన రంజాన్ నెలలో ముస్లిం సోదరులు నెల రోజులపాటు ఉపవాస దీక్ష సందర్భంగా ఇఫ్తార్ ఇందు ఏర్పాటు చేయడం ఆనందదాయకమని అన్నారు .అనంతరం ముస్లిం మత పెద్దలు వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,బోయిని విఠల్,నర్సింహా రెడ్డి,దివిటి కిష్టయ్య, సుధాకర్, లక్ష్మణ్ ఠాగూర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

- తాడ్వాయి మండల యూత్ అధ్యక్షుడు అఖిల్ రావు
- ప్రజాజ్యోతి దిన పత్రికతో మాట ముచ్చట



కామారెడ్డి జిల్లా తాడ్వాయి ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):- రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని తాడ్వాయి మండల యూత్ అధ్యక్షుడు అఖిల్ రావు అన్నారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపు కోసం పార్టీ కార్యకర్తలతో కలిసి పని చేస్తానని అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్న బిబి పాటిల్ తాడ్వాయి మండలం లో ఏమి పనులు చేశారని అన్నారు .ఏ ఒక్క గ్రామం పేరైనా తెలుసా అని ప్రశ్నించారు. ఏ ఒక్క గ్రామంలోనైనా అభివృద్ధి పనులు చేశారా అని ఆయనను ప్రశ్నించారు. నూతన మండలాలలో ఏ ఒక్క గ్రామంలో ఏం చేశారో తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గారి సారద్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గెలిచిన 3 నెలల్లోని ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు .ఏమీ చేయనీ నాయకులు మళ్లీ గ్రామాలకు వచ్చి ప్రజలను మోసం చేస్తారని ,కల్లబొల్లి మాటలకు ఎవరు నమ్మరని ఏదో ఒక సాకు చూపి తమ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరి కాదు అని అన్నారు. యూత్ కార్యకర్తలను సీనియర్ నాయకులను అందర్నీ కలుపుకొని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఆధ్వర్యంలో ఖచ్చితంగా ఎంపీ స్థానాలను గెలుచుకొని రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడం ఖాయమన్నారు. కచ్చితంగా జైరాబాద్ పార్లమెంటు నుండి సురేష్ శేర్కర్ ను గెలిపించి తీరుతామని ప్రజా జ్యోతి పత్రిక ద్వారా తెలిపారు.

# సేవాలాల్ దీక్ష స్వాములకు అన్నదాన కార్యక్రమం



జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఏప్రిల్ 7 పెద్ద కొడపగల్ మండలంలోని చిన్న దేవిసింగ్ తాండా, మాన్సింగ్ తాండ లో శ్రీ జగదంబ మాత శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ఆదివారం సేవలాల్ మహారాజ్ దీక్ష స్వాములకు మహా బోగ్ బండార్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ నిర్వహించారు. బంజారా అరైద్య దైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపినటు వంటి భక్తి మార్గంలో గిరిజన ప్రజలు అభివృద్ధి కి శ్రీ సంత్ రామారావు మహారాజ్ గిరిజన ప్రజలను ఏకతాటిపై నడిపిన ఘనత చాలా గొప్పదని అభివర్ణించారు.. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆలయ పూజారులకు శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాండ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, శామప్ప పటేల్, తదితరులు, వివిధ గ్రామానికి చెందిన సేవలాల్ భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్ పాల కేంద్రం డైరీ వారు కూల్ వాటర్ బబుల్ పంపిణీ



కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి ఏప్రిల్ 7 కామారెడ్డి జిల్లా రామరెడ్డి మండల కేంద్రంలోని గిద్ద గ్రామంలో ఆదివారం కరీంనగర్ డైరీ పాలకేంద్రం మేనేజర్ సాయికుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో కరీంనగర్ డైరీ పాలకేంద్రం వారు రైతులకు కూల్ వాటర్ బబుల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డైలీ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎండలు విపరీతంగా పెరిగిపోయిందని కరీంనగర్ డైరీ పాల కేంద్రానికి పాలు పోసే రైతులకు కూల్ వాటర్ బబుల్ క్యాన్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు, ఎండలో కష్టపడి పనిచేసే రైతులు ఇంటికి వస్తే చల్లటి నీరు త్రాగాలనే సంకల్పంతో కరీంనగర్ డైరీ పాల కేంద్రానికి పాలు పోసే రైతులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డైరీ పాల కేంద్రం సూపర్వైజర్ రాజు, కరీంనగర్ డైరీ పాల కేంద్రం గ్రామ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, కార్యదర్శి జితేందర్ రెడ్డి, జలంధర్ రెడ్డి, కరీంనగర్ డైరీ పాలకేంద్రం రైతులు పాల్గొన్నారు.

# ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ బీబీపాటిల్





జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఏప్రిల్ 7 అబ్‌కీ బార్ ఫిర్ బీజేపి మోడీ సర్కార్ అని మరోసారి బీజేపికి అవకాశం ఇచ్చి నరేంద్రమోడీని భారత ప్రధానిగా చూడాలని జహిరాబాద్ పార్లమెంటరీ సభ్యుడు, బీజేపి అభ్యర్థి బీబీపాటిల్ అన్నారు. ఆదివారం జుక్కల్ మండలకేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో భాజపా ముఖ్య కార్యకర్తల విస్తృస్థాయిలో జరిగిన సమావేశంలో బీబీపాటిల్ మాట్లాడారు. తాము ఎంపీగా ఉంటూ జుక్కల్ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో తీసుకువెళ్ళామని, మరింత అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందన్నారు. జుక్కల్ మండలాన్ని సంసద్ గ్రామ యోజన కింద అభివృద్ధి పర్చడమే కాకుండా రూర్బన్ పథకం ద్వారా జుక్కల్ మండలాన్ని పట్టణంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. దీంతోపాటు 4 వరుసల జాతీయ రహదారి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జహిరాబాద్ పార్లమెంటులోని 7 నియోజకవర్గాలలో ఇంకెంతో అబివృద్ది చేసేది ఉందని, నియోజకవర్గ ప్రజలు మరోసారి తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ప్రతీ కార్యకర్త రామబాణంలా పనిచేసి తమ స్వంత బూత్‌లపై దృష్టిపెట్టి ప్రతీ ఓటు భాజపాకు పడేవిధంగా కృషిచేయాలన్నారు.

- అబ్‌కీబార్ చార్‌సౌ పార్
- కాటిపల్లి వెంకటరమణారెడ్డి

అబ్‌కీ బార్ చార్‌సౌ పార్ అన్న నినాదంతో ప్రతీ బీజేపి నాయకుడు, కార్యకర్త ఈ పార్లమెంటు ఎన్నికల్లో ముందుకు సాగి దేశంలో 400 పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకుని నరేంద్రమోడీకి బహుమతిగా ఇవ్వాలన్నారు. ఆదివారం జుక్కల్ మండలకేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన భాజపా కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో రైతులు, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందాయని, దేశ రక్షణకు, ధర్మ రక్షణకు బీజేపికి ఓటు వేసి నరేంద్రమోడీని మరోసారి ప్రధానిగా చూడాలన్నారు. మరోసారి కేంద్రంలో బీజేపి అధికారంలోకి వస్తే కేంద్ర విద్యాలయాలు, జాతీయ రహదారులు, మౌళిక వసతుల కల్పన జరుగుతుందన్నారు. ఇప్పటికే బీజేపి వైపు ఆకర్షితుల్కెన విద్యావంతులు, యువకులు, మేధావులు భాజపాలో చేరుతున్నారన్నారు. జహిరాబాద్ పార్లమెంటు అభ్యర్థి అయిన బీబీపాటిల్‌కు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ విస్తృతస్థాయి సమావేశంలో కామారెడ్డి జిల్లా భాజపా అధ్యక్షురాలు అరుణతార, బీజేపి సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే సౌదాగర్ గంగారాం, బద్దం బాల్‌రెడ్డి, రవిగౌడ్, జుక్కల్ నియోజకవర్గ భాజపా కన్వీనర్ శ్రీధర్ కులకర్ణి, బాణాల లక్ష్మారెడ్డి, జుక్కల్ మండల అధ్యక్షుడు శివాజీరావ్‌పాటిల్, ఉపాధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, బీజేపి నాయకులు సాయాగౌడ్, బస్వంతురావు శెట్కార్, నాగల్‌గిద్దె శివానంద్, కపిల్‌పటేల్, రవిశంకర్, బొంపల్లిరాములు, పెద్ద ఎత్తున భాజపా శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో హనుమాన్ స్వాముల ప్రత్యేక పూజలు



రుద్రూర్, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి) : శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం (బీధర్) లో నిజామాబాద్ జిల్లా రుద్రూర్ గ్రామానికి చెందిన హనుమాన్ స్వాములు ఆదివారం బీధర్ లోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద బిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు ఉమాకాంత్ స్వామి, శ్రావణ్ స్వామి, శ్రీను స్వామి, అప్ప స్వామి, సన్ని స్వామి, గోపి స్వామి, శ్రీకాంత్ స్వామి, రవి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ అవుతున్న కారు పార్టీ

కాంగ్రెస్ వైపు మాజీ సర్పంచుల చూపు

ధర్పల్లి (ప్రజా జ్యోతి) 7 ఏప్రిల్ పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళ బిఆర్ఎస్ పార్టీకి పెద్ద నష్టమే వాటిల్లే పరిస్థితి కనిపిస్తోంది రూరల్ నియోజకవర్గం లోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే తాజాగా మరి కొంతమంది మాజీ సర్పంచులు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమవుతున్నట్లు తెలిసింది మంచి ముహూర్తం చూసుకొని వారంతా మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది ఇప్పటికీ పలువురు మాజీ సర్పంచ్ లకు లక్షలాది రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నట్లు సమాచారం మొన్నటి వరకు అధికార పార్టీలో ఉండి కూడా తాము అప్పుల పాలు అయ్యాము తప్ప ఎలాంటి ప్రయోజనం పొందలేమని పలువురు మాజీలు ఆవేదన చెందినట్లు తెలిసింది రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డితో ఉన్న సాన్నిత్యంతోపాటు తమ పాత బిల్లులు రాబట్టుకోవచ్చని పలువురు మాజీ సర్పంచులు ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.

## కామారెడ్డి జిల్లా బీజేపీ
# ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా గొనే గంగారాం

%బిచ్కుంద ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా బీజేపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గా గంగారాం ని నియమించడం జరిగిందని



జిల్లా అధ్యక్షులు అరుణ తార ఒక ప్రకటనలో తెలిపారు. పార్ల మెంటు ఎన్నికలలో బీ బీ పాటిల్ గెలుపుకు కృషి చేయాలని , అదే విధంగా జిల్లా లో మరియు నియోజక వర్గంలో బీజేపీ పార్టీ ని బలోపిత%శీ% చేయాలని ఆమె తెలిపారు ఈ సందర్భంగా గంగారం మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతను అప్పగించినందుకుగాను పార్టీ గెలుపుకై సర్వశక్తుల కృషి చేస్తారని తనకు సహకరించిన పార్టీ శ్రేణులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మిల్లింగ్ లక్ష్యాలను
# నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

- బాన్సువాడ జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 7. మిల్లింగ్ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు అన్నారు. బాన్సువాడ పట్టణంలోని పద్మావతి ఆగ్రో ఇండస్ట్రీస్ మిల్లును ఆదివారం సందర్శించారు. 23 ఏసీకేలు మిల్లింగ్ చేయకుండా నిల్వ ఉంచారని, దీని కారణంగా నాలుగు ఏసీకే ఉడకబెట్టిన సాధారణ బియ్యం అందుబాటులో ఉన్నాయని చెప్పారు. 2023-24 ఉడికించిన మిల్లింగ్ వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ సివిల్ సప్లై మేనేజర్ నిత్యానంద్, మిల్లు యజమానులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

నాగిరెడ్డిపేట ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి) గుర్తుతెలియని వాహనం



ఢీకొని యువకుడి మృతి చెందిన సంఘటన మండలంలోని మాసంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం మాసానిపల్లి గ్రామానికి చెందిన గొర్రె నవీన్ వయస్సు(34) సంవత్సరాలు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తూ ఉండేవాడని శనివారం రాత్రి పని కోసం పెద్దారెడ్డి వెళ్తుండగా ఆత్మకూర్ గేటు వద్ద నవీన్ వాహనాన్ని మరొక గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిందని దీంతో నవీన్ తలకు తీవ్రమైన గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడని భర్త మృతిపై హార్వెస్టర్ల పైనే అనుమానం ఉందని మృతుని భార్య సువర్ణ తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

# భక్తులతో రద్దీ నెలకొన్న శ్రీ తునికి నల్ల పోచమ్మ



కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 7 మండల పరిధిలో తునికి శివారులో గల శ్రీ నల్లపోచమ్మ ఆలయం ఆదివారం భక్తులతో రద్దీ నెలకొంది శివంపేట మండల బిఆర్ఎస్ నాయకులు బుద్దల బిక్షపతి పదివేల రూపాయలు ఆలయ అభివృద్ధి కోసం అందించారు ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ నల్ల పోచమ్మ అమ్మవారికి అభివృద్ధి కోసం పదివేల ఆర్థిక సాయం అందించడం జరిగిందని భక్తులు కోరుకున్న కోరికలు తీర్చే అమ్మవారి దయవల్ల నర్సాపూర్ తాలూకా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకోవడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు దొంతుల దుర్గయ్య ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం



అల్లాదుర్గం ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి): అల్లాదుర్గం.. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ఒక్క బీజేపీ పార్టీతోనే సాధ్యమని, బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం, కాల రాములు, బిజెపి మండల అధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి సాయిలు గౌడ్ లు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ఎల్లవేళలా దేశ సంరక్షణకు అనేక వ్యూహాలు అమలు చేస్తూ ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామిగ నిలిపిన ఘనత మోడీ దేనని ఆయన సారథ్యమే భారతదేశానికి శిరోధార్యం అన్నారు. దేశంలోని బలహీన వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక వ్యక్తి మోడీ అని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్కు ఓటు వేస్తే దేశం అధోగతి అవుతుందని ప్రజలు ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు జైశ్రీరామ్ యూత్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, నాయకులు బాలు, రమేష్, దుర్గేష్, అశోక్. సంతోష్, అనిల్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భూ లక్ష్మమ్మ జాతర ఉత్సవాలు

* జాతరకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన పులిమామిడి నవీన్ గుప్తా,కొడకంచి సుదర్శన్ గౌడ్



శివంపేట ప్రజాజ్యోతి: గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా భూలక్ష్మమ్మ జాతర ఉత్సవాలు,శివంపేట మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భూ లక్ష్మమ్మ జాతర ఉత్సవలలో పాల్గొని అమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుపులిమామిడి నవీన్ గుప్తా,ఈ కార్యక్రమంలో వారాల గణేష్,మాజీ ఎంపీటీసీ జంగం వెంకటేష్, గంగపుత్ర సంఘం అధ్యక్షులు కామిని నాగేష్,కమలయ్య గారి వెంకటేష్,ఆంజనేయులు,ఈసారపు శ్రీనివాస్ గౌడ్,తిరుపతి రాథోడ్ గణేష్ గౌడ్,ఆచారి,గంగపుత్ర సంఘం సభ్యులు బలరాం ,శివరాం, మల్లేష్, కొండయ్య,శంకరయ్య,కామన్ కిషన్,తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం ఆడపడుచులకు బట్టల పంపిణీ

శివంపేట ప్రజాజ్యోతి: పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం ఆడపడుచులకు బట్టలు పంపిణీ,తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేయించిన శివంపేట జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్,బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముద్దగళ్ళ లక్ష్మీ నరసయ్య, సీనియర్ నాయకుడు బాసంపల్లి రామా గౌడ్,వంజరి కొండల్, ఖదీర్,సద్దాం,తదితరులు పాల్గొన్నారు.



# బీబీ పాటిల్‌ను గెలిపిద్దాం

- ఇంటింటి ప్రచారంలో బీబీ పాటిల్ కు మంగళ హారతులతో స్వాగతం
- కార్యకర్తల్లో నూతన ఉత్తేజం నింపిన ఎంపీ
- ప్రజా గొంతుకను గెలిపించుకుందాం
- ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి
- బీబీ పాటిల్ సమక్షంలో భారీ చేరికలు



జహీరాబాద్, ఏప్రిల్ 07( ప్రజా జ్యోతి న్యూస్ ) పట్టణములో బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ప్రచారం ఊపందుకుంది. ఆయన చేపట్టిన ప్రచారం కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపింది. అంతకుముందు జహీరాబాద్ పట్టణం మహీంద్రా కాలనీ లో ఇస్కాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన హరినామ నగర సంకీర్తన కార్యక్రమంలో ఎంపి బీబీ పాటిల్ పాల్గొన్నారు. అనంతరం వెంకటేశ్వర స్వామి వారి దేవ స్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం తీసుకొని భగవత్ గీత ఆలాపన సంకీర్తన ప్రవచనం కార్యక్రమం పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని శాంతినగర్ కాలనీలో మార్నింగ్ వాకింగ్ లో పాల్గొన్న ఎంపి బీబీ పాటిల్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారం కు ప్రజలు అడుగడుగున నీరాజనం పలికారు. మహిళలు హారతులతో స్వాగతం పలుకుతూ బిబి పాటిల్ ను స్థానికులు ఘనంగా సన్మానించారు. అనంతరం బీజేపీ కార్యాలయంలో జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం మండలాల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం లో ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీబీ పాటిల్ మాట్లాడుతూ దేశంలో మూడవ సారి బీజేపీ ప్రభుత్వం రాబోతుందని, ఈ సారి జహీరాబాద్ ను మరింత అభివృద్ధి చెందాలంటే భారీ మెజారిటీతో తనను గెలిపించా లని కోరారు. కాంగ్రెస్ పాలన అంటేనే అవినీతి అని బిజెపి తోనే దేశ అభివృద్ధి సాధ్యం అని తెలిపారు. ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా గొంతుక బీబీ పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించి జహీరాబాద్ పార్లమెంట్ సీటును మోడీకి బహుమతిగా ఇద్దామని అన్నారు. బీబీ పాటిల్ సమక్షంలో నియోజకవర్గం లో వివిధ మండలాలకు చెందిన 300 మంది బీబీ పాటిల్ సమక్షంలో బీజేపీ లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**ఆహ్వానం పత్రికను ఆవిష్కరించిన ఎంపీ !**

శత రుద్రాభిషేకం పూర్వక సహస్ర కుంభాభిషేకం, మహా పాదపూజ మహోత్సవ శుభ ఆహ్వానం పత్రికను ఎంపీ బీబీ పాటిల్ ఆవిష్కరించారు., కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి, హనుమంత్, బద్దం మహిపాల్ రెడ్డి, ఉమాకాంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రవి కుమార్ గౌడ్, బద్దం మహిపాల్ రెడ్డి, గోదావరి అంజి రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సతీష్ కుమార్, బీజేపీ ముఖ్యనాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు బీజేపీలో చేరికలు



జహీరాబాద్, ఏప్రిల్ 07( ప్రజా జ్యోతి న్యూస్ ) ఆదివారం న్యాల్ కల్ మండలం నుండి బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు బీజేపీ లో చేరిక న్యాల్ కల్ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో పార్లమెంట్ అభ్యర్థి బిబి పాటిల్ సమక్షంలో ముఖ్య అతిథులు గా జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల కమిటీ ఇంచార్జి కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి రత్నపూర్ మాజీ సర్పంచ్ రవీందర్ నేతృత్వంలో వంద మందికి పైగా జాయినింగ్ కావడం జరిగింది న్యాల్ కల్ మండలం బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు సంజీవయ్య బీజేపీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ రాబోవు రోజులో అన్ని పార్టీ నుండి ఇంక చాలా మంది బీజేపీ లో వస్తారు నరేంద్ర మోడీ పాలనకు ఆకార్షితులు అయి అదేవిదంగా జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బిబి పాటిల్ గెలుపు ఖాయం అయింది. అందరు గెలుపు కోసం కృషి చేయాలి అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాహుల్, పలింకార్, మల్లేష్, నర్సింహా భీమ్ యాదవ్, సతీష్ గుప్తా, కాశినాథ్ రాము, ముదిరాజ్, మల్లప్ప పాటిల్ పాండురంగరావు పాటిల్, పాండురంగ రెడ్డి బస్వారాజ్ పాటిల్, పూర్మా, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, ఉప్పరి, సంతు, పాటిల్, నర్సింలు, గుండప్ప, సిద్ధారెడ్డి సంతోష్ రెడ్డి, సచిన్ మున్నూరు, నాగశెట్టి, గోపాల్ రెడ్డి, ఎక్కనాథ్ రావు గోపాల్, వీరన్న, పవన్ మహారాజ్, డిలీప్ రావు, సంజీవ్ రావు, శక్తి కేంద్రం ఇంచార్జిలు భుత్ అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు జర్నలిస్టులు



ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక : వాస్తవాలను ప్రజలకు చేర్చడంలో జర్నలిస్టులు ఎప్పుడూ ఒక అడుగు ముందే ఉంటారని, జర్నలిస్టులు ప్రభుత్వానికి, సమాజానికి మధ్య వారధిగా ఉంటూ, ప్రజల సమస్యలను నిరంతరం ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించేలా కృషి చేయడం లో కీలక పాత్ర పోషిస్తారని ఎఫ్ డి సి మాజీ ఛైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టీ దేవేందర్ రెడ్డి అన్నారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ఉమ్మడి కొండపాక మండల జర్నలిస్టుల సంఘం నూతన కార్యాలయాన్ని జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు చిలుముల వెంకటేశం తో కలసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జర్నలిస్టు వృత్తి చాలా సాహసోపేతమైనదని, జర్నలిస్టు లు ప్రజల పక్షాన నిలబడి, వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. జర్నలిస్టు ల సంఘం నూతన కార్యాలయాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, జర్నలిస్టు సోదరులకు భవిష్యత్ లో శాశ్వత భవన నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఎవరికీ భయపడకుండా నిజాలను నిర్భయంగా, స్వేచ్ఛగా రాయాలని, సమాజములో జరిగే ప్రతి విషయం జర్నలిస్టు ల వల్లే వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ లక్కీ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ భూం రెడ్డి, రైతు బంధు మండల మాజీ కో ఆర్డినేటర్ దుర్గయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసరి లింగారావు, దుద్దెడ గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఆరేపల్లి మహదేవ్ గౌడ్, మాజి సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బట్ట పరశురాములు, వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు

# మేనిఫెస్టోలోని హామీలను విస్మరించిన కాంగ్రెస్

ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక: కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, అదికారంలోకి రావడానికి అడ్డగోలుగా హామీలు ఇచ్చిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కరువును వెంట తీసుకొచ్చిందని ఎఫ్డిసి మాజీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి , ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్ లో ఈ నెల 11 వ తేదీన మండల స్థాయి నేతలు, కార్యకర్తలతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని,

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హరీష్ రావు, బిఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి లు, బిఆర్ఎస్ పార్టీ నేతలు హాజరవుతారని తెలిపారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వం రైతును రాజును చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దా పురించిందని, కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రజల కు ఇచ్చినటువంటి హామీలైన రెండు లక్షల రుణమా ఫీ, 4 వేల పెన్షన్, మహిళలకి రెండు వేల ఐదు వందల ఆర్థిక సహాయం, రైతాంగానికి కావాల్సినటువంటి 24 గంటల కరెంటు గానీ, సాగునీరు అందించడంలో గాని, గ్రామీణ ప్రాంతాలలో మంచినీరు అందించడంలో గాని పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను కప్పిపుచ్చుకోవడానికి బీ ఆర్ ఎస్ నేతల పై ఫోన్ టాపింగ్ కేసులు పెడుతూ ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.

కాంగ్రెస్ చేసిన మోసాన్ని ఎండగ ట్టాలంటే వెంకటరామిరెడ్డిని రెండు లక్షల 50 వేల మెజా ర్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల య సంస్థ మాజీ చైర్మన్ లక్కీ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూం రెడ్డి, రైతు బంధు మండల మాజీ కో ఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట తెలంగాణకే ఆదర్శం

* గంగా జమున తహీజిబ్ కు సిద్దిపేట కేంద్ర బిందువు
* అధికారంలో ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల కోసమే పని చేస్తాం
* మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి : జీవితాంతం ప్రజాసేవలో ఉంటానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని నిమ్రా గార్డెన్ లో ఆదివారం జరిగిన దావతే ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సిద్దిపేట గంగా జమున తహజీద్ కు కేంద్ర బిందువు అని అన్నారు. నాటి ఎమ్మెల్యేలు మదన్మోహన్, కేసీఆర్ కాలం నుండే ఇక్కడి ప్రజలు సోదరీబావంతో కలిసి మెలిసి ఉంటారని అన్నారు. సిద్దిపేట అన్ని రంగాల్లో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.రాష్ట్రంలోనే తొలిసారిగా ఆఖరి సఫర్ అనే అంతిమా యాత్ర వాహనాన్ని సిద్దిపేట లోనే అందుబాటులోకి తేవడంతో పాటు డెడ్ బాడీలను నిల్వ ఉంచడానికి అన్ని మస్జీద్ లలో ఫ్రీజర్లను అందుబాటులో ఉంచడం జరిగింది.నా సొంత డబ్బులతో సిద్దిపేట ముస్లింల కోసం ఎన్సాన్పల్లిలో మూడు ఎకరాల భూమిని కొనిచ్చి బోరు మోటర్ ను వేసి పెన్సిలింగ్ చేసి గేటు పెట్టి ఇచ్చాను నేడు ఆ భూమికి కోట్ల విలువ వచ్చింది. సిద్దిపేటలోని అన్ని దర్గా, మజీద్, ఖాభారస్థాన్ ల నిర్మాణాలు మారమ్మత్తుల కోసం ప్రత్యేకంగా నిధులు ఇచ్చాను. ఇమామ్, మౌజనులకు జీతభత్యాలను అందించామన్నారు. ప్రభుత్వం లో ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తాం అని అన్నారు.నిరుపేద ముస్లిం మహిళల ఉపాధి పొందాలన్నా లక్ష్యంతో నా సొంతంగా కుట్టు మిషన్లను అందించాను.ప్రతి ఏటా నా సొంత డబ్బులతో పదిమంది నిరుపేదలకు ఉమ్రయాత్రను పంపిస్తున్నాను అలాగే బతికున్నంత కాలం ప్రతి సంవత్సరం పంపిస్తూనే ఉంటాను. ప్రతి రంజాన్ కు నా సొంత డబ్బులతో పాటు ఆర్ఆర్ మసాలా సంస్థ సహకారంతో సుమారు 4 వేల మంది నిరుపేద ముస్లింల కోసం ఉచిత రేషన్ కిట్లను అందిస్తున్నాను.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే హైదరాబాద్ తర్వాత మొట్టమొదటి హజ్ హౌస్ నిర్మాణం సిద్దిపేట లోనే చేసుకున్నాము. మదీనా ఫంక్షన్ హాల్ కు ప్రత్యేకంగా నిధులు కేటాయించి అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు కావాల్సిన సామాగ్రిని సమకూర్చుకున్నాము.ఇందుకు సంబంధించి 25 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో పండుగ రోజున నమాజు వేళలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా సిద్దిపేట మున్సిపాల్ పాలకవర్గం సహకారంతో పూర్తి సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇఫ్తార్ విందులో మెదక్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, తంజిం ప్రతినిధులు,ముస్లిం మత పెద్దలు అబ్దుల్ సమీ, ఆసిఫ్, అబ్దుల్ వహీద్, జావీద్, తహెర్,ప్రజా ప్రతినిధులు, నాయకులు కడవేరు రాజానర్సు,వేలేటి రాధాకృష్ణ శర్మ, గుండు భూపేష్, పాల సాయిరాం, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, వజీరుద్దీన్,ఫక్రుద్దీన్, మోయిస్, నాగరాజు రెడ్డి, మల్లికార్జున్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# భూలక్ష్మమ్మ జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పత్రల శ్రీనివాస్ గౌడ్



శివంపేట ప్రజాజ్యోతి: శివంపేట మండల కేంద్రంలో గత మూడు రోజుల్లో జరుగుతున్న భూ లక్ష్మమ్మ జాతరకు ఉత్సవాలు పాల్గొని ప్రత్యేక చేసిన తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో ముద్దుగల లక్ష్మీనరస య్య, బాసంపల్లి రాములు గౌడ్,రాజీపేట వెంకటేష్,కొండలు,గపుత్ర సంఘం సభ్యులు నగేష్, బలరాం, శివరాం, మల్లేష్, కొండయ్య, శంకరయ్య, కామన్ కిషన్,తదితరులు పాల్గొన్నారు.

# మల్లేశం పల్లి గ్రామంలో హనుమాన్ వార్షికోత్సవ కార్యక్రమం



దౌల్తాబాద్ రాయపోల్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి: దౌల్తాబాద్ మండల పరిధిలోని మల్లేశంపల్లి గ్రామంలో జరిగిన హనుమాన్ వార్షికోత్సవ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ దార సత్యానారాయణ పాల్గొని అభిషేకం ,హోమం , సామూహిక సత్యనారాయణ వ్రతంలు ,శివ పార్వతుల కల్యాణం,అన్నధాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది డాక్టర్ బాలయ్యా గారు మల్లేశంపల్లి గ్రామ ప్రజల తరుపున దాన్యవాదములు హనుమాన్ వార్షికోత్సవంలో ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వార్షికోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ వార్షికోత్సవాలకు సహకరించిన మల్లేశంపల్లి గ్రామ యువత కి ధాన్యవాదములు తెలిపారు. ఆలయ పూజారిలు శర్గుల రాజేశ్వరశర్మ ,శ్యామ్ పంతులు,గిరి పంతులు.

# జగదేవపూర్ గ్రామంలో కోటి తలంబ్రాల దీక్ష

పెద్ద ఎత్తుల పాల్గొన్న భక్తులు




రాయపోల్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి: భద్రాచల సీతారాముల కల్యాణానికి గ్రామ గ్రామాన కోటి తలంబ్రాల దీక్షను నిర్వహించి ఒడ్లను ఒలిపించి తలంబ్రాలుగా తయారు చేయించే బాధ్యద భద్రాచల దేవస్థానం వారు గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి రామరాజుకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు జగదేవపూర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గోటి తలంబ్రాల కార్యక్రమం నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి 3గంటల పాటు రామనామ స్మరణ చేస్తూ గోటితో ఒడ్లను ఒలిచి తలంబ్రాలగా చేసి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గారికి అందజేశారు.ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ మా స్వహస్తాలతో తయారుచేసిన ఈ తలంబ్రాలు సాక్షాత్తు భద్రాచల కళ్యాణానికి వెళ్లడం మా అదృష్టం అన్నారు. ఇలాంటి అవకాశం కలిగించిన రామకోటి రామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ది శంకర్, వంటేరు నర్సింహారెడ్డి, చంద్రశేఖర్, కొండల్, వెంకటేశం, లక్ష్మీనర్సయ్య, రాజయ్య, రఘురాం పాల్గొన్నారు.

# సావర్కర్ సేవా సమితి చలివేంద్రం ప్రారంభం

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : సిద్దిపేటలోని స్థానిక పాత బస్టాండ్ వద్ద ప్రయాణికుల దాహార్తిని తీర్చడం కోసం ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సావర్కర్ సేవ సమితి ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. రోజురోజుకీ పెరుగుతున్న వేసవి వేడిమిని తట్టుకోలేక వివిధ గ్రామాల నుండి వచ్చే (ప్రజలు) ప్రయాణికులు తాగు నీటి కోసం విలవిలలాడుతున్నారు, ప్రజల బాధను అర్థం చేసుకున్న సావర్కర్ సేవ సమితి ఆధ్వర్యంలో వారి దాహార్తిని తీర్చనికి కోసం చలి వేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిల తో బడులను అభివృద్ధి చేసుకుందాం

మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి

బషీరాబాద్ ఏప్రిల్06ప్రజాజ్యోతి

బషీరాబాద్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం నందు శనివారం రోజు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో బడులను మౌలిక వసతులను శ్వాసక్తి మహిళా సంఘాలతో అభివృద్ధి చేసుకోవాలని కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది, ఈ సందర్భంగా మండల



విద్యాధికారి సుధాకర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్,ఎంపీ ఓ రమేష్,ఏఈ వంశీ, ఏపి ఎం పద్మారావు, కాంప్లెక్స్ హెచ్ఎం ఈ సందర్భంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విధి నిర్వహణ బాధ్యతల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులుగా మహిళా స్వయం సహాయక సంఘాల అధ్యక్షులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్వీనర్ గావ్యవహరిస్తారు, విద్యార్థి తల్లిదండ్రులు కమిటీ మెంబర్ గా ఉంటారు, ప్రాథమిక మౌలిక సదుపాలను బలపోతం చేయడం తాగునీటి సౌకర్యం, విద్యార్థులకు మరుగుదొడ్ల నిర్మాణం, పాత పునరుద్ధరణం, తరగతి గదుల విద్యుదీకరణ, పాఠశాల ప్రాంగణంలో పరిశుద్ధ నిర్వాహన, సోలార్ ప్యానల్ ఏర్పాటుకు, యూనిఫాంలో కుట్టు పని తదితరులు కమిటీ చూసుకుంటుంది, అదేవిధంగా మహిళా సంఘం అధ్యక్షులు మరియు హెచ్ఎం కన్వీనర్ పేరిట అకౌంట్ తీసుకోవడం జరిగింది, వీటి ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చిన అమౌంట్ ను వివిధ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహిళా సంఘ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కడుపునొప్పి భరించలేక అంగన్వాడి టీచర్ ఆత్మహత్య

– వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి

తాండూర్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి :-

కుటుంబం భారంతో మానసిక ఒత్తిడికి లోనైనా అంగన్వాడీ టీచర్ కడుపు నొప్పి భరించలేక పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ మండలం జినుగుర్తి తండాకు చెందిన అంగన్వాడీ టీచర్ గంగా బాయి ( 36) సంవత్సరాలు భర్త సురేష్ చనిపోవడంతో మానసిక ఇబ్బందులకు లోనైనా అంగన్వాడీ టీచర్ గంగా బాయి మానసిక ఒత్తిడికి లోనై అప్పుడప్పుడు కల్లు తాగేదని ఇదే క్రమంలో ఈనెల



గంగాభాయికి కడుపు నొప్పి రావడంతో కడుపు నొప్పి భరించలేక పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై విఠల్ రెడ్డి తెలిపారు. మృతురాలి తల్లి జాలి బాయి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

## తాండూరులో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు కృషి చేస్తాం

-టీయుడబ్ల్యూజే, ఐజేయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ చారి -రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేణుగోపాల్ రెడ్డి

తాండూరు ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి :-

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు టి యు డబ్ల్యూ జే (ఐజేయు) నిరంతరం




పోరాడుతుందని జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేణుగోపారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రోజు తాండూరు పట్టణంలోని చైతన్య జూనియర్ కళాశాలలో టీయూడబ్ల్యూజే–ఐజేయూ డివిజన్ అధ్యక్షులు పెరుమాళ్ల వెంకట్ రెడ్డి, కార్యదర్శి రామకృష్ణల ఆధ్వర్యంలో తాండూరు, తాండూర్ పట్టణం,యాలాల, బషీరాబాద్,పెద్దేముల్ మండలాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పై ప్రత్యేక చర్చ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రమాదవశత్తు మరణించిన కుటుంబాలకు రూ. 10 లక్షల భీమా సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ద్వారా అక్రిటిషన్ కార్డు హెల్త్ కార్డు, ట్రైన్ సౌకర్యం, ప్రెస్ పవన్ నిర్మాణం కోసం కృషి చేస్తామని జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేణుగోపాల్ రెడ్డిలు పేర్కొన్నారు. అలాగే జర్నలిస్టు సమస్యలపై,త్వరలోనే తాండూరులో ప్రెస్ క్లబ్ నిర్మాణం, జర్నలిస్టుల విలువలు పలు అంశాలపై ఐజేయూ నేతలు చర్చించారు.

జర్నలిస్టులకు తపాలా శాఖలో అమలవుతున్న ప్రమాద బీమా పథకం పేర్లు నమోదు చేసేందుకు నిర్ణయించామన్నారు. ఈ పథకంతో జర్నలిస్టులు ఏదైనా ప్రమాదానికి గురైనా, మరణించినట్లయితే అట్టి కుటుంబానికి రూ. 10 లక్షల వరకు బీమా వర్తిస్తుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో తాండూర్ యాలాల బషీరాబాద్ పెద్దేముల్,తాండూర్ పట్టణానికి చెందిన యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### పరిగి లో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సమావేశం

దోమ,ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి) :

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పరిగి శాసనసభ్యులు వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన ఏప్రిల్ 8 సోమవారం నాడు పరిగి %సూదీం% గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బూత్ స్థాయి సమావేశం గలదు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి పాల్గొంటారు. కావున ఈ కార్యక్రమంలో దోమ మండలం లోని అన్ని గ్రామాల బూత్ కమిటీ సభ్యులు,కార్యకర్తలు పాల్గొనాల్సిందిగా దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి హృదయపూర్వకంగా ఆహ్వానించారు.



## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల సమావేశం..

–పాల్గొన్న జిల్లా విద్యాధికారి రేణుక దేవి.

పరిగి, ఏప్రిల్ 07 : (ప్రజా జ్యోతి)

పరిగి మండలంలోని 65 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అలాగే కొత్తగా ఎంపికైన చైర్మన్ లతో శనివారం మండల కేంద్రంలో బ్యాంక్ అకౌంట్లో ఓపెనింగ్ కోసం, పాఠశాల



అభివృద్ధి పనుల ఎస్టిమేషన్ ఫార్మాట్ సమర్పించుటకు పరిగి మండల అభివృద్ధి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుక దేవి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ జిల్లా విద్యాధికారి రేణుకా దేవి మాట్లాడుతూ బ్యాంక్ అకౌంట్లు, పాఠశాల నిర్వహణ ఖర్చుల సంభందించిన ఎస్టిమేషన్ నమూనా పూర్తి చేసి అన్ని పత్రాలను ఉన్నతాధికారులకు ఫార్మేట్లను సమర్పించాలని జిల్లా విద్యా అధికారి సూచించారు. ఈ జాయింట్ అకౌంట్ లో పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, వీటిని నిభందనలు ప్రకారము ఖర్చు చేస్తూ పాఠశాల అభివృద్ధికి ఉపయోగించాలని తెలిపారు. బ్యాక్ అకౌంట్ కు చైర్మన్ గా విలేజ్ వివో తోపాటు పాఠశాల



ప్రధానోపాధ్యాయులు కన్వీనర్ గా ఉంటారు అని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో సమస్యలు లేకుండా తమ ఎస్టిమేషన్ ఫార్మేట్లను సంబంధిత అధికారులకు వెంటనే పూర్తి చేసి ఇవ్వాలని ప్రధానోపాధ్యాయులకు, చైర్మన్ లకు వివరించారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి ప్రభాకర్ రెడ్డి, మండల విద్యాధికారి హరిచంద్ర, మండల నోడల్ అధికారి గోపాల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అలాగే కొత్తగా ఎంపికైన చైర్మెన్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వాగ్దానాలను- కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మట్లేదు

- ఆరు గ్యారెంటీలు చెప్పి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది,
- 2 లక్షల రుణమాఫీ అని చెప్పి రెండు పైసలు కూడా చేయలేదు,
- నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అని నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్,
- కరెంట్ లేక నీళ్లు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు,

ధారూర్ ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)

రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని మాజీ ఎంపీ బీజేపీ చేవెళ్ల లోక్ సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా మండలంలో ఆదివారం నాడు పర్యటించారు. ఈ



సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.......... కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పేరుతో ప్రజలను చెంప దెబ్బలు కొట్టిందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీల పేరు చెప్పి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ నాయకులు రెండు పైసలు కూడా మాఫీ చేయలేకపోయారని కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఏదేవా చేశారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువకులను మోసం చేసి నిండా ముంచిందన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా గ్రామాల్లోకి వెళ్లిన తనను నిరుపేద వృద్ధులు ఎదురు వచ్చి పెన్షన్ పెంచలేదని వాపోతున్నట్లు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. అటు కరెంటు ఇటు నీళ్ల సమస్య రోజు రోజుకూ పెరిగిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం చేతిలో చిల్లిగవ్వ కూడా లేదన్న విశ్వేశ్వర్ రెడ్డి..కేంద్ర ప్రభుత్వ నిధులతో వికారాబాద్ జిల్లాలో గ్రామాలకు రోడ్లు వేయిస్తున్నామన్నరు. ధారూర్ మండల కేంద్రంతో పాటు మున్నూర్ సోమరం,పీలారం, రాళ్ల చిట్టెంపల్లి,గడ్డమీది గంగారం,నాగారం,మోమిన్ కలాన్, గ్రామాల్లో కొనసాగిన బిజెపి ప్రజా ఆశీర్వాద యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. గ్రామాల్లోని బిజెపి శ్రేణులతో పాటు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతు పలికారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని భరోసా ఇచ్చారు. ఈ ప్రజా ఆశీర్వాద యాత్రలో వికారాబాద్ జిల్లా బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు,బూత్ కన్వీనర్లు బిజెపి నాయకులు,పెద్ద సంఖ్యలో ప్రజలు,యువకులు పాల్గొన్నారు.

## చేవెళ్ల గడ్డపై మూడో సారి హ్యాట్రిక్ గా బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

శేరిలింగంపల్లి గడ్డ బీఆర్ఎస్ పార్టీ అడ్డా: ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి, ఏప్రిల్07 (ప్రజాజ్యోతి):

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం13 న చేవెళ్ల లో జరిగే కేసీఆర్ గారి భారీ బహిరంగ సభకు శేరిలింగంపల్లి నుండి భారీగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తరలి వెళ్లి విజయవంతం చేద్దాం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో గౌరవ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో వారి నివాసంలో జరిగిన సమావేశంలో చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ కార్పొరేటర్లు హమీద్ పటేల్,రాగం నాగేందర్ యాదవ్,జూపల్లి సత్యనారాయణ,నార్నే శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్,మాధవరం రోజాదేవి రంగారావు,మాజీ కార్పొరేటర్లు సాయి బాబా, మాధవరం రంగారావు,ఆయా డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,అధ్యక్షలతో కలిసి సమీక్షా సమావేశం జరిపిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ ,కార్పొరేటర్లు, వారంతా ముక్తకంఠంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని,కేసీఆర్ గారిని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దాం అని, అందరిని సమన్వయం చేసుకుంటూ ప్రజలలోకి వెళ్లాలని, ప్రతి గడప గడప కి వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి ని వివరిస్తూ ఓట్లు అడుగుదాం అని ఎమ్మెల్యే తెలియచేసారు. కేసీఆర్ బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారు అని,బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్




నిలబెట్టడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి,సమిష్టి కృషి తో పని చేద్దాం ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజు,బీఆర్ఎస్ పార్టీ డివిజన్ల అధ్యక్షులు సంజీవ రెడ్డి,రఘునాథ్ రెడ్డి,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్,బిఎస్ఎన్ కిరణ్ యాదవ్,రాజు నాయక్,లక్ష్మీనారాయణ,భాస్కర్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు వాల హరీష్ రావు, గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు,లక్ష్మారెడ్డి, గంగాధర్,భిక్షపతి ముదిరాజు,పోతుల రాజేందర్ ,వేణు,జిల్లా గణేష్,కాశినాథ్ యాదవ్,నిమ్మల రామ కృష్ణ గౌడ్,చిన్నోళ్ల శ్రీనివాస్,చంద్రిక ప్రసాద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి, సంక్షేమం..!

కొత్తూరు ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):

కాంగ్రెస్ తోనే అభివృద్ధి, సంక్షేమం అని షాద్నగర్ ఎమ్మెల్యే



వీర్లపల్లి శంకర్,మహబూబ్నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పీర్లగూడెం మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్ల వంశీచందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,ఎంపిటిసి లు రవీందర్ రెడ్డి,చంద్ర పాల్ రెడ్డి,కొమ్ము కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి,జంగ నరసింహా, మాజీ సర్పంచులు జాండగూడెం సుదర్శన్ గౌడ్,అంబటి ప్రభాకర్, కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ గౌడ్,కమ్మరి జనార్దన్ చారి,ఎమ్మె సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అల్కాపురి కాలనీలో ప్రచారం నిర్వహించిన:కొండా సంగీత రెడ్డి

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):

చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు నగర ప్రజలంతా భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతున్నారని కొండా సంగీత రెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి అల్కాపురి కాలనీలోని మహాత్మా గాంధీ పార్కును ఆమె సందర్శించారు. తన భర్త,చేవెళ్ల లోక్ సభ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్ తో మాట్లాడిన కొండా సంగీతారెడ్డి..వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నార్సింగి ప్రాంతంలో దోమలు,పారిశుధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని స్థానికులు ఆమె దృష్టికి



తీసుకువచ్చారు. చేవెళ్ల ఎంపీగా కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించుకోవడం ద్వారా తమ సమస్యల పరిష్కరించుకోవచ్చని ఆమె వారికి సూచించారు. గత పది సంవత్సర కాలంలో నరేంద్ర మోడీ హయాంలో పట్టణాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను ఆమె వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి మణికొండ బిజెపి అధ్యక్షులు బీరప్ప మణికొండ బిజెపి ప్రధాన కార్యదర్శి కందుల శ్రీనివాస్ రెడ్డి,మహిళా మోర్చా నాయకురాలు అనిత,వినోద్ కుమార్ బిజెపి నాయకులు,కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల్లో విద్యపై ఆసక్తి పెంచాలి

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

యూరోకిడ్స్ అంతర్జాతీయ ప్రీస్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్

హాజరైన మాజీ ఎమ్మెల్యే సి. ప్రతాప్ రెడ్డి, జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి

కొత్తూరు ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)

విద్యార్థుల్లో చిన్ననాటి నుండి వారికి అనుగుణంగా విద్య ప్రమాణ స్థాయిని పెంచాలని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు. పట్టణంలోని





తిరుమల కాలనీలో యూరోకిడ్స్ అంతర్జాతీయ ప్రీస్కూల్ షాద్‌నగర్ బ్రాంచ్ ను విజయవంతంగా ప్రారంభించారు. యూరోకిడ్స్ ఒక ప్రసిద్ధ ప్రీ-స్కూల్ బ్రాండ్ అని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. షాద్‌నగర్ యూరోకిడ్స్ ప్రీ స్కూల్ 2 నుండి 6 సంవత్సరాల పిల్లల కోసం వేసవి క్లబ్‌ను ప్రారంభించింని పేర్కొన్నారు. మరియు ఇది మే చివరి వరకు కొనసాగుతుందని షాద్‌నగర్ లోని యూరోకిడ్స్ ప్రీ-స్కూల్ జూన్, 2024 నుండి 2-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అధికారిక తరగతులను ప్రారంభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దిలీప్ చందర్, కౌన్సిలర్ కృష్ణవేణి యూరో కిడ్స్ పాఠశాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దీవెనలు ప్రజాలందరిపై ఉండాలి

వి.పూజిత జగదీశ్వర్ గౌడ్ ఆలయ ధర్మకర్తలు

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):

భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వార్ల కల్యాణం ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నల్లగండ్ల గ్రామంలోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్/హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్. కల్యాణం విశిష్టత తెలియచేస్తూ ఒగ్గలో,పోతురాజుల విన్యాసాల నడుమ భక్తులు స్వామివారికి బోనాలు సమర్పించారు. కల్యాణంలో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారాల ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్.జి.రంజిత్ రెడ్డి,కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్.బండి రమేష్,ఎంబిసి డెవలప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్,తెలంగాణ సోషల్ మీడియా చైర్మన్ మన్నె సతీష్,నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గనాయకులు, ప్రజలు,మహిళలు, భారిసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు



## కరాటేలో ఉత్తమ ప్రతిభా కనబర్చిన బండలింగాపూర్ విద్యార్థులూ



**మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి) :** జె.కె.ఎ. ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ బండలింగాపూర్ కరాటే శిక్షకులు నవీన్ అధ్వర్యంలో రెండవ బెల్ట్ పరీక్షా కార్యక్రమం జిల్లా ప్రధాన శిక్షకులు, పరీక్షా నిర్వాహకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ పర్యవేక్షణలో బండలింగాపుర్ గడి ప్రాంగణంలో ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ బెల్ట్ పరీక్షలో 22 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బెల్ట్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కరాటే విద్యార్థులు మెరిట్ విభాగములో ప్రథమ స్థానంలో మహిత బంగారు పథకం,ద్వితీయ స్థానంలో శ్రీ హర్షిని వెండి పథకం, తృతీయ స్థానంలో మనితెజ్ కాంస్య పథకాలు సాదించారు. అనంతరము జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ చేతులమీదుగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు .ఇలాంటి యుద్ధ విద్యలాంటి కరాటే విద్యలు విద్యార్థుల వ్యక్తిత్వ, శారీరిక మానసిక వికాసానికి ఉపయోగ పడుతుందనీ, విద్యార్థులు, యువత ఆసక్తితో ఈ విద్యను నేర్చుకోవాలని కరాటే మాస్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకూ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, కరాటే శిక్షకులు నవీన్,కరాటే విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహింపట్నం ఐపీఎల్ ప్రీమియం క్రికెట్ లీగ్ సందర్బంగా గ్రామ యువకులకు జెర్సీలు అందజేత

- యువతరానికి నా వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుంది మోహన్ యోగి



**మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి) :** నేటి యువతే గ్రామలకు దేశానికీ ఆదర్శం అని బోలేనాథ్ ట్రస్ట్ ఫౌండర్ మోహన్ యోగీ అన్నారు. ఈ సందర్భంగా క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలను పంపిణీ చేశారు. యువతరానికి నావంతు సహకారం ఎల్లవేళ్లలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఇబ్రహీంపట్నం మండలం బర్దీపూర్ గ్రామ బొలేనాథ్ కార్బల్ సేవ సంస్థ ట్రస్ట్ అధ్యక్షులు మోహన్ యోగి మాట్లాడుతూ యువత క్రీడల్లో ఉత్సాహంగా రాణించాలన్నారు. నేటి యువతే రేపటి భవిషత్తు అని చెప్పడం జరిగింది. తన సొంత గ్రామం అయినా బర్దీపూర్ కి ఎల్లవెల్లల సేవకై నావంతు బాధ్యత ఎప్పటికీ ఉంటుందన్నారు రానున్న రోజుల్లో నవతరం ఆటల్లో,పాటల్లో,క్రీడల్లో, ముఖ్యంగా రాజకీయాల్లో ముందుకు రావాలన్నారు మాలాంటి వాళ్లను తలెత్తుకొని నిలబడేలా కృత్యాలని తన సంతోపాన్ని వ్యక్తం చేశారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో దారుణం

- పుడ్డు సరిగా లేదని విద్యార్థిని చెప్పడంతో తల్లిదండ్రుల ముందే చితకబాదిన ప్రిన్సిపల్ నిర్మల.!
- భయాందోళనలో తల్లిదండ్రులు.!



**గంభీరావుపేట ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కళాశాల ప్రిన్సిపల్ నిర్మల ఐదవ తరగతి చదువుతున్న ఎడ్ల యశస్విని అనే విద్యార్థిని తల్లిదండ్రుల ముందే చితకబాదిన సంఘటన చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే.. గంభీరావుపేట మండలంలోని నర్మాల గ్రామానికి చెందిన ఎడ్ల ఎల్లం కూతురు ఎడ్ల యశస్విని గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతుంది. పాఠశాలలో భోజనం సరిగా ఉండకపోవడంతో చర్మంపై దద్దుర్లు రావడంతో 15 రోజుల క్రితం చర్మ దవాఖానాలో చూపించి మళ్లీ తిరిగి వారం రోజుల క్రితం పాఠశాలలో చేర్పించారు. కూతురు యశస్విని చూద్దామని పాఠశాలలోకి వెళ్లి ఎలా ఉన్నావ్ అమ్మా అని అడగడంతో, పుడ్డు సరిగా ఉండటం లేదు అన్నంలో పురుగులు కూడా వస్తున్నాయని చెప్పడంతో ఆగ్రహించిన ప్రిన్సిపల్ నిర్మల తల్లిదండ్రుల ముందే చితక బాధిందని తల్లిదండ్రులు ఆరోపించారు. మా కండ్ల ముందే మా పిల్లలను ఇలా చితకబాదుతుంటే మేము లేనప్పుడు మ పిల్లలపై ఆమె ప్రవర్తన ఎలా ఉందోనని పిల్లల తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. గురుకుల పాఠశాలలో 600 పైచిలుకు విద్యార్థులు విద్యను దూరప్రాంతాల నుండి వచ్చి అభ్యసిస్తున్నారు. దాదాపు అందరి పిల్లలపై ఈమె ఈ విధంగా ప్రవర్తిస్తుందని తల్లిదండ్రులు లో లోపల కుమిలిపోతున్నారు. ఎవరైనా విద్యార్థులు లోపల జరిగే విషయాలు బయటకి తల్లిదండ్రులకు చెబితే వారిని టార్గెట్ చేసి వారిపై తీవ్రస్థాయిలో ప్రతాపం చూపిస్తుందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కళాశాల తామే సొంతంగా కళాశాల నిర్మించుకున్నట్టు పై అధికారుల మన్నలు పట్టనట్టు వ్యవహరిస్తుందని ఆరోపణలు కూడా ఉన్నాయి. గతంలో కూడా ప్రిన్సిపాల్ నిర్మలపై విద్యార్థుల తల్లిదండ్రులు పలు ఆరోపణలు చేయడంతో విలేకరులు కళాశాలకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపణలపై ప్రిన్సిపాల్ వద్ద వివరణ కోరుదామని వెళ్ళగా విలేకరులపై ప్రిన్సిపాల్ అసభ్య పదజాలంతో దూషించారనీ. వారి తీరుపై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన దాఖలాలు ఉన్నాయి. అయినప్పటికీ తమ తీరు మార్చుకోవడం లేదని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## మల్లన్న స్వామి జాతర ఉత్సవాలలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



**మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి) :** మెట్ పల్లి మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో కాకేర్ల మల్లన్నస్వామి(మల్లికార్జున స్వామి ) ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ జాతర ఉత్సవాలలోసీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కోరుట్ల మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి, మాజీ సర్పంచ్ పుల్ల కిష్ట గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బద్దం రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నాయకుడు బెజ్జారపు భూమేష్, కసాడి దేవానందం, మాజీ ఎంపీటీసీ సభ్యుడు తిరుపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు రక్తదానం చేసి ఆదుకున్న యువకుడు



**మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి ) :** మెట్ పల్లి పట్టణానికి చెందిన గర్భిణీ మహిళకు అత్యవసరంగా బ్లడ్ అవసరం అయినందున విజయ కృష్ణ ఫిజియో థెరపీ మెట్ పల్లి వైద్యులు డాక్టర్ విజయ్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంకు లో రక్త దానం చేసి తన ఉదారతను చాటుకున్నారు. డాక్టర్ విజయ్ ఇప్పటి కి 6సార్లు రక్త దానం చేసారు. ఆయనను ఈ సందర్భంగా డాక్టర్ మహమ్మద్ అజారోద్దిన్ , కెరీర్ కంప్యూటర్ అకాడమీ డైరెక్టర్ మహమ్మద్ యాసిన్,తో పాటు గర్భిణీ మహిళకు రక్తదానం చేసినందుకు గాను మహిళా తరపున బంధువులు డాక్టర్ విజయ్ ని అభినందించారు.

# మోదీ, సంజయ్ గాలి వీస్తోంది

- కరీంనగర్‌లో బీజేపీకి గతం కంటే రెట్టింపు మెజారిటీ తథ్యం
- రాష్ట్రంలో 10 కంటే ఎక్కువ సీట్లు రాబోతున్నయ్
- బీఆర్ఎస్‌కు ఓటేసేందుకు ఎవరూ సిద్ధంగా లేరు
- పార్లమెంట్ ఎన్నికల రాష్ట్ర ఇంఛార్జీ అభయ్ పాటిల్ వెల్లడి
- కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల మేనేజ్ మెంట్ కమిటీ నేతలతో సమావేశం





**ప్రజా జ్యోతి కరీంనగర్ ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీతోపాటు బండి సంజయ్ గాలి వీస్తోందని బీజేపీ పార్లమెంట్ ఎన్నికల రాష్ట్ర ఇంఛార్జీ అభయ్ పాటిల్ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో ఈసారి బండి సంజయ్ గతంలో పోలిస్తే రెట్టింపు మెజారిటీతో గెలవబోతున్నారని చెప్పారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా బీజేపీకి 10 కంటే ఎక్కువ ఎంపీ సీట్లు రాబోతున్నాయని చెప్పారు. ఆదివారం కరీంనగర్ లోని శుభమంగళ కన్వెన్షన్ లో కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల మేనేజ్ మెంట్ కమిటీతో అంతర్గత సమావేశం నిర్వహించారు. అభయ్ పాటిల్ తోపాటు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జి.ప్రేమేందర్ రెడ్డి, దుగ్యాల ప్రదీప్ కుమార్, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ, జిల్లా ఇంఛార్జీ మీసాల చంద్రయ్య, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బీజేపీ గెలుపు కోసం నిర్వహించాల్సిన సభలు, సమావేశాలు, కార్యక్రమాలపై అభయ్ పాటిల్ దిశానిర్దేశం చేశారు. సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. మోదీ ప్రభుత్వం దేశం కోసం చేపట్టిన విప్లవాత్మక చర్యలతోపాటు ప్రజల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మీడియాలో ప్రచారం చేయాలని కోరారు. అందులో భాగంగా సామాజిక వర్గాల వారీగా సమావేశం నిర్వహించాలని సూచించారు. అట్లాగే యువత, మహిళ, కార్మికులుసహా వివిధ వర్గాల వారీగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని కోరారు. అనంతరం అభయ్ పాటిల్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మోదీ, బండి సంజయ్ గాలి వీస్తోందని, వీటిని ఓట్ల రూపంలో రాబట్టాలంటే పోలింగ్ బూత్, శక్తి కేంద్రాల అధ్యక్షుల పాత్ర కీలకమన్నారు. ఇకపై ప్రతి కార్యకర్త పోలింగ్ తేదీ నాటికి ప్రతి ఓటర్ ను మూడు సార్లు కలిసి బీజేపీకి ఓట్లు వేసేలా ప్రచారం నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో తిరుగుతున్నామని, అన్ని సర్వేలను పరిశీలిస్తున్నామని... ఏ సర్వే చూసినా 8 నుండి 12 సీట్లు రావడం ఖాయమనే చెబుతున్నాయని తెలిపారు. “40 ఏళ్లుగా బీజేపీలో కొనసాగుతున్నానని, నాకున్న అనుభవం మేరకు చెబుతున్నా. రాష్ట్రంలో బీజేపీకి 10 కంటే తక్కువ ఎంపీ సీట్లు వచ్చే అవకాశమే లేదు. తక్కువొస్తే నన్ను అడగండి”అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలెవరూ బీఆర్ఎస్ కు ఓటేసేందుకు సిద్ధంగా లేరని చెప్పిన అభయ్ పాటిల్... గత ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఓటేసిన ప్రజలంతా ప్రత్యామ్నాయ పార్టీలవైపు ద్రుష్టి సారించారని చెప్పారు. రాష్ట్రంలో మోదీ, సంజయ్ గాలి వీస్తున్నందున ఆయా ఓట్లను బీజేపీకి పడే విధంగా చేయడంలో కార్యకర్తల పాత్రే కీలకమని చెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల విషయానికొస్తే.... గత పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే ఈసారి బండి సంజయ్ రెట్టింపు మెజారిటీతో గెలవబోతున్నారని తెలిపారు. ఆర్ధిక ప్రగతిలో దేశాన్ని నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతూ ప్రజలకు అభివృద్ధి , సంక్షేమ ఫలాలు అందిస్తున్న నరేంద్రమోదీ వంటి మహానుభావుడు ఒకవైపు... తానే తెలివైన నాయకుడినని భ్రమించే నాయకుడు రాహుల్ గాంధీ ఒకవైపు ఉన్నారని... ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు మాత్రం మోదీవైపే ఉన్నారని చెప్పారు. పోలింగ్ బూత్ ల వారీగా పనితీరుపై అంచనా వేస్తున్నామని, ఈ విషయంలో కఠినంగా ఉంటామన్నారు. ఎవరేమనుకున్నా తాను పార్టీ కోసం పనిచేస్తానని, వారం రోజుల్లో మళ్లీ కరీంనగర్ కు వస్తానని తెలిపారు.

## ప్రజాపాలన కాదు..ప్రతీకార పాలన: డాఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

- కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారు: బోయినపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్ బ్యూరో (ప్రజాజ్యోతి )** రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన పేరుతో ప్రతీకార పాలన సాగిస్తున్నారని భారత రాష్ట్ర సమితి నాగర్ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా ఆదివారం కరీంనగర్ లో ఏర్పాటు చేసిన పార్టీ సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తుక్కుగూడ వేదికగా ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ అబద్ధపు హామీలు ఇచ్చి,ప్రజలను మోసం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా గారడీల పాలన సాగిస్తున్నారని విమర్శించారు.కరీంనగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో భారాస నేతలపై పోలీసులపై అక్రమ కేసులు పెట్టి, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. నాయకులు, కార్యకర్తలు అక్రమ కేసులకు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొని దోపిడీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు.రాబోయే పార్లమెంటు ఎన్నికలు వంద రోజుల అబద్దాల కాంగ్రెస్ ప్రభుత్వం,పదేళ్ల నిజమైన పాలన అందించిన భారాసల మధ్య జరుగుతున్నాయన్నారు.రాష్ట్రం కరువు ఏర్పడి పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాల ల పేరుతో గత ప్రభుత్వాన్ని బద్నాం చేసే కుట్రలు చేస్తుంది తప్ప, ప్రజల సమస్యలు పరిష్కరించడంలేదని విమర్శించారు. మళ్లీ కేంద్రంలో మూడోసారి భాజపా అధికారంలోకి వస్తే, రాజ్యాంగాన్ని రద్దు చేసి,మనుస్మృతి ఆధారంగా అలహాబాద్ లో కొంతమంది హిందుత్వవాదులు రాసిన హిందుత్వ రాజ్యాంగాన్ని అమలు చేస్తారని తెలిపారు. రాజ్యాంగం రద్దయితే హక్కులు కొల్పోతామని అన్నారు. రాజ్యాన్ని రక్షించుకునేందుకు పార్లమెంట్ ఎన్నికల్లో భారాసను గెలిపించాలన్నారు. జెండా మారినా అజెండా పేద ప్రజల పక్షమేనమి తెలిపారు. మసీదులు తవ్వే నాయకులు కావాలో, ప్రజా సమస్యలపై పార్లమెంటులో గళమెత్తే



నాయకులను గెలిపించాలో ఓటర్లు తేల్చుకోవాలన్నారు.కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బోయినపల్లి వినోద్ కుమార్, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో, సాధించిన తెలంగాణను 10 ఏళ్లు పాలించి అభివృద్ధిలో దేశంలో అగ్రగామిగా నిలిపిన భారాస అధినేత కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు మళ్లీ కోరుకంటున్నారని కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. గత పదేళ్లు 24 గంటల విద్యుత్ ను అందించిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. ఆంధ్రా పాలనలో కరువుతో అల్లాడిన తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు కట్టి కోటి ఎకరాలకు సాగునీరు అందించిన పార్టీ భారాసదని అన్నారు. దేశంలో దళితుల ఆర్థిక అభివృద్ధి కోసం బ్యాంకుల్లో ఎలాంటి పూచీకత్తు లేకుండా దళిత బంధును ప్రవేశ పెట్టి దళితులకు రు.10 లక్షలు ఆర్థిక సాయం చేసిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. భారాసతోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతది తప్ప, కాంగ్రెస్ పార్టీకి సాధ్యం కాదన్నారు.ఈ ఎన్నికల సన్నాహక సమావేశంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, సీనియర్ నాయకులు తుల ఉమ, గెల్లు శ్రీనివాస్ యాదవ్ పలువురు జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య శిబిరం



**కథలాపూర్, ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండలంలోని భూషణ్రావుపేట గ్రామంలో ఆదివారం ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు గ్రామీణ వైద్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. వైద్య శిబిరాన్ని మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి ప్రారంభించారు. శిబిరంలో సుమారు 2 వందల మంది రోగులకు వివిధ రకాల వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేసి, మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఏటా ఉచిత వైద్య శిభిరం నిర్వహించి నిరుపేద గ్రామీణ ప్రజలకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కూన సులోచన శ్రీనివాస్, బద్దం మహేందర్, పురుకుటపు గంగారెడ్డి, వంగరి నాగరాజు, పచ్చిమట్ల సత్యనారాయణ, ఉత్కం దేవేందర్ గౌడ్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దర్శించుకున్న జడ్జి పావని



**మల్యాల, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి) :**మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామిని ఆదివారం కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి జి.పావని దర్శించుకున్నారు.ఆలయ అధికారులు వేద పండితులు ఆమెకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.

## చూడముచ్చటగా మల్లన్న స్వామి జాతర మహోత్సవం

- భోనాలు సమర్పించిన మహిళలు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు





**మెట్‌పల్లి ప్రతినిధి ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ఇబ్రహింపట్నం మండలం లోని ఎర్దండి గ్రామంలో అదివారం మల్లన్న జాతర మహోత్సవం చూడముచ్చటగా జరిగింది. ఈ సందర్భంగా మహిళలు మల్లన్న స్వామికి బోనాలు సమర్పించారు, మల్లన్న స్వామి కళ్యాణం ఘనంగా జరిగింది. ఒగ్గు కళాకారుల బృందం చేసిన విన్యాసాలు పలువురిని అలరించాయి .పూజారులు మల్లన్న స్వామికి పట్నాలు వేసి పూజలు ఘనంగా నిర్వహించారు.స్వామి వారికి భక్తులు ప్రత్యేక మొక్కులు చెల్లించు కున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు , మాజి సర్పంచ్ కల్లెడ లక్షణ, ఎంపీటీసీ బసెట్టి రాధ,నాయకులు కల్లెడ గంగాధర్, అవుట్ల లక్ష్మణ్ ,దాసరి గంగనర్సయ్య, కున రాకేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు-ఏళ్ల బాల్ రెడ్డి





**ముస్తాబాద్ ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామంలో శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిళ్ల ఆంజనేయులు మరియు ఈరవేణి శ్రీనివాసల ఆహ్వానం మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మరియు గుండం నర్సయ్య హాజరై వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు.వీరితోపాటు ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్,మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎదునూరి భానుచందర్,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల విజయ రెడ్డి,సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి,నల్ల చారి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పనివేళలు మార్చాలి

ఇల్లందు, ఏప్రిల్ 7, ప్రజాజ్యోతి:
ఎండలు మండిపోతున్నందున కాంట్రాక్టు కార్మికులు అనారోగ్యానికి గురయ్యే



ప్రమాదం ఉన్నందున పని వేళలు మార్చాలని పిఎస్సి డబ్ల్యూ యు (ఐఎఫ్టియు) రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి కోరారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ యాజమాన్యం ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిదంగా సీఎంపీఎఫ్ లెక్కలు చూపించాలని, తక్కువ వేతనంతో పని చేస్తున్న కార్మికులకు ముఖ్య అవసరాలకు సీఎంపిఎఫ్ డబ్బులు కొంత వాడుకొనే అవకాశం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కల్పించాలని కోరారు. కాంట్రాక్టు కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు అందజేయాలని పేర్కొన్నారు. ఇప్పటికే మునిసిపాలిటీ, జిహెచ్ఎంసిలలో పనిచేసే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఎండ తీవ్రత వల్ల పని వేళలు మార్పు చేశారని గుర్తు చేశారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపిఎఫ్ లెక్కలు గత 3 సంవత్సరాల నుండి చూపించడం లేదన్నారు.

## పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలి..

### జిల్లా కలెక్టర్ ప్రియాంక

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 07, ప్రజాజ్యోతి:
పాల్వంచ మండలం తోగూడెం మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ ను ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రిడ్ నుంచి నీటి సరఫరా, రోజువారి నీటి డిమాండ్ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి శుద్ధి ప్రక్రియలోని



దశలను పరిశీలించారు. వేసవి కాలం ప్రతీ ఇంటికి నల్లానీరు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి శుద్ధి కేంద్రాల నుంచి నీరు సర ఫరా జరిగేలా మిషన్ భగీరథ ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే రెండు నెలలు చాలా కీలకమని నీటి సరఫరా లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకోవాలని అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ ఏఈలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మిషన్ భగీరథ నుంచి నీటి సరఫరా లేని ప్రాంతాలకు స్థానిక వనరులు బావులు, బోర్లు ద్వారా నీళ్లు అందించే చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. వాటర్ ట్యాంక్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి చుట్టూ క్లోరినేషన్ చేయాలని గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న చేతి పంపు, మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలకు మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు నీరు అందించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్, పాల్వంచ మున్సిపల్ ఇంజనీర్లు, పాల్వంచ ఎమ్మార్వో, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ జనజాతర సభ సూపర్ సక్సెస్

- జనజాతర సభకు ప్రజా ప్రభంజనం
- డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ, ఏప్రిల్ 07, ప్రజాజ్యోతి :
హైదరాబాద్ లో జరిగిన తుక్కుగూడ జనజాతర సభ సూపర్ సక్సెస్ అయిందని, జనజాతర సభకు లక్షలాది మందితో ప్రజా ప్రభంజనం సాగిందని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పార్లమెంట్ కు జరగనున్న ఎన్నికల్లో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ



సభలో హాజరైన అనంతరం కొత్వాల జనజాతర సభ విశేషాల గురించి మాట్లాడుతూ.. దేశ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా ఐదు గ్యారంటీలతో మ్యానిఫెస్టోను రూపొందించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని విశ్వసిస్తున్నారని, గత అసెంబ్లీ ఎన్నికలో హామీలిచ్చిన ఆరు గ్యారంటీలలో నాలుగింటిని ఇప్పటికే నెరవేర్చారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని, సభలో ప్రకటించిన ఐదు గ్యారంటీలను కూడా ఏఐసిసి అధినేత రాహుల్ గాంధీ నాయకత్వంలో అమలు చేయడం ఖాయమని కొత్వాల అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు అహర్నిశలూ శ్రమించాలని, రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే కాంగ్రెస్ కార్యకర్తల లక్ష్యంగా ప్రచారం గావించాలని కొత్వాల కోరారు.

## విద్యుత్ షాక్ తో సుతారి కూలీ మృతి

### మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ రాస్తారోకో

మధిర ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి
విద్యుత్ షాక్ తో దినసరి కూలీ మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన



కాకర్ల తిరుపతిరావు(28) అనే వ్యక్తి మధిరలో ఒక అపార్ట్మెంట్ నిర్మాణంలో సుతారి కూలీగా పనిచేస్తున్న సమయంలో ఇసుకను ఎలక్ట్రానిక్ జల్లెడతో జల్లెడపోస్తుండగా పొరపాటున కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు. అతడు నిరుపేద కుటుంబానికి చెందిన వాడు కావడంతో ఆ కుటుంబానికి న్యాయం చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రాంతంలో కుటుంబ సభ్యులు మృతదేహంతో నడిరోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో సమాచారం అందుకున్న పోలీసులు మాతృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది..

# సింఎంఓఏఐ నూతన కమిటీ సభ్యుల ఏకగ్రీవ తీర్మానం

మణుగూరు, ఏప్రిల్ 07, ప్రజాజ్యోతి
కోల్ మైన్స్ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సి ఎం ఓ ఏ ఐ) సింగరేణి శాఖ ప్రథమ సమావేశం ఆదివారం నాడు మణుగూరు ఇల్లందు క్లబ్ లో అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. అధ్యక్ష ఉపన్యాసంతో ప్రథమ సమావేశం ప్రారంభమైంది, సింగరేణిలోని అన్ని ఏరియాలకు చెందిన సిఎంఓఏఐ నూతన కమిటీ సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు. గడిచిన సంవత్సరం సింగరేణి సంస్థకు నిర్దేశించిన 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించటం పట్ల అధికారులు హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి సిఎండి ఎన్ బలరాం (ఐఆర్ఎస్) డైరెక్టర్లు డి సత్యనారాయణ రావు, ఎన్ వి కే శ్రీనివాస్, జి వెంకటేశ్వర్ రెడ్డి కోల్ మూమెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అల్విన్ ఈ సందర్భంగా సమావేశంలో మరొకసారి అభినందనలు తెలియజేస్తూ ఉత్పత్తి లక్ష్యాల సాధనలో వారి కృషిని కొని యాడారు. సమిష్టి కృషిలో భాగస్వాములైన సింగరేణి ఉ ద్యోగులు అందర్నీ, కార్మిక సంఘాల నాయకులను సమావేశంలో అధికారులు అభినందించారు. ఇదే స్ఫూర్తితో 2024-25 వార్షిక ఉత్పత్తి లక్ష్యసాధన 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనలో కూడా సమిష్టి కృషితో రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రతి ఒక్కరు పాటుపడాలని వారు సమావేశంలో ఆకాంక్షించారు, ఉత్పత్తి లక్ష్యసాధనలో అధికారుల పాత్ర కూడా గణనీయమైనదని వారు ప్రశంసించారు.



అదేవిధంగా సింగరేణిలో అధికారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు, అధికారుల పదోన్నతుల భర్తీ చేసే విషయంలో జాప్యం, పే ఎనామలి, చిన్న సంఘటనలకు కూడా అధికారులకు ఛార్జిషీట్లు ఇస్తున్న అంశం అధికారుల మానసిక ఒత్తిళ్లు, పని భారం, వీటితోపాటు పలు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో నిశితంగా చర్చించారు, ఈ సమావేశానికి విశిష్ట అతిథిగా పాల్గొన్న ఏరియా జిఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను సముచిత బాటలో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తే తప్పకుండా పరిష్కారం అవుతాయని యాజమాన్యం కూడా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉ ందని తెలిపారు. ఇటీవలనే సిఎంఓఏఐ సింగరేణి విభాగం ఎన్నికలు జరగటం ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ ఎన్నికల్లో మణుగూరు ఏరియా పీకేఓసి ప్రాజెక్ట్ అధికారి తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ అధ్యక్షులుగా ఎంపిక కావటం ఎంపికైన నూతన కమిటీ ఇటీవల 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉ త్పత్తి లక్ష్యాలు సాధించిన సందర్భంగా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం (ఐఆర్ఎస్)ని కలిసి అభినందించడం అదే జోష్ తో మణుగూరులో ప్రథమ సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో సి ఎం ఓ ఏ ఐ ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహులు , ఉపాధ్యక్షులు పానుగోటి శ్రీనివాస్, రాజీవ్ కుమార్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ కిరణ్ రాజ్, సిహెచ్ రాజగోపాల్, కోశాధికారులు విజయగిరి నరేష్, బి రాజగోపాల్ ,ఏరియా అధ్యక్షులు కోడి కృష్ణమూర్తి సభ్యులు సీనియర్ పిఓ ఎండి మదార్ సాహెబ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్య కళ్యాణం పచ్చ తోరణంగా కల్పవృక్ష నారసింహుని సన్నిధి

భద్రాచలం, ఏప్రిల్ 7, ప్రజాజ్యోతి
భద్రాచలం : కల్పవృక్ష నరసింహుని దివ్య సన్నిధి ప్రతి నిత్యం భక్తులు రాకతో జనసంద్రాన్ని తలపిస్తున్నది. ఇక్కడ కొలువైన కల్పవృక్ష నారసింహుడు కోరిన కోర్కెలు తీరుస్తున్నాడని, ఇక్కడ ముడుపులు కడితే కోరిన కోరికలు తీరడం తో ప్రతి నిత్యం సుదూర ప్రాంతాల నుంచి సామాన్య ప్రజానీకంతో పాటు విఐపిలు సైతం స్వామివారిని దర్శించి తరిస్తున్నారు. డీటిఓ కిషన్ రావు కుటుంబం తో పాటు ఆరవ బెటాలియన్ కమాండెంట్ అంజయ్య కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేయడం జరిగినదని ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నిత్యం భద్రాచలం వచ్చే భక్తులు రామ దర్శనం తో పాటు కల్పవృక్ష నారసింహ స్వామి వారిని దర్శిస్తూ తరిస్తున్నారని, ఇక్కడ కొలువైన స్వామిని సాక్షాత్తు లక్ష్మీనారసింహుడే ప్రసాదించాడని అన్నారు. అంతేకాకుండా ఇక్కడ స్వామి వారి దర్శనం చాలా ఆనందంగా ఉన్నదని, ఒకేసారి గోమాతను గోవిందున్ని దర్శనం చేసుకునే అదృష్టం మాకు దక్కిందని కలియుగంలో కోరి కొలిస్తే కోర్కెలు తీర్చే భగవంతుడు కల్పవృక్ష నారసింహుడు అని విని స్వామి వారి దర్శనం కొరకు వచ్చామని డీటిఓ కిషన్ రావు అన్నారు. ఈ కార్యక్రమం లో ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి, డీటిఓ కిషన్ రావు, కమాండెంట్ అంజయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ మ్యానిఫెస్టో విడుదల చేయడం ప్రజల పట్ల వున్న చిత్తశుద్ధికి నిదర్శనం..

### డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య.

దుమ్ముగూడెం, ఏప్రిల్ 7, ప్రజాజ్యోతి
దుమ్ముగూడెం మండల కేంద్రంలోని లక్ష్మీ నగరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు వీరమాచినేని వినీల్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పొదెం వీరయ్య పాల్గొన్నారు. తెలంగాణ ప్రకటించిన మ్యానిఫెస్టోలో ప్రజలకు



పంచ వాగ్దానాలతో పాటుగా ఆంధ్రాలో కలిసిన ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలుపుతామని మ్యానిఫెస్టోలో ప్రత్యేక అంశాలుగా చేర్చామని అన్నారు. గత పది సంవత్సరాలుగా భద్రాచలం నియోజకవర్గాన్ని, అభివృద్ధిని బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ఐదు గ్రామ పంచాయతీల కోసం నేను ఎమ్మెల్యేగా వున్న సమయంలోసందర్భం వచ్చిన ప్రతి సారి అసెంబ్లీలో మాట్లాడనని పొదెం వీరయ్య అన్నారు. సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తారని అన్నారు. తెలంగాణ ఇస్తామని చెప్పి ఇచ్చారు. అదే విధంగా రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల మాదిరిగానే, జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఐదు హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేసి తీరుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఐదు గ్రామ పంచాయతీలు తెలంగాణలో కలుస్తాయని అన్నారు. భద్రాచలంలోని కరకట్ట పనులు మరియు రెండవ వంతెన నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించడం జరుగుతుందని , త్వరలోనే వాటి నిర్మాణం పూర్తవుతుందని, ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే జరుగుతున్నాయని, రామాలయం అభివృద్ధికి కూడా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు రెడీ అవుతున్నాయని త్వరలోనే అభివృద్ధి పనులు మొదలుపెట్టి అభివృద్ధి చేస్తామని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు దుర్గాప్రసాద్ నల్లపు, %ాజ ఎవశ్రీశ్రీ% జిల్లా చైర్మన్ చింతిరాల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రౌతు నరసింహారావు, మాజీ రైతుభందు మండల అధ్యక్షులు శోభనబాబు, శీరపు అప్పల రెడ్డి, నటరాజ స్వామి, పిలక వెంకటరమణ రెడ్డి కనుబుద్ది దేవా మద్ది రామి రెడ్డి, వేమన రెడ్డి, గంగోలు మాజీ సర్పంచ్ మడకం చంద్రశేఖర్, సీనియర్ నాయకులు పూజారి సూర్య చంద్రరావు, ప్రవీణ్, బత్తుల రమేష్, కూసిన రవి తదితరులు పాల్గొన్నారు.

## మార్పు స్వచ్ఛంద సంస్థ రక్తదానం శిబిరం విజయవంతం

### రక్తదానం శిబిరాన్ని ప్రారంభించిన చిన్నారి పాపగంటి అక్షర.

వైరా, ఏప్రిల్ 07 ( ప్రజా జ్యోతి ):
ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మార్పు స్వచ్ఛంద



సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం ఆదివారం స్థానిక కామిశెట్టి కళ్యాణ మండపం నందు రక్తదానం శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మధు విద్యాలయం విద్యార్థిని పాపగంటి అక్షర రిబ్బన్ కట్ చేసి రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. పలు ప్రాంతాల యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. మహిళలు కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేయడం విశేషం. ఒక మహిళలతో సహా మొత్తం 30 మంది రక్త దానం చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ రక్త దానం ప్రాణ దానంతో సమానమని, తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని అన్నారు. ఎండాకాలం సీజన్ లో తలసేమియా చిన్నారులు రక్తం లభించక చాలా యిబ్బంది పడుతున్నారని, యువత సామాజిక బాధ్యతతో విరివిగా రక్త దానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు




స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్ రావు, జి.వి.రామన్, మాదినేని నాగరాణి, కంచర్ల వీణా కుమారి, పులి కృష్ణార్జునరావు, ఆదూరి ప్రేమ్ కుమార్, సూతకాని ప్రేమ్ చంద్, పాపగంటి శృతి, పాపగంటి వేంకటేష్, ముగ్గ సందీప్, ఈలప్రోలు ప్రశాంత్, దోబ్బల సురేష్, సురభి వాసు, దేవరకొండ రఘురామ్, కమల్, అయ్యప్ప, మాగంటి సునీల్, వెల్పుల మారుతిరావు, శివకోటి విశ్వాస్ తదితరులు పాల్గొన్నారు.

## అరుణోదయ మెరిట్ స్కూల్ లో ఘనంగా ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్

పెనుబల్లి, ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):
పెనుబల్లి మండలం లోని విద్యాసంస్థలలో అగ్రస్థానంలో నిలిచిన అరుణోదయ మెరిట్ స్కూల్ నందు ఆదివారం ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్ ను కరస్పాండెంట్లు శ్రీను, శంకర్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన నృత్యాలు అందరినీ అలరించాయి. పాఠశాల ప్రిన్సిపాల్ వి.వి.వి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కరస్పాండెంట్ శంకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తనకంటూ







ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేసినట్లయితే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని ప్రతి ఒక్కరూ ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని వారి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి వారి కళ్ళను ఆనందభాష్పాలతో నింపాలని అన్నారు. అనంతరం కరస్పాండెట్ శ్రీను మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నిర్దేశిత ప్రణాళికలను అనుసరించాలని అన్నారు. పది ఫలితాలు విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయనీ, విద్యార్థి సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. గత సంవత్సరం 10 వ తరగతిలో 10కి 10 శాతం మార్కులు సాధించిన విధ్యారులను అభినందించి వారి తల్లదండ్రులను ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సంయుక్తంగా మాట్లాడుతూ లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమనీ, ఇష్టపడి చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మరియు గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, కరస్పాండెంట్ శ్రీను, శంకర్, ప్రిన్సిపల్ వి.వి.వి ప్రసాద్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి మత్తులో ప్రవేట్ ఆసుపత్రిపై యువకుల దాడి

### స్థానికుల రంగప్రవేశంతో యువకులు పరారు

బోనకల్, ఏప్రిల్ 07, ప్రజా జ్యోతి:
గంజాయి మత్తులో ఓ ప్రవేట్ ఆసుపత్రిపై యాజమాన్యం, సిబ్బందిపై దాడి చేసి ఆరుగురు యువకులు పరారైన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ప్రశాంత్ అనే యువకుడిని తలకు స్వల్ప గాయమై మండల కేంద్రంలోని మేఘ శ్రీ హాస్పటల్కు ప్రథమ చికిత్సకు తీసుకువచ్చారు. మేఘ శ్రీ హాస్పటల్ జనరల్ వైద్యులు పరిశీలించి గాయమైన చోట కుట్లు వేయాల్సి ఉంటుందని, అనంతరం సిటి స్కాన్ చేపించాలని వైద్యులు సూచించారు. అప్పటికే మత్తులో ఉన్న యువకులు పౌరుష పదజాలంతో కట్టు మాత్రమే కట్టాలని కోరారు. సిబ్బంది అంగీకరించి గాయాన్ని శుభ్రపరిచి కట్టు కట్టడానికి ప్రయత్నిస్తుంటే ఒక్కసారిగా సిబ్బంది తోసి సరిగ్గా కట్టుకట్టడం లేదని, దుర్భాషలాడారు. దీంతో వైద్యులు, సిబ్బంది వైద్యం చేయబోమని మీకు నచ్చిన ఆసుపత్రి వెళ్లాలని సూచించారు. దీంతో కోప్రోదిక్తులై గంజాయి మత్తులో ఉన్న యువకులు ఆసుపత్రిలోని వస్తువులను ధ్వంసం చేశారు. స్టాఫ్ నర్సులు, సిబ్బంది ఫోన్ ద్వారా వీడియో, ఫోటోస్ ని తీయడానికి ప్రయత్నిస్తుంటే ఫోన్ లాక్కొని దాడి చేసి, దుర్భాషలాడి, ఎప్పటికైనా మిమ్మల్లి చంపుతామని పారిపోవడానికి ప్రయత్నించారు. మరొక ఫోన్ ద్వారా పోటోలను తీస్తుంటే సిబ్బందిపై దాడిచేస్తు చేసి మెలవేసి రోడ్డుపై లాక్కెళ్లి ఫోన్ను లాక్కొవడానికి ప్రయత్నించారు. ఇంతలో చుట్టుపక్కల నుండి వస్తున్న జనాన్ని చూసి ద్విచక్రవాహనాలపై పారిపోయారు. గతంలో మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో గంజాయి మత్తులో రాజకీయ నాయకులపై, పాత్రికేయులపై వాగ్వాదానికి దిగిన సంఘటన మరువకముందే మరొక సంఘటన జరగడం బాధకరమని, యువత గంజాయి మత్తులో సహనాన్ని కోల్పోయి దాడులకు దిగడం అమానుషమని, ఇప్పటికైనా జిల్లా అధికారులు గంజాయి బానిసై దాడులకు దిగేవారిని గుర్తించి కట్టిన చర్యలు తీసుకోవాలని మండలవాసులు కోరుతున్నారు.



## రాజస్థాన్‌లో కాంగ్రెస్‌కి భారీ షాక్.. సోనియా గాంధీ, ఖర్గే సభ మరుసటి రోజే బీజేపీలోకి వలసలు

గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్‌కి ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. తాజాగా రాజస్థాన్ రాష్ట్రంలో కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి వలసలు పెరిగాయి. సోనియాగాంధీ, ప్రియాంకాగాంధీ, మల్లికార్జున ఖర్గే బహిరంగ సభ జరిగిన మరుసటి రోజే పలువురు కీలక నేతలు కాషాయ కండువా కప్పుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గంగాజల్ మీల్, పీసీసీ ఉపాధ్యక్షుడు సుశీల్ శర్మ సహా పలువురు నేతలు పార్టీని వీడి ఆదివారం బీజేపీలో చేరారు. సూరత్ గఢ్ నంచి కాంగ్రెస్ తరుపున అసెంబ్లీకి పోటీ చేసిన హనుమాన్ మీల్, మాజీ పీసీసీ ఉ



పాధ్యక్షుడు అశోక్ అవస్తీలు బీజేపీ నాయకులు ఓంకార్ సింగ్ లఖావత్, నారాయణ్ పంచరియా మరియు అరుణ్ చతుర్వేది సమక్షంలో బిజెపిలో చేరారు. వర్గపోరు కారణంగా అంకితభావంతో పనిచేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తల్లో నిరాశ నెలకొందని సుశీల్ శర్మ ఆరోపించారు. ఏళ్ల తరబడి కాంగ్రెస్ కోసం పనిచేశానని, అయితే ఇప్పుడు ఆ పార్టీ కార్యకర్తల మాట వినేవారు లేరన్నారు. అయోధ్య రామమందిర విషయంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరి కారణంగా సనాతన ధర్మాన్ని విశ్వసించే తనలాంటి కార్యకర్తలు నిరాశకు గురయ్యారని చెప్పారు. ప్రధాని మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా తన సత్తా నిరూపించుకుందని, దీని ప్రభావంతో జాతీయవాద ఆలోచనతో కాంగ్రెస్‌ని వీడి బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల టికెట్ల విషయంలో పీసీసీ చీఫ్ గోవింద్ సింగ్ దోతస్రా, మాజీ చీఫ్ మినిస్టర్ అశోక్ గెహ్లోట్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే మీల్ ఆరోపించారు. దీనిపై రాష్ట్ర కాంగ్రెస్ ఇంఛార్జ్ సుఖ్‌జీందర్ సింగ్ రంధావాకు ఫిర్యాదు చేసినా కూడా వినలేదని చెప్పారు. జైపూర్‌లోని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో పాటు, రిటైర్డ్ అధికారులతో సహా వివిధ రంగాలకు చెందిన పలువురు వ్యక్తులు బీజేపీలో చేరారు. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు దేశవ్యాప్తంగా 7 విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. రాజస్థాన్‌లోని లోక్‌సభ స్థానాలకు ఏప్రిల్ 19,26 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

## వచ్చే వారం బ్యాంకులు 3 రోజులు మాత్రమే ఓపెన్

మీరు వచ్చే వారం బ్యాంక్‌లో ఏదైనా పని చేయబోతున్నట్లయితే తేదీని తనిఖీ చేసిన తర్వాత మాత్రమే ఇంటి నుండి బయలుదేరడం మంచిది. ఎందుకంటే దేశంలోని చాలా ప్రాంతాలలో వచ్చే వారం బ్యాంకులు 3 రోజులు మాత్రమే తెరిచి ఉంటాయి. ఇంటి నుంచి బ్యాంకుకు వెళ్లి పని పూర్తి చేసుకోవడం, ఎండవేడిమిలో ఇబ్బంది పడి తిరిగి రావాల్సి రావడం జరుగకుండా ముందస్తుగా బ్యాంకు పని వేళలు గమనిస్తే మంచిది. పండుగలు, రెండవ, నాల్గవ శనివారాలు, ఆదివారాలతో సహా ఏప్రిల్ నెలలో మొత్తం 14 రోజుల బ్యాంకు సెలవులు ఉన్నాయి. బ్యాంకులు వచ్చే వారం 3 రోజులు మాత్రమే తెరిచి ఉంటాయి. ఎందుకంటే వచ్చే వారం దేశంలోని చాలా ప్రాంతాలలో హిందూ నూతన సంవత్సరాన్ని స్వాగతించనున్నారు.

వచ్చే వారం దేశంలో నవరాత్రులు ప్రారంభం కానుండగా, గుడి పడ్వా, విక్రమ




సంవత్ లేదా ఉగాది పండుగను జరుపుకోనున్నారు. దీంతో దేశంలోని పలు రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవులు ఉండనున్నాయి. ఈ పండుగను దేశవ్యాప్తంగా 9 ఏప్రిల్ 2024న అంటే మంగళవారం జరుపుకుంటారు.

ఈ రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవులు ఉంటాయి

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) బ్యాంక్ సెలవుల జాబితా ప్రకారం.. ఏప్రిల్ 9న కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, హైదరాబాద్-ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్-తెలంగాణ, మణిపూర్, గోవా, జమ్మూ మరియు శ్రీనగర్‌లలో బ్యాంకులు మూసి ఉంటాయి. ఇది కాకుండా ఏప్రిల్ 11న ఈద్-ఉల్-ఫితర్, ఏప్రిల్ 13న రెండవ శనివారం కారణంగా బ్యాంకులకు సెలవు ఉంటుంది.

ఏప్రిల్‌లో బ్యాంకులకు ఎన్ని రోజులు సెలవులు

ఇది కాకుండా హిమాచల్ డే కారణంగా దేశంలోని గౌహతి, సిమ్లా బ్యాంకులు 15 ఏప్రిల్ 2024న మూసి ఉంటాయి. రామ నవమి 17 ఏప్రిల్ 2024. రామ నవమి సందర్భంగా అహ్మదాబాద్, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్, డెహ్రాడూన్, గ్యాంగ్‌టక్, హైదరాబాద్, జైపూర్, కాన్పూర్, లక్నో, పాట్నా, రాంచీ, సిమ్లా, ముంబై, నాగ్‌పూర్‌లలో బ్యాంకులు సెలవు. గరియా పూజ సందర్భంగా 20 ఏప్రిల్ 2024న అగర్తలాలో బ్యాంకులు మూసి ఉంటాయి. శని, ఆదివారాలు కూడా సెలవులు ఉన్నాయి.

ఏప్రిల్‌లో 14 రోజుల పాటు బ్యాంకులు మూసివేయబడినప్పటికీ, కస్టమర్‌లు ఇప్పటికీ ఈ సదుపాయాన్ని పొందుతున్నారు. కస్టమర్లు మొబైల్ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా బ్యాంకింగ్ సేవలను ఉపయోగించవచ్చు. మీరు నగదు విత్‌డ్రా చేసుకోవడానికి %యూపీ%ని ఉపయోగించవచ్చు. ఇది కాకుండా, వినియోగదారులు క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్ ద్వారా సులభంగా చెల్లింపు చేయవచ్చు. అయితే ఏప్రిల్‌లో ఉండే బ్యాంకు సెలవులు అన్ని రాష్ట్రాలకు వర్తించవని గుర్తించుకోండి. ఆయా రాష్ట్రాల పండగలు, ఇతర కార్యక్రమాలను బట్టి సెలవులు ఉంటాయి.

## కాంగ్రెస్ కండువా కప్పుకున్న తెల్లం వెంకటరావు

మొదటిపేజీ తరువాయి..

చేరతారని ప్రచారం జరిగినా.. అప్పట్లో తెల్లం వెంకటరావు ఆ ప్రచారాన్ని ఖండించారు. ఆ తర్వాత కొద్ది రోజులకు కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్ ను కలిశారు. భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్లు పథకం ప్రారంభోత్సవం, అదే రోజు మణుగూరు కాంగ్రెస్ బహిరంగ సభలో తెల్లం వెంకటరావు పాల్గొనడంతో ఆయన కాంగ్రెస్ లో చేరడం ఖాయమని అంతా అనుకున్నారు. బిఆర్ఎస్ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ కాంగ్రెస్ సమావేశాలు, సభలకు హాజరవుతూ వచ్చారు. అయితే ఆదివారం సీఎం రేవంత్ సమక్షంలో మంత్రి పొంగులేటి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసింది కాంగ్రెస్. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుకున్నది సాధించారు అని జిల్లాలో చర్చ జరుగుతోంది. ఎన్నికల ముందు ఖమ్మం జిల్లాలో పాలిటిక్స్ కాక రేపాయి. రాష్ట్రంలోనే అధికార బిఆర్ఎస్ లో ఉంటూ తిరుగుబాటు బావుటా ఎగురవేసి.. కేసిఆర్ తోపాటు ఇతర నేతలపై విమర్శలు సంధించారు పొంగులేటి. జిల్లా వ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళనాలు పెడుతూ కాక పుట్టించారు. తనకు బిఆర్ఎస్ చేసిన అవమానం, ఇబ్బందులు ప్రజల దృష్టికి తీసుకువెళ్ళారు. బిఆర్ఎస్ ప్రభుత్వంను ఓడించి.. కెసిఆర్ ను గద్దె దించడమే తన లక్ష్యం అని గట్టిగా సవాల్ చేశారు. క్రమ క్రమంగా రాష్ట్రంలో ఇతర అసంతృప్త నేతల్ని కలుపు కొని కొత్త పార్టీ పెట్టాలనే ఆలోచన చేశారు. జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ లు తమ పార్టీలో చేరాలని ఆహ్వానం పలికారు. చివరకు తన అభిమానులు, కార్యకర్తల



అభిప్రాయం మేరకు ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహించి రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు పొంగులేటి. ఆ తర్వాత మరి కొందరు నేతలను కాంగ్రెస్ లోకి తీసుకు వచ్చి.. కాంగ్రెస్ విజయంలో కీలకపాత్ర పోషించారు. ఖమ్మం జిల్లాలోనూ కాంగ్రెస్ కు ఊపు తీసుకు వచ్చి భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి.. పకడ్బందీ వ్యూహం, ప్రణాళికతో జిల్లాలో కాంగ్రెస్ కు తిరుగులేని విజయానికి అందించారు. ఒక విధంగా గెలిచిన ఎమ్మెల్యేలకు వేలల్లో మెజారిటీ వచ్చింది. రాష్ట్రంలో అధికారంలోకి రావడంలో ఖమ్మం జిల్లా క్రియాశీల పాత్ర పోషించింది. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం, రెవిన్యూ మంత్రిగా పొంగులేటి, వ్యవసాయ శాఖ మంత్రిగా తుమ్మలకు పదవులు ఇచ్చి జిల్లాకు సముచిత ప్రాధాన్యత కల్పించారు.

బిఆర్ఎస్ ఓటమి తర్వాత ఖమ్మం జిల్లాలో ఆ పార్టీ నేతలు,కేడర్ డీలా పడ్డారు. ఓటమి తరవాత మాజీలు ఒకరిద్దరు మినహా మిగిలిన నేతలు మొహం చాటేశారు. పార్టీ తరపున ఏదైనా కార్యక్రమాలు ఇచ్చినా చేసే వారు కరువయ్యారు. పట్టుమని పదిమందితో కూడా నిరసన కార్యక్రమాలు చేయలేని స్థితిలో పడ్డారు. కేడర్ కు ధైర్యం చెప్పి.. అండగా ఉండే నేతలే లేరు. ఉన్న నేతల్లో కొందరు పార్టీ మారతారనే ప్రచారం విస్తృతంగా జరుగుతోంది. ఉన్న ఒక్క ఎమ్మెల్యే జంప్ అయ్యారు. రానున్న రోజుల్లో ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పరిస్థితి ఏంటనే చర్చ నడుస్తోంది. కేవలం వంద రోజుల్లోనే ఇలా అయ్యింది ఏంటని.. అధికారంలో ఉన్నపుడు కేడర్ ను పట్టించుకోలేదని.. ఈ పరిస్థితికి నేతలే కారణం అని బిఆర్ఎస్ కార్యకర్తలు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద నేటితో ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ ను ఖాళీ చేసి తన శపథం నెగ్గించుకున్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

## మైనర్‌పై అత్యాచారం.. అవమానం తట్టుకోలేక బాలిక ఆత్మహత్య

సమాజంలో రోజురోజుకూ మహిళలపై ఆకృత్యాలు పెరిగిపోతున్నాయి. చిన్నాపెద్దా అన్న తేడా లేదు.. ఆడపిల్ల అయితే చాలనుకుని మృగాళ్లలా మీద పడిపోతున్నారు కొందరు.

వావి వరసలు మరచి అత్యాచారాలకు తెగబడుతున్న వారు మరికొందరు. తమ కామ వాంఛతో ఎన్నో కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తున్నారు. ఆడవారు అర్ధరాత్రే కాదు.. పట్టపగలు ఒంటరిగా బయటకు రావాలన్నా జంకే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ఎన్ని కఠిన చట్టాలు తెచ్చినా.. ఎంత కఠినంగా శిక్షించినా.. కీచకుల ఆగడాలు మాత్రం ఆగడం లేదు. తాజాగా చిత్తూరు జిల్లా కమతంపల్లిలో ఓ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఘటన వెలుగోలోకి వచ్చింది. చిత్తూరు జిల్లా కమతంపల్లిలో దారుణం జరిగింది. పుంగనూరు మండలం కమతంపల్లిలో మైనర్ బాలికపై బలవంతంగా అత్యాచారానికి పాల్పడ్డాడు గణేష్ అనే ఓ కామాంధుడు. ఈ క్రమంలో అవమానం తట్టుకోలేక మైనర్ బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. బాలిక ఆత్మహత్య గురించి తెలుసుకున్న నిందితుడు ఊరి నుంచి పరారయ్యాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. నిందితుడు గణేష్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. నిందితుడిపై బాలిక బంధువులతో పాటు గ్రామస్థులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అతడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

## కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా నివేదిత

మొదటిపేజీ తరువాయి..

మే 13న ఈ అసెంబ్లీ స్థానంలో కూడా ఉప ఎన్నిక నిర్వహిస్తారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరిని పెట్టాలా అనే అంశంపై బీఆర్ఎస్ కసరత్తు కంప్లీట్ చేసింది. కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి విషయంలో, పార్టీ నేతలతో కలిసి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎక్సర్‌సైజ్ చేశారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో జరిగిన ఈ భేటీకి కేటీఆర్, హరీష్‌రావు కూడా హాజరయ్యారు. దివంగత లాస్య నందిత కుటుంబ సభ్యులతో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని గులాబీ పార్టీ ముఖ్య నేతలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ %దీ=ూ% అభ్యర్థిగా నివేదిత పేరు ఖరారు చేశారు. రెండు మూడు రోజుల్లో ఈ విషయాన్ని కేసీఆర్ అధికారికంగా ప్రకటించనున్నారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు నివేదిత. కారు యాక్సిడెంట్‌లో మరణించిన లాస్య నందితకు నివేదిత సోదరి అవుతారు. ఇక ఇప్పటికే కంటోన్మెంట్ నుంచి తమ అభ్యర్థిగా శ్రీ గణేష్ పేరును అధికారికంగా ప్రకటించింది కాంగ్రెస్. మరోవైపు కంటోన్మెంట్ కేండిడేట్‌పై బీజేపీ ఇంకా ఎటూ తేల్చలేదు. కమలం పార్టీ అభ్యర్థి ఎప్పుడు ఖరారవుతారా అని ఆ పార్టీ శ్రేణులు ఎదురు చూస్తున్నాయి.

ల అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లోనైనా సత్తా చాటాలని భావిస్తోంది. కనీసం సగానికిపై పైగా సీట్లు దక్కించుకోవాలని తీవ్ర కసరత్తులు చేస్తోంది. అయితే సిట్టింగ్ ఎంపీలు చేజారినా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో కీలక పార్లమెంట్ స్థానాలతో పాటు కంటోన్మెంట్ స్థానాన్ని తమ ఖాతాలో వేసుకొని ఫిక్స్ అయ్యింది బీఆర్ఎస్.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చివ్వెంల ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి): చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరి గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-2008 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థిని,విద్యార్థులు ఆదివారం తిరుమలగిరి గ్రామం జిల్లా ప్రజా పరిషత్ స్కూల్ నందు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువా,పూల బొకేతో ఘనంగా సన్మానించారు. 16 సంవత్సరముల తర్వాత కలిసిన సందర్భంగా చిన్ననాటి మిత్రులు ఆత్మీయ పలకరింపులు ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. ఒకే చోట చదువుకున్న చిన్ననాటి స్నేహితులందరూ పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా మరికొంత మంది వ్యాపారం ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. మొదటగా గురువులు మాట్లాడుతూ అప్పుడు వాళ్లు నేర్పిన విద్యాబుద్ధులతో నేడు సమాజంలో ఎలా ఉండాలి అని తమ పిల్లలకు చెప్పిన వి ధ ం గా వ ీ తెలియజేశారు. మనం ఏ వృత్తిలో ఉన్నామన్నది కాదు నీతి నిజా యితీగా ఏ పని చేసుకున్న అందులో సంతోషంగా ఉండాలి చదివినా అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు రావు. ఒకరిని చూసి ఈర్ష పడటం గానీ కుంగిపోవటం కానీ లేకుండా బ్రతకడమే అసలైన జీవితం అని గురువులు తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు మాట్లాడుతూ తమ చిన్ననాటి జ్ఞాపకాల ను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో 2008





సంవత్సరం హెడ్మాస్టర్ గాలి మురళి,యర్రం శెట్టి రాంబాబు, ఎ.రేణుక,వల్లభట్ల దయానంద్, రమేష్ బాబు,ఎండి. అజిముద్దిన్,పిటి కృష్ణారెడ్డి, పూర్వ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతీ మాట నిలబెట్టుకుంటాం..

మొదటిపేజీ తరువాయి..

2018 ఎన్నికలు జరిగిన తరువాత రెండు నెలల తరువాత పాలన మొదలు పెట్టారన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో పథకాలను భారం మోపారని మంత్రి తెలిపారు. ఇదిలా ఉంటే.. పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టాక ఐదేళ్లు పాలన గడిచిన తరవాత ఇవ్వకపోతే అడగండని అన్నారు. బీఆర్ఎస్ పెద్దలు రైతులను లూటీ చేసారని మంత్రి ఆరోపించారు. పైగా ఇప్పుడు రైతుల కోసం అంటూ ధర్నాలు చేస్తున్నారు.. అలాంటి వారికి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. నీటి లభ్యత విషయంలో అక్టోబర్ మాసంలో తక్కువగా ఉందని



ప్రారంభించి పాలన మొదలు పెట్టామని చెప్పారు. గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను దారిలో పెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 2 వందల యూనిట్ల ఫ్రీ కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు.

ఇవి బీఆర్ఎస్ పార్టీ వాళ్లు సైతం పొందుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇవ్వన్నీ ఇస్తున్నాం అంటే ఓట్లు తమకే వేయాలన్నారు. మరోవైపు.. కేసీఆర్ ఆర్థిక వ్యవస్థను ఆగం చేసారని దుయ్యబట్టారు. 7 లక్షల కోట్ల అప్పుల వాళ్ల పత్రికలే రాసుకున్నారు.. ఇప్పుడేమో కాంగ్రెస్ వల్ల కరువు అంటున్నారన్నారు. తాము అధికారంలోకి వస్తే కరువు వచ్చింది అంటున్నారు.. కాళేశ్వరం వాళ్లు కట్టి కుంగిపోతే తాము ఏం చేయడం లేదని ఆరోపిస్తున్నారని మంత్రి తెలిపారు. కాళేశ్వరం నుంచి నీళ్ళు వదిలి పెట్టి మేము వదిలి పెట్టాం అని అబద్ధాలు చెప్పుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ బీఆర్ఎస్ ఒక్క సీటు గెలువదు.. కాబట్టి అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.

## దేశవ్యాప్తంగా అధికారులు తనిఖీలు ముమ్మరం

ఎన్నికలు సమయం సమీపిస్తుండటంతో దేశవ్యాప్తంగా అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. ప్రతిరోజూ ఎక్కడో అక్కడ నగదు పట్టుబడుతూనే ఉంది. కట్టలు కట్టలు క్యాష్ పలు వాహనాల్లో తరలిపోతోంది. ఓటర్లకు పంపిణీ చేసేందుకు తమదైనశైలిలో నగదును తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో చెన్నైలో భారీగా నగదు



పట్టుబడుతోంది. శనివారం హొసూరులో రూ.20 కోట్ల విలువైన 30 కేజీల బంగారాన్ని పట్టుకున్నారు పోలీసులు. తాజాగా తిరునల్వేలిలో రూ.4 కోట్ల నగదును పట్టుకున్నారు. పెద్దమొత్తంలో నగదు తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో తాంబరం రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేపట్టిన పోలీసులు భారీగా నగదును గుర్తించారు. తిరునల్వేలి బీజేపీ ఎమ్మెల్యే, ప్రస్తుత లోక్‌సభ అభ్యర్థి నయనార్ నాగేంద్రన్‌కి చెందినదిగా గుర్తించారు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. నగదుకు సంబంధించి ఆరాతీయగా ఎన్నికల్లో నగదు పంపిణి కి తీసుకురమ్మని చెప్పినట్టుగా పోలీసుల విచారణలో తేలింది.

## అనపర్తి నియోజకవర్గంలో టికెట్ల పంచాయితీ


అనపర్తి నియోజకవర్గంలో బీజేపీకి కేటాయించిన టికెట్ టీడీపీకి చెందిన నల్లమిల్లికి దక్కబోతోందని ప్రచారం జరుగుతోంది. ఈ తరుణంలో బీజేపీ అభ్యర్థి, మాజీ సైనికుడు శివకృష్ణంరాజుకు కేటాయించిన టికెట్ మార్చాల్సిన అవసరమేంటనే టాక్ పార్టీ వర్గాల్లో నడుస్తోంది.

ఓ పక్క బీజేపీ కేంద్ర నాయకత్వం ఓ మాజీ సైనికుడికి టికెట్ కేటాయించి తన దేశభక్తిని చాటుకుంటే ఏపీ బీజేపీ నాయకత్వం మాత్రం రాజీపడుతోందనే చర్చ జరుగుతోంది.

తూర్పుగోదావరి జిల్లాలోని అనపర్తి అసెంబ్లీ సీటుపై మరో జగడం మొదలైంది. బీజేపీ అభ్యర్థి, మాజీ సైనికుడు శివకృష్ణంరాజుకు ఇప్పటికే టికెట్ కేటాయించినా టీడీపీ మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి ఇవ్వబోతున్నారని ప్రచారం జరుగుతోంది. అనపర్తి నుంచి టీడీపీ పోటీ చేస్తే రాజమండ్రి పార్లమెంట్ స్థానంలో బీజేపీ గెలుపు సులభతరం అవుతుందనే టాక్ కొంతకాలంగా వినిపిస్తోంది. దీంతో రాజమండ్రి లోక్‌సభ నియోజకవర్గం నుంచి బరిలో ఉన్న ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి పునరాలోచనలో పడ్డారు. టీడీపీ నుంచి అనపర్తి టికెట్ ఆశిస్తోన్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రాజమండ్రిలో ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరితో సమావేశమై చర్చలు జరిపారు. టికెట్‌పై త్వరలోనే పూర్తి స్పష్టత వస్తుందన్నారాయన. క్లారిటీ వచ్చేవరకు నియోజకవర్గంలో పర్యటిస్తానన్నారు నల్లమిల్లి. తాను ఇతర పార్టీలోకి వెళ్లే ప్రసక్తేలేదన్నారు. తాను చేపట్టిన న్యాయం కోసం కార్యక్రమానికి ప్రజల నుంచి సానుకూలమైన స్పందన వచ్చాయన్నారు. కార్యకర్తల నిర్ణయం మేరకే భవిష్యత్ కార్యాచరణ ఉంటుందన్నారు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.

మరోవైపు ఓ మాజీ సైనికుడైన శివకృష్ణంరాజుకు ప్రత్యక్ష రాజకీయాల్లో స్థానం కల్పించి, అనపర్తి ఎమ్మెల్యే టికెట్ ని కేటాయించడం ద్వారా చిత్తశుద్ధిని చాటుకుంది బీజేపీ కేంద్ర నాయకత్వం. విలువలు సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే పార్టీ అని నిరూపించుకుంది. అయితే ఎంతో ప్రతిష్టాత్మంగా మాజీ సైనికుడికి కోసం కేటాయించిన ఈ సీటును ఏపీ బీజేపీ నాయకత్వం మార్చాలని చూడటం దేశభక్తులను, మాజీ సైనికులను విస్మయానికి గురిచేస్తోంది. అనపర్తి నుండి టీడీపీ అభ్యర్థి పోటీ చేస్తేనే రాజమండ్రిలో బీజేపీ ఎంపీ అభ్యర్థి గెలుస్తారని ప్రచారం జరగడంపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు మాజీ సైనికులు. బీజేపీ ఇప్పటికే టికెట్ కేటాయించిన శివకృష్ణంరాజుది ఆర్ఎస్ఎస్ బీజేపీ కుటుంబమే. ఆయన తండ్రి బీజేపీకి పని చేశారు. తన తండ్రి వైద్యం కోసం ఆర్మీకి వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకుని వచ్చిన శివకృష్ణంరాజు క్రమంగా జిల్లా బీజేపీలో క్రియాశీలకంగా మారారు. 4 సంవత్సరాలుగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై దృష్టి సారించారు. సంవత్సరకాలంగా అనపర్తి నియోజకవర్గ కన్వీనర్‌గా కొనసాగుతున్నారు.

ఇంతగా అంకితభావంతో పనిచేసిన శివకృష్ణంరాజును కాదని అనపర్తి టికెట్ టీడీపీ ఇవ్వాలనుకోవడంపై నియోజకవర్గ బీజేపీలో అసంతృప్తి నెలకొంది. మాజీ సైనికుడి సీటును మార్చడానికి ప్రయత్నం చేయటం పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే అవకాశముందని బీజేపీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్‌ను తలపిస్తోన్న అనపర్తి టికెట్ రగడ ఎప్పటికి తేలుతుందోనని కూటమి పార్టీల కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967